మన సమగ్ర

# ప్రజావాణి

తెలుగు డైలీ

RNI NO:TGTEL/25/A5443

MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY

రాజన్న సిరిసిల్ల | బుధవారం | 03.06.2026 | సంపుటి : 01 | సంచిక : 148 | పేజీలు : 12 | వెల : 2/-

RAJANNA SIRICILLA | WEDNESDAY | 03.06.2026 | Volume : 01 | Issue : 148 | Pages : 12 | Cost : 2/-







# ప్రజాకాంక్షలు నెరవేరుస్తాం

## ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సికింద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్స్‌లో నిర్వహణ**

**అమరవీరుల స్థూపానికి నివాళి అర్పించిన సీఎం**



- తెలంగాణ కోటి రత్నాలవీణ
- త్వరలోనే జాబ్ నోటిఫికేషన్లు విడుదల
- టీజీపీఎస్సీ ద్వారా విడుదల చేస్తాం
- జాబ్ నోటిఫికేషన్ల జారీ నిరంతర ప్రక్రియ
- న్యాయపరమైన సమస్యలు లేకుండా భర్తీ
- 67 వేలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేశాం
- నిరుపేదల సొంతింటి కల సాకారం చేస్తాం
- అద్దె ఇళ్ల బాధల నుంచి విముక్తి చేస్తాం
- సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యం
- విజన్-2047 లక్ష్యం దిశగా ముందుకు..
- కాళోజీ స్ఫూర్తితో అధికారం చేపట్టాం
- నాటి నుంచి రాష్ట్ర హితంకై శ్రమిస్తున్నాం
- రాచరికం, పెత్తనాన్ని సమాజం సహించదు
- నలుగురి చేతిలో ఉండే పెత్తనం కాదు
- ప్రజాకాంక్షలు నెరవేర్చే ప్రజా ప్రభుత్వం
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడి





**హైదరాబాద్, జూన్ 2**

తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా నిరుద్యోగ యువతకు సీఎం రేవంత్ రెడ్డి గుడ్ న్యూస్ చెప్పారు. త్వరలోనే పలు జాబ్ నోటిఫికేషన్లను టీజీపీఎస్సీ విడుదల చేస్తుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమానికి, అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం సమ ప్రాధాన్యం ఇస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా ఇక్కడ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో వైభవంగా నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు తెలంగాణ అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన సీఎం... రాచరికాన్ని, పెత్తనాన్ని తెలంగాణ సమాజం ఎప్పటికీ సహించదన్నారు. ప్రత్యేక తెలంగాణ కల సాకారం చేసిన నాటి ప్రధాని మన్మోహన్ సింగ్, కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీలకు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ వేడుకలలో భాగంగా విధుల్లో ఉత్తమ సేవలు అందించిన పలువురు పోలీసు అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా విశిష్టసేవా పురస్కారాలను ప్రదానం చేశారు. "పుట్టుక నీది, చావు నీది.. బతుకంతా దేశానిది" అన్న ప్రజాకవి కాళోజీ నారాయణరావు మాటలను సీఎం రేవంత్ రెడ్డి స్మరించుకున్నారు. కాళోజీ స్ఫూర్తితోనే తాము అధికారం చేపట్టిన నాటి నుంచి రాష్ట్ర ప్రజల హితం కోసం నిరంతరం శ్రమిస్తున్నామని, తమది ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే ప్రభుత్వం అన్నారు. గత 30 నెలల తమ పాలనలో ప్రజా సంకల్పాన్ని నిజం చేయడంలో విజయవంతం అయినట్లు పేర్కొన్నారు. తెలంగాణ విజన్-2047 లక్ష్యాన్ని సాధించే దిశగా అడుగులు వేస్తున్నామని.. రాబోయే రోజుల్లో రాష్ట్ర రైతులను వ్యవసాయ మిగతాది 2లో...

# మూడో దేశం జోక్యం కుదరదు




- నేపాల్ ప్రధాని వ్యాఖ్యలపై భారత్ ఘాటు స్పందన
- భారత్-నేపాల్ సరిహద్దు వివాదంలో మూడో దేశం జోక్యం కుదరదని స్పష్టం చేసిన భారత్
- ఇది పూర్తిగా ద్వైపాక్షిక అంశమని భారత విదేశాంగ శాఖ వెల్లడి
- భారత్, నేపాల్ పరస్పరం భూభాగాలు ఆక్రమించుకున్నాయన్న నేపాల్ ప్రధాని వ్యాఖ్యలు
- ద్వైపాక్షిక చర్చలకే కట్టుబడి ఉన్నామని భారత్ స్పష్టీకరణ

**న్యూఢిల్లీ,జూన్2:** భారత్, నేపాల్ మధ్య ఉన్న సరిహద్దు వివాదం పూర్తిగా ద్వైపాక్షిక అంశమని, ఇందులో మూడో దేశం ప్రమేయానికి ఆస్కారమే లేదని భారత్ మరోసారి స్పష్టం చేసింది. ఇరు దేశాల మధ్య ఉన్న సమస్యలను చర్చల ద్వారా, చారిత్రక ఆధారాల ప్రాతిపదికన పరిష్కరించుకోవాలని పేర్కొంది.నేపాల్ ప్రధాని బాలేంద్ర షా

# బీజేపీకి సింగం అన్నామలై గుడ్‌బై!

**తదుపరి కొత్త పార్టీ ఏర్పాటుపై దృష్టి**

**సొంత పార్టీతో ఉపఎన్నికల్లో పోటీ!!**



**కోయంబత్తూరు, జూన్ 2**

తమిళనాడు రాజకీయాల్లో సంచలన మార్పు చోటుచేసుకుంది. దేశవ్యాప్తంగా ఎంతో క్రేజ్ సంపాదించుకున్న ఐపీఎస్ మాజీ అధికారి, తమిళనాడు బీజేపీ మాజీ అధ్యక్షుడు కే. అన్నామలై ఆ పార్టీకి రాజీనామా చేశారు. దిల్లీలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్, జాతీయ ప్రధాన కార్యదర్శి బి.ఎల్. సంతోష్‌లను కలిసి తన 5 పేజీల రాజీనామా లేఖను సమర్పించారు. కొద్ది రోజులుగా అన్నామలై తదుపరి అడుగులపై సాగుతున్న ఉత్కంఠకు ఈ నిర్ణయంతో తెరపడింది. గత ఆరేళ్లుగా తమిళనాట బీజేపీకి 'స్టార్' ఇమేజ్ తెచ్చిన అన్నామలై, తాజాగా పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్‌ను కలిసి రాజీనామా లేఖను అందజేశారు. ఐదు పేజీల సుదీర్ఘ లేఖలో ఆయన పార్టీ కేంద్ర నాయకత్వంతో తనకు ఉన్న వ్యూహాత్మక విభేదాలను స్పష్టంగా మిగతాది 2లో...

# బంగారం రీసైకిల్ చేద్దాం

**: ప్రధాని మోదీ పిలుపు**

**బంగారం దిగుమతులు తగ్గించి విదేశీ మారక నిల్వలను కాపాడటమే లక్ష్యం**

**ఒక శాతం బంగారం రీసైకిల్ చేసినా దిగుమతులు 30% తగ్గుతాయని నిపుణుల అంచనా**



2లో.

# అకాల వర్షాలతో రైతులు కన్నీరు

**తడిసి ముద్దవుతున్న వరి ధాన్యం**

**ధాన్యం కుప్పల చుట్టూ వర్షపు నీరు**

**హైదరాబాద్, జూన్ 2**

ఆరుగాలం కష్టపడి పండించిన పసిడిపంట చేతికొచ్చే సమయానికి అన్నదాతను ప్రకృతి పగబట్టి ఆడుకుంటోంది. ఉదయం పూట భగభగ మండుతున్న ఎండలు కమ్మేస్తుంటే.. రాత్రి కాగానే విరుచుకుపడుతున్న కారుమబ్బులు, భయపెడుతున్న ఈదురుగాలులు, అకాల వర్షాలతో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వాతావరణం పూర్తిగా అతలాకుతలమైంది. పగలు దంచికొడుతున్న ఎండల తీరు ఒకలా ఉంటే రాత్రివేళ ముంచుకొస్తున్న అకాల వర్షాలు రైతన్నల కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. మిగతాది 2లో...








# ఇంకెంత కాలం ఆంధ్రావాళ్లను తిడతారు

- జనసేన పుట్టిందే తెలంగాణలో
- అందుకే ఇక్కడి ఎన్నికల్లో పోటీ చేస్తుంది
- తెలంగాణ గడ్డపై నుంచే పోరాటం పుణికి పుచ్చుకున్నా
- తెలంగాణ అంటే గౌరవంతోనే కొండగట్టుకు కోట్ల విరాళం
- తెలంగాణను వ్యతిరేకించిన వారే ఎమ్మెల్యేలుగా ఉన్నారు
- తెలంగాణకు ద్రోహం జరిగితే గొంతు లేపేది జనసేనే
- తెలంగాణపై తనకున్న ప్రేమ రాజకీయాలకు అతీతం
- ఎవరి తాటాకు చప్పుళ్లకు భయపడేది లేదు
- మీడియా సమావేశంలో పవన్ కళ్యాణ్ స్పష్టీకరణ

**హైదరాబాద్, జూన్ 2**

: తెలంగాణలో జనసేన పార్టీ ఉంటుందని ఆ పార్టీ అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రకటించారు. తెలంగాణలో పోటీ చేస్తామని ఆయన కుండ బద్దలు కొట్టారు. మంగళవారం జూబ్లీహిల్స్‌లోని జనసేన పార్టీ కార్యాలయంలో పవన్ కల్యాణ్ మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో పవన్ కల్యాణ్ మాట్లాడారు. దేశంలో అంతర్భాగం తెలంగాణ అని స్పష్టం చేశారు. మిగతాది 2లో...






# ప్రజాకాంక్షలు నెరవేరుస్తాం



(మొదటి పేజి తరువాయి)

పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతామని ఈ వేదికగా హామీ ఇచ్చారు. ఎలాంటి న్యాయపరమైన సమస్యలు లేకుండా, అత్యంత పారదర్శకంగా ఇప్పటివరకు 67 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశామన్నారు. ఈ సందర్భంగా నిరుద్యోగులకు సీఎం రేవంత్ రెడ్డి శుభవార్త అందించారు. ఈ నెలలోనే టీజీపీఎస్సీ ద్వారా ఇంజినీరింగ్, పీసీబీ, అటవీశాఖ, టౌన్‌ప్లానింగ్, విద్యాశాఖల్లో ఖాళీలకు ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేస్తామని ప్రకటించారు. ఉద్యోగాల నోటిఫికేషన్ల జారీ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని, విద్యా రంగంలో భాగంగా ఇప్పటికే 1,362 ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ-ప్రైమరీ క్లాసులు ప్రారంభించామన్నారు. ఈ ఏడాది నుంచి అన్ని ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఉదయం బ్రేక్‌ఫాస్ట్ అందిస్తున్నామని, త్వరలోనే జూనియర్ కాలేజీల విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తామని తెలిపారు. పేదలకు సొంతింటి కలను సాకారం చేయడం తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. అద్దె ఇళ్ల బాధలు, కష్టాల నుండి పేదలకు విముక్తి కలిగించేందుకు గత 13 నెలల కాలంలో 1.25 లక్షల ఇందిరమ్మ ఇళ్లను నిర్మించగా, ఇందుకోసం రూ.22 వేల కోట్లు ఖర్చు చేశామని ఆయన తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మరో 3.50 లక్షల ఇళ్లను మంజూరు చేయగా, ఈసారి క్యూఆర్ పరిధిలో లక్ష ఇందిరమ్మ ఇళ్లను నిర్మిస్తామని చెప్పారు. కొత్త రేషన్‌కార్డులను కూడా పంపిణీ చేసి ప్రజల సమస్యలకు పరిష్కారం చూపామన్నారు. సంక్షేమం, అభివృద్ధికి ఈ ప్రభుత్వం సమ ప్రాధాన్యం ఇస్తోందని సీఎం వెల్లడించారు. ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. రాచరికాన్ని, పెత్తనాన్ని తెలంగాణ సమాజం సహించదన్న రేవంత్, ప్రభుత్వం అంటే నలుగురి చేతిలో ఉండే పెత్తనం కాదని స్పష్టం చేశారు. తమది ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే ప్రజా ప్రభుత్వమన్న సీఎం, గత 30 నెలల్లో ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడంలో విజయవంతం అయ్యామన్నారు. తెలంగాణ విజన్-2047 లక్ష్యం సాధించే దిశగా వెళు_న్నామని స్పష్టం చేశారు. రైతులను వ్యవసాయ పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. తెలంగాణ ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పేలా ఎదగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని సీఎం తెలిపారు. జలయజ్ఞంలో చేపట్టిన ప్రాజెక్టులు పదేళ్లకు పైగా పెండింగ్‌లో ఉన్నాయని, తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు నిర్మాణానికి మళ్లీ కృషి చేస్తున్నామని చెప్పారు. రూ.లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు మూడేళ్లకే కూలిందని సీఎం ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు మరమ్మతులు చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. ఒకేసారి రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేసి రైతులను రుణ విముక్తి చేశామని సీఎం తెలిపారు. తొలి ఏడాదిలోనే రైతుల ఖాతాల్లో రూ.22 వేల కోట్లు జమ చేసినట్లు చెప్పారు. రైతుల పంటలు చివరి గింజ వరకు కొనేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఇప్పటికే రైతుల ఖాతాల్లో ధాన్యం డబ్బు రూ.11,300 కోట్లు జమ చేశామని తెలిపారు. మహిళలను కోటీశ్వరులుగా చేసేందుకు ప్రణాళికలు వేస్తున్నట్లు రేవంత్? రెడ్డి తెలిపారు. మహిళా సంఘాలకు రూ.60 వేల కోట్ల సున్నా వడ్డీ రుణాలు ఇచ్చామని చెప్పారు. తెలంగాణ మహిళ దేశ పారిశ్రామికరంగంలో కీలకంగా ఎదగాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. ఉచిత బస్సు ప్రయాణం ద్వారా మహిళలు రూ.10 వేల కోట్లు ఆదా చేసుకున్నారన్న ముఖ్యమంత్రి, 53.90 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నామని గుర్తుచేశారు. రెండున్నరేళ్లలో ప్రజల ఆశలు, ఆశయాలను నెరవేర్చడంలో విజయం సాధించాం. రాష్ట్రంలో రైతుల్ని పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దే దిశగా అడుగులు వేస్తున్నాం. గత ప్రభుత్వం లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు మూడేళ్లకే కూలిపోయింది. మరమ్మతులు చేయించే భారం ప్రభుత్వంపై పడింది. ఉద్యోగాల భర్తీ ప్రక్రియను విజయవంతంగా చేపట్టాం. రికార్డు సమయంలో 67,763 పోస్టులను భర్తీ చేశాం. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలల ద్వారా విద్యా వ్యవస్థ మరి బలోపేతం కానుంది. పేదలను అద్దె బాధలనుంచి విముక్తి చేయాలని నిర్ణయం తీసుకున్నామని అన్నారు.

కాగా.. తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా జరిగాయి. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల కోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసింది. సీఎం రేవంత్ రెడ్డి ముందుగా అసెంబ్లీ సమీపంలోని గన్‌పార్క్ వద్ద అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించారు. అనంతరం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాల్లో సంబంధిత మంత్రులు జాతీయ జెండా ఆవిష్కరించారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా రాత్రి వేళల్లో హైదరాబాద్‌లోని సచివాలయం, అసెంబ్లీ భవనాలను విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. రాష్ట్ర అవతరణ వేడుకల్లో భాగంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఖమ్మంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ తొలి విడతలో 4.50 లక్షల మందికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి, రూ.22 వేల కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. 53.90 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తున్నామని గుర్తుచేశారు. హనుమకొండలో అమరవీరుల స్థూపానికి రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి వద్ద నివాళి అర్పించి జెండాను ఆవిష్కరించారు. నల్గొండ క్లాక్ టవర్ కూడలి వద్ద అమరవీరుల స్థూపానికి రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నివాళి అర్పించారు. తెలంగాణ మలిదశ ఉద్యమ తొలి అమరుడు శ్రీకాంతాచారి విగ్రహానికి పుష్పాలతో నివాళి అర్పించారు. అనంతరం పోలీసు పరేడ్ మైదానంలో జాతీయపతాకావిష్కరణ చేశారు. నల్గొండలోని కలెక్టరేట్?లో ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్నారు. అమరవీరుల త్యాగ ఫలితమే మన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రమని తెలిపారు. తెలంగాణ చరిత్ర గురించి మాట్లాడాలంటే నల్గొండ ప్రస్తావన లేకుండా ఒక్క పేజీ కూడా ముందుకు సాగదన్నారు. నల్గొండ కేవలం జిల్లా కాదని విప్లవాల పురిటి గడ్డ, అన్యాయంపై తిరగబడ్డ వీరుల అడ్డా అని వెంకట్?రెడ్డి చెప్పారు. నా భూమి జోలికొస్తే ఆ భూమిలోనే నీ గోరి కడతాం అని దొరల గుండెల్లో వణుకు పుట్టించిందన్నారు. నల్గొండ గడ్డ మన పిల్లలు లాఠీ దెబ్బలు తింటే, శ్రీకాంతాచారి తన ప్రాణాన్ని త్యాగం చేస్తుంటే చూస్తూ ఊరుకోలేదని అన్నారు. తానేప్పుడూ పదవుల కోసం ఆశపడలేదని పేర్కొన్నారు. ప్రజల ఆకాంక్ష నెరవేరకపోతే ఈ పదవులు ఎందుకని నాడు మంత్రి పదవిని విసిరికొట్టి ఉద్యమంలోకి దిగిన చరిత్ర తనదన్నారు.

## బీజేపీకి సింగం అన్నామలై గుడ్‌బై!

(మొదటి పేజి తరువాయి)

ప్రస్తావించినట్లు తమిళ మీడియా వర్గాలు చెబుతున్నాయి. ప్రత్యేకించి ఇటీవలి శాసనసభ ఎన్నికల్లో ఏఐఏడీఎంకే తో పొత్తు పెట్టుకోవాలన్న ఢిల్లీ పెద్దల నిర్ణయంపై ఆయన తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. బీజేపీ స్వతంత్రంగా ఎదగాలని తాను కోరుకుంటే, అధిష్ఠానం మాత్రం ద్రావిడ పార్టీలపై ఆధారపడటాన్ని ఆయన జీర్ణించుకోలేకపోయారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపిక, సీట్ల కేటాయింపులో అన్నామలై అభిప్రాయాలను కేంద్ర నాయకత్వం పక్కన పెట్టింది. తనకు కేవలం ఆరు స్థానాల బాధ్యతలు మాత్రమే అప్పగించడంపై ఆయన తీవ్ర అసంతృప్తి చెందారు. ఫలితంగా జరిగిన ఎన్నికల్లో బీజేపీ కేవలం ఒక్క స్థానానికే పరిమితం కావడం, పార్టీ ఘోర పరాజయం పాలుకావడంతో అన్నామలై వాదన నిజమైంది. బీజేపీలో తనకు తగినంత స్వేచ్ఛ, భవిష్యత్తు లేవని భావించిన ఆయన, సుదీర్ఘ చర్చల అనంతరం కమలం గూటి నుంచి బయటకు రావడమే ఉత్తమమని భావించారు. అన్నామలై రాజకీయాల నుంచి తప్పుకోవడం లేదు, పైగా మరింత దూకుడు పెంచబోతున్నారు. రాబోయే ఉపఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా లేదా సరికొత్త వేదిక ద్వారా పోటీ చేసేందుకు ఆయన సన్నాహాలు చేసుకుంటున్నారు. రాబోయే 6 నుంచి 8 నెలల కాలంలో ఒక కొత్త ప్రాంతీయ పార్టీని స్థాపించే యోచనలో ఆయన ఉన్నారు. తమిళ అస్తిత్వం - జాతీయ దృక్పథం అనే సరికొత్త స్లోగన్‌తో, ఒక సెక్యులర్ ప్లాట్‌ఫామ్‌ను సిద్ధం చేయడమే ఆయన తదుపరి కార్యాచరణగా తెలుస్తోంది. ప్రముఖ నటుడు విజయ్ రాజకీయ అరంగేట్రం చేసి ఘనవిజయం సాధించడంతో తమిళనాడు రాజకీయ సమీకరణాలు పూర్తిగా మారిపోయాయి. ద్రావిడ పార్టీలైన డీఎంకే, ఏఐఏడీఎంకే , బీజేపీలకు ప్రత్యామ్నాయంగా ఒక కొత్త శక్తి వైపు యువత మొగ్గు చూపుతోందని అన్నామలై గమనించారు. బీజేపీ సిద్ధాంతాల ముద్ర వల్ల తమిళనాడులో ఎదగడం కష్టమని గ్రహించిన ఆయన, విజయ్ తరహాలోనే ద్రావిడ సంస్కృతి, అవినీతి రహిత పాలన అజెండాతో యువతను ఆకట్టుకోవాలని చూస్తున్నారు. ఇప్పటికే పలువురు యువ నిపుణులు, అసంతృప్త నేతలు ఆయనతో టచ్‌లోకి వెళ్లినట్లు సమాచారం. తమిళనాడు బీజేపీకి అన్నామలై రాజీనామా చేయడం ఆ పార్టీకి కోలుకోలేని దెబ్బే. ఐపీఎస్ ఉద్యోగాన్ని వదిలి రాజకీయాల్లోకి వచ్చిన ఈ యువనేత, ఇప్పుడు బీజేపీ చట్రం నుంచి బయటకు వచ్చి ఒంటరి పోరాటానికి సిద్ధమయ్యారు. కోయంబత్తూరుతో సహా తమిళనాడు అంతటా ఆయన మద్దతుదారులు ఇప్పటికే అన్నామలై 2.0 పోస్టర్లతో హల్‌చల్ చేస్తున్నారు. మరి ఈ సింగం సొంతంగా పార్టీ పెట్టి ద్రావిడ కోటలను బద్దలు కొడుతుందో లేదో చూడాలి.

## భారత్‌లో ఎబోలా కేసులు లేవు.. కానీ! : కేంద్రం కీలక అడ్వైజరీ

గత 21 రోజుల్లో ఎబోలా ప్రభావిత దేశాల నుంచి వచ్చిన వారు లేదా ఆ దేశాల మీదుగా ప్రయాణించిన వారు తమ ఆరోగ్యాన్ని స్వయంగా పర్యవేక్షించుకోవాలని సూచించింది. ఎబోలా ప్రభావిత దేశాల్లో ప్రయాణించినవారు స్వీయ నిర్బంధంలోకి వెళ్ళాలని సూచించింది. జ్వరం, తీవ్రమైన బలహీనత, కండరాల నొప్పి, తలనొప్పి, గొంతునొప్పి, వాంతులు, విరేచనాలు, దద్దుర్లు లేదా కారణం లేకుండా రక్తస్రావం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని కోరింది. ముందస్తు సమాచారంతో మీ ప్రాణాలను కాపాడుకోవడంతోపాటు వ్యాధి వ్యాప్తిని కూడా నిరోధించవచ్చని తెలిపింది. అధికారుల సాయం కోసం హెల్ప్ లైన్ నెంబర్ 1075కు కాల్ చేయాలని సూచించింది. డెమోక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో (డీఆర్‌సీ), ఉగాండా, దక్షిణ సూడాన్‌లలో కొత్త రకం ఎబోలా వైరస్ వ్యాప్తి చెందుతోంది. ఈ నేపథ్యంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) మే 17న దీనిని ప్రజారోగ్య అత్యవసర పరిస్థితిగా ప్రకటించింది. ఈ ప్రత్యేక వైరస్‌కు ప్రస్తుతం ఆమోదిత టీకాలు లేదా నిర్దిష్ట చికిత్సలు అందుబాటులో లేకపోవడం ప్రపంచవ్యాప్తంగా ఆందోళన పెంచుతోంది.

## సంక్షేమం నుంచి సంక్షోభంలోకి తెలంగాణ

(మొదటి పేజి తరువాయి)

సన్మానం చేశారు. అనంతరం పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడిన ఆయన.. రాష్ట్రంలోని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఒకప్పుడు అభివృద్ధి, సంక్షేమానికి ప్రతీకగా నిలిచిన తెలంగాణ ప్రస్తుతం సంక్షోభంలోకి నెట్టబడిందని అన్నారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని ప్రజల్లో నింపేందుకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎన్నో పాటలు రాశారని కేటీఆర్ గుర్తు చేశారు. ఉద్యమ ప్రస్థానంలో కేసీఆర్ అనేక పాత్రలు పోషించారని, తెలంగాణ సాధన కోసం తన జీవితాన్నే అంకితం చేశారని పేర్కొన్నారు. తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో‘ అనే నినాదంతో ముందుకు సాగి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించారని అన్నారు. కేసీఆర్ జీవిత గాథపై సినిమా తీయాలని ఒక దర్శకుడు తనను కలిసిన సందర్భాన్ని కేటీఆర్ ప్రస్తావించారు. కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తయిన తర్వాత ఆలోచిద్దామని కేసీఆర్ చెప్పారని, తెలంగాణ ఆవిర్భావం అనేది అన్ని ప్రతికూల పరిస్థితులను ఛేదించి సాధించిన చారిత్రక విజయమని ఆ దర్శకుడు అభిప్రాయపడ్డారని తెలిపారు. కేసీఆర్ అనే మూడు అక్షరాల ముందు ‘ముఖ్యమంత్రి‘ అనే పదవి చాలా చిన్నదిగా కనిపిస్తుందని ఆయన వ్యాఖ్యానించినట్లు చెప్పారు. ప్రస్తుతం రాష్ట్ర పరిస్థితులపై ఆందోళన వ్యక్తం చేసిన కేటీఆర్.. ‘పుష్కర తెలంగాణ ఇప్పుడు ముష్కరుల తెలంగాణగా మారిపోయింది. నిప్పుల తెలంగాణగా మారిపోయింది‘ అని విమర్శించారు. తెలంగాణ సాధన కోసం పదవిని మాత్రమే కాదు.. అవసరమైతే ప్రాణత్యాగానికీ సిద్ధపడ్డ నాయకుడు కేసీఆర్ అని పేర్కొన్నారు. నల్లగొండ జిల్లాలో ఫ్లోరైడ్ సమస్యతో బాధపడిన ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించి వేలాది కుటుంబాల కష్టాలను తీర్చిన నాయకుడు కేసీఆర్ కాదా అని ప్రశ్నించారు. రాష్ట్ర అభివృద్ధికి ఆయన చేసిన కృషిని కొందరు ఉద్దేశపూర్వకంగా విస్మరిస్తున్నారని ఆరోపించారు. రాజకీయ పరిస్థితులపై స్పందిస్తూ.. 2014, 2018 ఎన్నికల్లో బీఆర్ఎస్ ఒంటరిగానే విజయం సాధించిందని, 2023 ఎన్నికల్లో కూడా ఒంటరిగానే పోటీ చేసి స్వల్ప తేడాతో ఓడిపోయిందని కేటీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అడ్డదారిలో అధికారంలోకి వచ్చిందని ఆరోపిస్తూ, ప్రస్తుతం రాష్ట్రాన్ని వెనక్కి నెట్టే విధంగా పాలన సాగుతోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై విమర్శలు చేస్తూ.. గ్యారంటీల హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక, పరిపాలనా వ్యవస్థలను దెబ్బతీస్తోందని ఆరోపించారు. ‘వడ్డించిన విస్తరి లాంటి తెలంగాణను కుక్కలు చింపిన విస్తరిగా మార్చుతున్నారు‘ అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సంక్షేమం, అభివృద్ధిలో దేశానికి ఆదర్శంగా నిలిచిన తెలంగాణ ప్రస్తుతం సంక్షోభంలో కూరుకుపోయిందని కేటీఆర్ అన్నారు.

## బంగారం రీసైకిల్ చేద్దాం : ప్రధాని మోదీ పిలుపు

(మొదటి పేజి తరువాయి)

ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో నెలకొన్న అనిశ్చితుల నేపథ్యంలో దేశ విదేశీ మారక నిల్వలపై ఒత్తిడిని తగ్గించేందుకు ప్రధాని నరేంద్ర మోదీ ప్రజలకు ఒక కీలక పిలుపునిచ్చారు. కొత్తగా బంగారం దిగుమతి చేసుకునే బదులుగా ఇళ్లలో, దేవాలయాల్లో నిరుపయోగంగా ఉన్న బంగారాన్ని రీసైక్లింగ్ చేయడం ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలని ఆయన సూచించారు.

ఈ విధానం ద్వారా బంగారం దిగుమతులపై ఆధారపడటాన్ని గణనీయంగా తగ్గించవచ్చని ప్రధాని అభిప్రాయపడ్డారు. భారత్ ప్రపంచంలోనే రెండో అతిపెద్ద బంగారం వినియోగదారుగా ఉన్నప్పటికీ, దేశీయంగా ఉత్పత్తి చాలా స్వల్పం. ఈ కారణంగా ఏటా బిలియన్ల కొద్దీ డాలర్లను వెచ్చించి బంగారాన్ని దిగుమతి చేసుకోవాల్సి వస్తోంది. ముఖ్యంగా 2025-26 ఆర్థిక సంవత్సరంలో మన దేశం సుమారు 72.4 బిలియన్ డాలర్ల విలువైన బంగారాన్ని దిగుమతి చేసుకుంది. ఇది ముడి చమురు తర్వాత దేశ దిగుమతి బిల్లులో అతిపెద్దది. బంగారం దిగుమతులకు చెల్లింపులు యూఎస్ డాలర్లలో చేయాల్సి రావడం వల్ల, రూపాయి విలువపై ఒత్తిడి పెరిగి, కరెంట్ అకౌంట్ లోటు విస్తరిస్తోంది. ఈ సమస్యకు పరిష్కారంగానే ప్రధాని రీసైక్లింగ్‌ను ప్రోత్సహిస్తున్నారు. అంచనాల ప్రకారం ప్రస్తుతం దేశంలోని గృహాలు, దేవాలయాల్లో దాదాపు 30,000 నుంచి 32,000 టన్నుల బంగారం నిరుపయోగంగా ఉంది. ఈ పాత ఆభరణాలు, నాణేలు, మరియు ఇతర బంగారు వస్తువులను కరిగించి, శుద్ధి చేసి, 99.9% స్వచ్ఛమైన బంగారంగా మార్చవచ్చు. ఈ బంగారాన్ని తిరిగి కొత్త ఉత్పత్తుల తయారీకి ఉపయోగించడం వల్ల దిగుమతుల అవసరం తగ్గుతుంది. రీసైక్లింగ్ విధానం ఆర్థిక వ్యవస్థకు ఎంతో ఉపయోగకరం

పరిశ్రమ నిపుణులు సైతం ప్రధాని ప్రతిపాదనను సమర్థిస్తున్నారు. ముత్తూట్ ఎగ్జిమ్ సీఈఓ కీయూర్ షా అంచనా ప్రకారం దేశంలో ఉన్న మొత్తం బంగారంలో కేవలం 1% ఏటా రీసైక్లింగ్‌కు వచ్చినా, మన దిగుమతులు 25 నుంచి 30 శాతం వరకు తగ్గుతాయి. స్వస్తిక ఇన్వెస్ట్‌మార్ట్ పరిశోధన హెడ్ సంతోష్ మీనా మాట్లాడుతూ, వ్యవస్థీకృత రీసైక్లింగ్ విధానం విదేశీ మారక నిల్వలపై ఒత్తిడిని తగ్గించడమే కాకుండా వాణిజ్య లోటును నియంత్రించి, దేశాన్ని ఆత్మనిర్భర్ దిశగా నడిపిస్తుందని వివరించారు. ప్రధాని పిలుపును జ్యువెలరీ సంఘాలు స్వాగతించాయి. పాత బంగారాన్ని మార్చుకునే వారికి తక్కువ తరుగుతో కొత్త డిజైన్లు అందించే కార్యక్రమాలను ఇప్పటికే ప్రారంభించాయి. మరోవైపు బంగారం ధరలు రికార్డు స్థాయిలో ఉండటంతో వివాహాలు, ఉన్నత విద్య వంటి అవసరాల కోసం పాత నగలను మార్చుకోవడం వినియోగదారులకు కూడా లాభదాయకంగా మారింది. మొత్తంమీద దిగుమతి చేసుకునే వినియోగదారుగా కాకుండా, దేశంలో ఉన్న వనరులనే సమర్థంగా వాడుకునే ఆర్థిక వ్యవస్థగా మారాలనేది ఈ పిలుపు వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశం.

## అకాల వర్షాలతో రైతులు కన్నీరు

(మొదటి పేజి తరువాయి)

ప్రకృతి కన్నెర్ర చేయడంతో స్వేదం చిందించి పండించిన ధాన్యం రాశులు కళ్ల ముందే తడిసిపోతుంటే ఆ దృశ్యాలు చూసి కర్షకులు కన్నీరుమున్నీరవుతున్నారు. ఈ విభిన్న వాతావరణ పరిస్థితులు జిల్లావ్యాప్తంగా రైతాంగాన్ని తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి.

కల్లాల్లో, వ్యవసాయ మార్కెట్ యార్డుల్లో ధాన్యం విక్రయించడానికి వచ్చిన కర్షకులు చెప్పనలవికాని ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వ కొనుగోలు ప్రక్రియలో తీవ్ర జాప్యం జరుగుతుండటంతో పగలు రాత్రి కష్టపడి సాధించిన దిగుబడులను కాపాడుకునేందుకు నానా అవస్థలు పడుతున్నారు. రోజుల తరబడి మార్కెట్ యార్డుల్లోనే పడిగాపులు కాస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్ద పరిస్థితి మరింత దయనీయంగా తయారైంది. కల్లాల వద్ద, రోడ్ల పక్కన కుప్పలు పోసిన ధాన్యం వర్షానికి తడవకుండా ప్లాస్టిక్ కవర్లు కప్పుతూ ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని గడుపుతున్నారు. రోడ్లపైనే వరి కుప్పలు భారీగా పేరుకుపోవడంతో అటు వాహనదారులకు సైతం ట్రాఫిక్ కష్టాలు తప్పడం లేదు. గత రెండు మూడు రోజులుగా విరామం లేకుండా కురుస్తున్న అకాల వర్షాలకు జిల్లాలోని సాత్నాల, బేలా, జైనథ్, భోరజ్ మండలాల్లో పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. మార్కెట్ కేంద్రాల వద్ద ఆరుబయట నిల్వ ఉంచిన ధాన్యం కుప్పల చుట్టూ వర్షపు నీరు వాగుల్లా ప్రవహించడంతో వడ్లు పూర్తిగా తడిసి ముద్దయ్యాయి. ముఖ్యంగా తాంసి మండల కేంద్రంలోని వ్యవసాయ సబ్ మార్కెట్ ఆరబోసిన జొన్న పంటతో, నిస్సహాయ స్థితిలో ఉన్న రైతులతో కిటకిటలాడుతోంది. కంటికి రెప్పలా కాపాడుకున్న జొన్న కుప్పలు అడపాదడపా కురుస్తున్న వానలకు తడిసిపోతుండటంతో వాటిని పదేపదే ఎండబెట్టుకునేందుకు రైతులు తీవ్రంగా శ్రమిస్తూ అలిసిపోతున్నారు. కొనుగోలు ప్రక్రియ నత్తనడకన సాగడానికి ప్రధానంగా గన్నీ బ్యాగులు, లారీలు, హమాలీల కొరత కారణమని స్పష్టమవుతోంది. నిండిన బస్తాలను తరలించేందుకు లారీలు సకాలంలో రాకపోవడం, తూకాలు వేసేందుకు తగినంత మంది కూలీలు దొరకకపోవడంతో కొనుగోళ్లు మందకొడిగా సాగుతున్నాయి. ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా మొత్తం పదిహేను ప్రాంతాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిన అధికారులు.. ఇప్పటి వరకు సుమారు రెండు లక్షల క్వింటాళ్ల వరిని మాత్రమే కొనుగోలు చేయగలిగారు. క్షేత్రస్థాయిలో సమస్యలు ఏమాత్రం పరిష్కారం కాకపోవడంతో వారం రోజులు గడిచినా రైతుల నిరీక్షణ యథాతథంగా కొనసాగుతూనే ఉంది. బస్తాల కొరత అన్నదాతల పాలిట పెను శాపంగా మారింది. క్షణం క్షణం మారుతున్న వాతావరణ పరిస్థితులు, అధికారుల నిర్లక్ష్యం వెరసి రైతుల సహనాన్ని తీవ్రంగా పరీక్షిస్తున్నాయి. పగలు ఎండకు ఎండుతూ, రాత్రి వానకు తడుస్తూ దిక్కుతోచని స్థితిలో ఉన్న కర్షకులు చివరికి తమ ఆగ్రహాన్ని ప్రదర్శిస్తున్నారు. ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలని డిమాండ్ చేస్తూ పలుచోట్ల రోడ్డెక్కి ధర్నాలు, ఆందోళనలు చేపట్టారు. వాన ఎప్పుడు ముంచుకొస్తుందో, గాలి దుమారం ఎప్పుడు కమ్ముకొస్తుందో తెలియని అయోమయ పరిస్థితుల్లో అధికారులు తక్షణమే స్పందించాలని వారు వేడుకుంటున్నారు. లారీలు, గోనెసంచులు తగినన్ని అందుబాటులో ఉంచి, నిబంధనలు సడలించి తడిసిన పంటను సైతం వెంటనే కొనుగోలు చేసి తమను తక్షణమే ఆదుకోవాలని రైతన్నలు ముక్తకంఠంతో ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

## ఇంకెంత కాలం ఆంధ్రావాళ్లను తిడతారు

(మొదటి పేజి తరువాయి)

తెలంగాణను వ్యతిరేకించిన వారే.. పదవుల్లో ఉన్నారని.. ఎమ్మెల్యేలు అయ్యారని పవన్ కల్యాణ్ వివరించారు. తెలంగాణ అంటే గౌరవం ఉంది కనుకే కొండగట్టు ఆలయానికి కోట్ల రూపాయిలు విరాళంగా ఇచ్చామన్నారు. మీ తాటాకు చప్పుళ్లకు జనసేన పార్టీ భయపడదన్నారు. భయపడేవాడినే అయితే పార్టీ పెడతానా? అని ప్రశ్నించారు. తెలంగాణకు ద్రోహం జరిగితే మొట్టమొదట గొంతులేపేది జనసేన పార్టీనే అని స్పష్టం చేశారు. ఏం చేసినా ఓట్ల కోసం కాదు.. తనకు తెలంగాణపై ప్రేమ, మమకారం ఉన్నాయన్నారు. గుంటూరులో టీఆర్ఎస్ కార్యాలయం పెడితే స్వాగతించామని గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్‌లోనే కాదు.. ఇక్కడ ఏమైనా చేస్తే తాను సీఎం అయిపోతానా? అని పవన్ కల్యాణ్ ప్రశ్నించారు. తెలంగాణను తానెప్పుడు అవమానించానని ఆయన స్థానిక నేతలను ప్రశ్నించారు. తన పీక కోసినా కూడా భయపడేది లేదన్నారు. తనకు రెచ్చగొట్టడం ఇష్టం లేదని తెలిపారు. తనను ఎన్ని తిట్టినా పట్టించుకోనన్నారు. తెలంగాణలో ఉపాధి లేకపోతే తాను కారణమా? అని రాజకీయ పార్టీల నాయకులను ఆయన సూటిగా నిలదీశారు. మద్రాస్‌లో ఉన్న చిత్రపరిశ్రమ ఇక్కడికి ఎలా వచ్చిందన్నారు. ఆంధ్రా వాళ్లను తిడుతుంటే వాళ్లు ఇక్కడెలా ఉంటారన్నారు. ఇంకెంతకాలం ఆంధ్రావాళ్లను తిడుతూ కాలక్షేపం చేస్తారంటూ తెలంగాణలోని నాయకులకు ఆయన సూటిగా ప్రశ్నించారు. సడెన్‌గా ఇక్కడికి రావొద్దంటే ఎలా అని ఆయన ప్రశ్నించారు. తెలంగాణలో ఏపీ కాంట్రాక్టర్లు బాగానే ఉన్నారన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై తనకు గౌరవం ఉందన్నారు. తాను చెరువును కబ్జా చేశానని కొందరు అంటున్నారని.. అలా చేస్తే తనను ఇక్కడ ఉండనిస్తారా? అని ఆయన సూటిగా నిలదీశారు. తన ఫామ్‌హౌస్ కబ్జా అని తేలిస్తే.. దానిని రాష్ట్ర ప్రభుత్వానికే రాసిస్తానన్నారు. గద్దర్‌తో తనకు చాలా సాన్నిహిత్యం ఉందని గుర్తు చేసుకున్నారు. రాజకీయాల్లోకి రాకముందే తనకు గద్దర్ తెలుసునన్నారు. గద్దర్ ఒంట్లో బుల్లెట్లు దిగినప్పుడు ఎందుకు మాట్లాడలేదని రాజకీయ పార్టీల నేతలను పవన్ కల్యాణ్ సూటిగా ప్రశ్నించారు. గద్దర్ తమ పార్టీ కార్యాలయానికి వచ్చేవారని గుర్తు చేశారు. గద్దర్ బతికున్నప్పుడు మీరంతా ఎక్కడున్నారు? అంటూ తనను ప్రశ్నిస్తున్న నేతలకు పవన్ కల్యాణ్ చురకలంటించారు. తెలంగాణ పోరాట స్ఫూర్తితో ఉత్తేజం పొందామని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. తెలంగాణపై తనకున్న ప్రేమ రాజకీయాలకు అతీతమైనదన్నారు. తెలంగాణపై తనకు కొత్తగా వచ్చిన ప్రేమ కాదని పేర్కొన్నారు. 13వ ఏట అడుగుపెడుతున్న తెలంగాణకు శుభాకాంక్షలు తెలిపారు. లక్ష మందికిపైగా జనసేన నాయకులు, సైనికులు ఉన్న.. తెలంగాణలో కేడర్ తరఫున ప్రజలకు శుభాకాంక్షలు చెప్పారు. తెలంగాణలో జనసేన పార్టీ పుట్టిందని గుర్తు చేశారు. ఇక్కడి నాయకులంతా 2007-08 నుంచి.. అప్పటి యువరాజ్యంలో సభ్యులని వివరించారు. తెలంగాణ నలుమూలలా పెరిగిన వాడిని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. తెలంగాణ బాగుండాలనే ఎప్పుడూ కోరుకున్నానని తెలిపారు. తన సినిమాల్లో తెలంగాణ స్ఫూర్తి కనిపిస్తుందని చెప్పారు. ఆదిలాబాద్ తాండాల్లో గడిపిన వాడిని.. ఆ తాండాల్లో దాహార్తి తీర్చిన వాడినని ఏపీ డిప్యూటీ సీఎం వివరించారు. తెలంగాణ విభజన తీరుకు తాము వ్యతిరేకమన్నారు. పార్లమెంట్ తలుపులు మూసి రాష్ట్ర విభజించిన తీరును ప్రశ్నించామని చెప్పారు. తనకు వారాహి యాత్రకు అనుమతి ఇచ్చింది తెలంగాణ అని వ్యాఖ్యానించారు.

# అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

- సేవా కార్యక్రమాలతో సమాజాభివృద్ధికి లయన్స్ క్లబ్ కృషి.
- క్లబ్ అధ్యక్షుడు మేకల మారుతి యాదవ్.

**రామగిరి,మన సమగ్ర ప్రజావాణి జూన్ 02**తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ ఆధ్వర్యంలో సెంటినరీ కాలనీలోని అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు మేకల మారుతి యాదవ్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తమ ప్రాణాలను అర్పించిన అమరవీరుల త్యాగాలను ఎప్పటికీ మరువలేమని అన్నారు. వారి ఆశయాలకు అనుగుణంగా సమాజ



అభివృద్ధి,ప్రజా సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతూ దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొన్నారు. అలాగే లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ ఆధ్వర్యంలో విద్య,వైద్యం, ఆకలి నివారణ, పర్యావరణ పరిరక్షణ, నేత్రదాన అవగాహన వంటి అనేక సేవా కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో కూడా సమాజంలోని అవసరమైన వర్గాలకు మరింత చేరువై సేవా కార్యక్రమాలను క్లబ్ సభ్యుల సహకారంతో విస్తృతంగా చేపట్టేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ పాస్ట్ ప్రెసిడెంట్ మొల్కురి శ్రీనివాస్,క్లబ్ డైరెక్టర్లు మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి,డాక్టర్ శరణ్య,బుద్ధార్తి బుచ్చయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి తోట చంద్రయ్య, కుమారస్వామి, శ్రీనివాసచారి,బోనాల సతీష్, బాలసాని సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎందరో వీరుల త్యాగ ఫలం తెలంగాణరాష్ట్రం



**ప్రజావాణి న్యూస్ 2/06/2026:**జగిత్యాల జిల్లా, మల్యాల మండలం, సర్వాపూర్ గ్రామంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సం కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ముందుగా సర్వాపూర్ గ్రామ పంచాయితీ ఆవరణలో సర్పంచి హన్మంతు గారు జాతీయ పతాకావిష్కరణ చేశారు, అయన మట్లాడుతు, ఎన్నో పోరాట వీరుల రక్తంతో తడిచిన నేల ఈ తెలంగాణ అనీ గుర్తు చేశారు.సర్వాపూర్ మండల ప్రాథమిక పాఠశాల ఆవరణ ముందు ఉపాధ్యాయుడు శ్యాం కుమర్ గారు 12 వ జాతీయ పతాకావిష్కరణ చేశారు, శ్యాం గారు మాట్లడుతు, తెలంగాణ అనేది పదం కాదు.అది మన ఆత్మ అని. నీళ్లు,నిధులు, నియమల కోసం, బాషా యాస మీదదాడి, వీటిని సహించనీ తెలంగాణ సమాజం సుదీర్ఘ పోరాటం ద్వారా "కొట్లాడి తెచుకున్నా రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం,అని గుర్తుచేశారు.అంగన్వాడి బడి అవరణంలో అంగన్వాడి టీచర్ మదుమతి గారు జాతీయ పతాకావిష్కరించారు, తెలంగాణరాష్ట్ర. అనేది బాషాపేరుతో ఆంధ్రపదేశ్ గా ఏర్పాడి, ఎన్నో విధాలుగాలు అవమనాలు, కట్టు బొట్టు మీద దాడి జరిగినది దాని ఫలితంగా . ఏర్పాడి రాష్ట్రం తెలంగాణ అని గుర్తుకు చేశారు. ఈ కార్యక్రమంలో, ఉపాధ్యాయుడు, వేణుగోపాల్ గారు.కార్యదర్శి గంగధర్ గారు, ఉపసర్పంచ్, పార్షయ్య సర్పంచ్ హన్మంతు మరియు వార్డు మెంబర్లు అంజీ, కార్తిక్, విజయ పుష్ప, అనంతన్న. కారోబారు మహేందర్, మమత, సునీత,మల్లేశం, నాగయ్య శంకరయ్యా తదితరులు పాల్గున్నరు

# రాష్ట్ర అవతరణ వేడుకల్లో అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం: మంత్రి దామోదర రాజనర్సింహ

**సంగారెడ్డి ప్రతినిధి మన సమగ్ర ప్రజావాణి జూన్ 02:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సంగారెడ్డిలో ఘనంగా నిర్వహించిన వేడుకల్లో మంత్రి దామోదర రాజనర్సింహ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకుని పనిచేస్తోందన్నారు. ముఖ్యంగా విద్య, వైద్య రంగాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, గ్రామీణ ప్రాంతాల వరకు నాణ్యమైన సేవలు అందేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోట్లాది ప్రజల ఆకాంక్షల ఫలితమని పేర్కొన్న మంత్రి, కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయం వల్లే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. రాష్ట్ర నిర్మాణంలో అమర వీరుల త్యాగాలు,ఉద్యమకారుల పోరాటాలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా తెలంగాణ సాధన కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరిని స్మరించుకోవడం మనందరి బాధ్యత అని అన్నారు.తెల్లాపూర్ జడ్పీహెచ్ఎస్‌కు ఉత్తమ పాఠశాల పురస్కారంరాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో భాగంగా విద్యారంగంలో విశిష్ట సేవలు అందించిన సంస్థలకు ప్రభుత్వం ప్రత్యేక గుర్తింపు ఇచ్చింది. ఇందులో భాగంగా సంగారెడ్డి జిల్లా తెల్లాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉత్తమ పాఠశాలగా ఎంపికైంది. వేసవి సెలవుల్లో మే 11 నుంచి 20వ తేదీ వరకు 15 రోజుల పాటు విద్యార్థుల కోసం నిర్వహించిన



సమ్మర్ క్యాంప్‌ను విజయవంతంగా నిర్వహించినందుకు ఈ గుర్తింపు లభించింది పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర్‌కు మంత్రి దామోదర రాజనర్సింహ చేతుల మీదుగా పురస్కారం ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, విద్యార్థుల్లో సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యత పెంపొందించే కార్యక్రమాలను పాఠశాలలు మరింతగా నిర్వహించాలని సూచించారు. తెల్లాపూర్ పాఠశాల ఉపాధ్యాయ బృందం సమిష్టి కృషితో ఈ పురస్కారం సాధించిందని అభినందించారు. భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో విద్యా ప్రమాణాలను మరింత పెంచాలని ఆకాంక్షించారు ప్రభుత్వ శాఖల స్టాళ్ల పరిశీలన అనంతరం సంగారెడ్డి పోలీస్ పరేడ్ మైదానంలో రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన ప్రదర్శన స్టాళ్లను మంత్రి దామోదర



రాజనర్సింహ, నిర్మల రెడ్డి కలిసి సందర్శించారు. వ్యవసాయం, విద్య, వైద్యం, మహిళా సంక్షేమం, పరిశ్రమలు, గ్రామీణాభివృద్ధి తదితర శాఖలు అమలు చేస్తున్న పథకాల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పించడంలో ఇటువంటి ప్రదర్శనలు ఎంతో ఉపయోగపడతాయని మంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు మరింత చురుకుగా వ్యవహరించాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో సంగారెడ్డి కలెక్టర్ ప్రతీక్ జైన్, సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగాయి

# సంగారెడ్డి కలెక్టరేట్‌లో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**సంగారెడ్డి ప్రతినిధి మన సమగ్ర ప్రజావాణిఠ జూన్ 02:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన



తర్వాత అన్ని రంగాల్లో విశేష పురోగతి సాధించిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తూ అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. జిల్లాలో విద్య, వైద్యం, వ్యవసాయం, మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. పోలీసు బృందం గౌరవ వందనం సమర్పించగా, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని విశిష్ట సేవలు అందించిన అధికారులను, ఉద్యోగులను సన్మానించారు

# రంగాపురంలో ఘోర అగ్ని ప్రమాదం

- రేకుల ఇల్లు పూర్తిగా దగ్ధం భారీ ఆస్తి నష్టం

**నల్లబెల్లి, జూన్ 2 ప్రజావాణి:**నల్లబెల్లి మండలం రంగాపురం గ్రామంలో మంగళవారం ఘోర అగ్నిప్రమాదం సంభవించింది. ప్రమాద వశాత్తు ఒక ఇల్లు పూర్తిగా కాలిబూడిదవడంతో భారీగా ఆస్తి నష్టం వాటిల్లింది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం. రంగాపురం గ్రామానికి చెందిన మీరాల పెద్ద సమ్మయ్యకు చెందిన రేకుల ఇల్లు ఈ ప్రమాదంలో పూర్తిగా దగ్ధమైంది.ఇంట్లో నిల్వ ఉంచిన సుమారు 7 క్వింటాళ్ల పత్తితో పాటు గృహోపకరణాలు, నగదు, ఇతర ముఖ్యమైన సామాగ్రి అంతా అగ్నికి ఆహుతయ్యాయి. ఈ ప్రమాదంలో దాదాపు రూ.1 లక్ష నుండి రూ.2 లక్షల వరకు ఆస్తి నష్టం సంభవించినట్లు ప్రాథమికంగా



అంచనా వేస్తున్నారు.ప్రమాదం జరిగిన వెంటనే స్పందించిన రంగాపురం గ్రామ సర్పంచ్ ఓరుగంటి మాధురి రాజు, పంచాయతీ కార్యదర్శి రామారావు స్థానిక యువకులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మంటలు పక్క ఇళ్లకు వ్యాపించకుండా నీళ్లు చల్లి శ్రమించి అదుపులోకి తెచ్చారు.

ప్రభుత్వ సాయం కోసం విజ్ఞప్తి

సర్వస్వం కోల్పోయి రోడ్డున పడ్డ బాధిత కుటుంబాన్ని గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు పరామర్శించి ఓదార్చారు. ప్రభుత్వం, రెవెన్యూ అధికారులు వెంటనే స్పందించి ప్రమాద తీవ్రతను పరిశీలించాలని, సర్వస్వం కోల్పోయిన సమ్మయ్య కుటుంబానికి తక్షణమే ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ ఘటనతో రంగాపురం గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

# తడి చెత్త - పొడి చెత్త వేర్వేరుగా ఇవ్వాలి: సర్పంచ్ బాలపోచయ్య





**సిద్దిపేట జిల్లా,నంగునూరు-ప్రజావాణి** నంగునూరు గ్రామంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో తడి చెత్త, పొడి చెత్త వేర్వేరుగా సేకరించే విధానంపై గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సానదుల బాలపోచయ్య, పంచాయతీ కార్యదర్శి నీతిష్ పాల్గొని ప్రజలకు సూచనలు చేశారు.ఇంటి వద్దే తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా నిల్వ ఉంచి పారిశుద్ధ్య సిబ్బందికి అందజేయాలని వారు కోరారు. చెత్తను వర్గీకరించడం ద్వారా గ్రామంలో పరిశుభ్రత పెరగడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతుందని తెలిపారు. గ్రామాన్ని స్వచ్ఛంగా, ఆరోగ్యవంతంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. గ్రామ ప్రజల చేత స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కోల శ్రీధర్ గౌడ్,గ్రామపంచాయతీ సిబ్బంది, అశోక్ రాగుల వెంకట్ నర్స్,పారిశుద్ధ్య కార్మికులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నందిగామలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

- ముువ్వన్నెల జెండాను ఆవిష్కరించిన సర్పంచ్ భూక్య భాస్కర్
- అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ ఘన నివాళులు

**నల్లబెల్లి జూన్ 2 ప్రజావాణి:**నల్లబెల్లి మండలం నందిగామ గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ భూక్య భాస్కర్ ముఖ్య అతిథిగా విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం గ్రామ ప్రజలందరికీ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శు



భాకాంక్షలు తెలియజేశారు.జెండా ఆవిష్కరణ అనంతరం సర్పంచ్ భూక్య భాస్కర్ మాట్లాడుతూ. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణత్యాగాలు చేసిన అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని కొనియాడారు. వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని, రాష్ట్ర పునర్నిర్మాణంలో, అభివృద్ధిలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు.ముఖ్యంగా గ్రామాభివృద్ధి, పరిశుభ్రత, పచ్చదనం పరిరక్షణతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన వారందరికీ చేరవేయడంలో ప్రజల సహకారం, భాగస్వామ్యం ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి వద్దిరాజు, గ్రామపంచాయతీ సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, పాఠశాల ఉపాధ్యాయులు, యువతీయువకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహణ.

**ప్రజావాణి జూన్ 02:** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) మండలం పారిగాం గ్రామ పంచాయతీ లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి రాష్ట్ర సాధనలో అమరుల



త్యాగాలను స్మరించుకున్నారు. అనంతరం గ్రామ సర్పంచ్ రాజక్క మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. తెలంగాణ ఆవిర్భావం ప్రజల ఆకాంక్షల ఫలితమని, రాష్ట్ర ప్రగతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శారదా, కొండయ్య, మాజీ వార్డు సభ్యులు బహుజీ, తాజా వార్డు సభ్యులు సాకార్చంద్, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను విజయవంతం చేశారు.

# టియుజేఏసీ ఆధ్వర్యంలో అమరవీరులకు నివాళులు...

**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 02**టియుజేఏసి రాష్ట్ర చైర్మన్ సుల్తాన్ యాదగిరి టి యు జెఏసి రాష్ట్ర మహిళా చైర్మన్ తమ్మల్ల శోభరాణి అదే శాల మేరకు మంగళవారం రాజు తెలంగాణ రాష్ట్ర ఆవతరణ దిన్నాయ్సవాన్ని పురస్కరించుకొని యధాది భువనగిరి జిల్లాలోని స్థానిక అమరవీరుల స్థూపం వద్ద ఘనంగా నివాసర్పించడం జరిగింది. ఈ సందర్భంగా టియు జెఏసి చైర్మన్ యాదగిరి మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యమాకారుల కమిటిలో ఉద్యమ సంఘ నాయకులు మహిళా ఉద్యమ నాయకురాలు విద్యార్థినులు ఆర్టీసీ సింగరేణి ఉద్యోగులకు కూడా అఖిల పక్షం. కమిటీలోకి పిలవలని కోరడం జరిగింది. 1969 లో ఉద్యమ సమయంలో అమరులైన 369 మంది మలిదశలో సుమారు 1200 మంది ఆంగ వైకల్యం చేందినవారు సుమారు 30 మంది జైలుకు వెళ్లిన వాళ్లతో మొత్తం అందరిని కలుపుకొని సునురుగా 4000 పైన ఉన్నారు. బైండోవర్ కేసులు , న్యూస్ పేపర్ కటింగ్ ఫోటోలు , ఆర్టీసీ సింగరేణి ఉద్యోగులు పరోక్షంగా ప్రత్యక్షంగా పాల్గొన్న వాళ్లలో సుమారుగా




70 వేల మంది ఉన్నారు , రాష్ట్ర ప్రభుత్వం మేనిఫెస్టో పెట్టిన 25 వేల పెన్షన్ , 250 గజాల ఇంటి స్థలము జిల్లా హెడ్ క్వార్టర్లో ఇవ్వాలని కమిటీలో ఒకేసారి ఉద్యమకారులని సంక్షేమ బోర్డులో



చేర్చాలని కొంతమందికి ఇప్పుడు మరి కొంతమందికి తరువాత అని భేదాభిప్రాయం లేకుండా చూడాలని కోరారు..లేని యెడల ఉద్యమాలను ఉవ్వెత్తున చేయవలసిన అవసరం వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టియుజేఏసి నాయకులు బొల్లా రాఘవరెడ్డి , బిల్లా శ్రీనివాసు , కాహితీ బాల్ రెడ్డి , మారోజు కుమారస్వామి , కర్రె చంద్రమౌళి , కొన్నె శివకుమార్ , గంధ మల్ల గోపాల్ , చేర్యాల సుగుణ , తునికి బిక్షపతి , అంకిరెడ్డి వినోద తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణా ఆవిర్భావ దినోత్సవ లో భాగంగా మండలంలోని పీహెచ్సి లో జెండా కార్యాక్రమం



**ప్రజావాణి శాయంపేట :**మండలంలోని పీహెచ్సీలో జెండా కార్యక్రమం మెడికల్ ఆఫీసర్ సాయి కృష్ణ సమక్షంలో జరిగింది సాయి కృష్ణ మాట్లాడుతూ ప్రజలు నాయకులు విద్యావేతలు ఉద్యోగులు ప్రతి ఒక్కరు సమిష్టిగా ఒకే మాట మీద నిలబడి పోరాడి ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న తెలంగాణా అని గుర్తు చేసుకోవడం జరిగింది రాష్టం మరింత ముందుకు వెళ్ళాలి అని కోరుకోవడం జరిగింది.కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ సాయి కృష్ణ హాస్పిటల్ సిబ్బంది సూపెర్వైజర్స్ స్టాఫ్ నర్స్ ఇతర హాస్పటల్ సిబ్బంది ఏఎన్ఎం హెల్త్ అసిస్టెంట్స్, ఆయలు పాల్గొన్నారు

# తెలంగాణ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం: ఎస్సై పరమేశ్వర్



**ప్రజావాణి శాయంపేట:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని శాయంపేట పోలీస్ స్టేషన్‌లో మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా శాయంపేట ఎస్సై పరమేశ్వర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. అనంతరం పోలీసు సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడిన ఎస్సై పరమేశ్వర్, తెలంగాణ రాష్ట్రం ఒక్క రోజులో ఏర్పడలేదని, 1956 నుంచి ప్రారంభమైన ప్రత్యేక తెలంగాణ ఆకాంక్ష 1969 జై తెలంగాణ ఉద్యమం, అనంతరం పలు దశల్లో సాగిన ప్రజా పోరాటాలు, విద్యార్థుల ఉద్యమాలు, ఉద్యోగుల సమ్మెలు, వేలాది మంది ప్రజల త్యాగాల ఫలితంగానే 2014 జూన్ 2న తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని పేర్కొన్నారు. తెలంగాణ సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల త్యాగాలు ఎప్పటికీ మరువలేనివని, వారి ఆశయాలను సాకారం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. రాష్ట్ర సాధనలో విద్యార్థులు, యువత, ఉద్యోగులు, రైతులు, మహిళలు అందించిన సహకారం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని తెలిపారు. అమరవీరుల త్యాగస్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని ప్రజాసేవలో మరింత అంకితభావంతో పనిచేయాలని పోలీసు సిబ్బందికి సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణతో పాటు ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా విధులు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శాయంపేట పోలీస్ స్టేషన్ అధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొని తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు పరస్పరం తెలియజేసుకున్నారు.

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- మంథని మున్సిపల్ కార్యాలయంలో జాతీయ పతాకావిష్కరణ



**మంథని నియోజక వర్గం, ఏప్రిల్ 2, ప్రజావాణి:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ రోజు మంథని మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంథని మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ మంత్రి శ్రీధర్ బాబు సహాయ సహకారాలతో మంథని పట్టణ అభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. వచ్చే తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం నాటికి మంథని పట్టణ రూపురేఖలను మరింతగా మార్చి, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్. మనోహర్ గారు, పాలకవర్గ సభ్యులు కుర్ర లింగయ్య, నూకల కమల్, మద్దికట్ల స్రవంతి, జంభోజు శ్రీమతి, లైశెట్టి రజిత, మారుపాక నిహారిక, వేముల లక్ష్మి, ఎల్లేంకి వంశీధర్, ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఖబ్రిస్తాన్ ప్రహరీ గోడ నిర్మాణ పనులకు శ్రీకారం





**మంథని నియోజకవర్గం, ఏప్రిల్ 2, ప్రజావాణి:** మంథని మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డులో నగరాభివృద్ధి నిధుల ద్వారా చేపట్టనున్న ఖబ్రిస్తాన్ ప్రహరీ గోడ నిర్మాణ పనులను మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, మైనారిటీ సోదరుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఖబ్రిస్తాన్ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ప్రహరీ గోడ నిర్మాణం పూర్తయిన అనంతరం ఖబ్రస్తాన్‌కు మరింత భద్రత, సౌకర్యాలు కల్పించబడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యురాలు మద్దికట్ల స్రవంతి, మైనారిటీ నాయకులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# సబ్బండ వర్గాల అభివృద్ధి ప్రజా ప్రభుత్వ ధ్యేయం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ప్రజావాణి శాయంపేట** మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సమాజంలోని అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి ప్రజా ప్రభుత్వ ధ్యేయమని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల పార్టీ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు ఈ సందర్భంగా బుచ్చిరెడ్డి మాట్లాడుతూ అనేకమంది ఎన్నో ఏళ్ల పోరాటాల ఫలితంగా ప్రత్యేక రాష్ట్రం సిద్ధించిందన్నారు తెలంగాణ సాధన కోసం ప్రాణ త్యాగం చేసిన అమరవీరుల త్యాగాలు ఎప్పటికీ మరువలేని వన్నారు గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా సమాజంలోని అన్ని వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తుందన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు మారేపల్లి రవీందర్, చిందం రవి, ఎండి హైదర్, నిమ్మల రమేష్, రవిపాల్, లడే రాజ్ కుమార్, మామిడిపల్లి సాంబయ్య, వరదరాజు, మార్కండేయ, రఫీ, ప్రపంచ రెడ్డి, కటయ్య, వీరన్న, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

# వేములపల్లి మండల కేంద్రంలో పలుచోట్ల తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల సంబరాలు





**ప్రజావాణి వేములపల్లి జూన్ 2:** వేములపల్లి మండలంలోని స్థానిక మండల కార్యాలయంలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సంబరాలు నిర్వహించారు ఈ సందర్భంగా జాతీయ జెండా ఎగరవేసి అనంతరం ,మరియు స్వీట్లు పంపిణీ కార్యక్రమంనిర్వహించారు.

# ఉద్యమంల తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

- మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నీలా హేమ్లు నాయక్



**గరిడేపల్లి ప్రజావాణి జూన్ 2:** గరిడేపల్లి మండలం గారకుంటతండ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను గ్రామ లో బిఆర్ఎస్ పార్టీ దిమ్మె దగ్గర గుగులోతు సందీప్ నాయక్‌అధ్యక్షతాన ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వ్యవసాయ కమిటీ మాజీ డైరెక్టర్ పిఎస్ సి యస్ డైరెక్టర్ గుగులోతు నీలా హేమ్లా నాయక్ తెలంగాణ రాష్ట్ర గేయాన్ని ఆలపించారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ జెండానుఆవిష్కరించి, తెలంగాణ గీతాన్ని ఆలపించారు. తదనంతరం మాట్లాడుతూ.. ఎందరో అమరవీరుల త్యాగాలతో సాధించుకున్న మన తెలంగాణ రాష్ట్రం తెలంగాణ జాతిపిత మాజీ ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఎన్నో పోరాటాలు చేసి పోరాడి సాధించుకున్న స్వరాష్ట్ర మన తెలంగాణ రాష్ట్రం కానీ పోరాడి సాధించిన తెలంగాణ రాష్ట్రంను గద్దల చేతులకు ఇచ్చినట్టు అన్ని దొంగ హామీలు ఇచ్చి ఏ ఒక్కటి కూడా నెరవేర్చకుండా ప్రజలను ప్రలోభాలు పెడుతున్న చేతగాని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని ప్రజలకు అనేక రకాలైన హామీలు ఇచ్చి కనీసం పేద ప్రజలకు యూరియా ఇయ్యలేని పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉన్నదని అన్నారు అదేవిధంగా అభివృద్ధిలో పోటీ పడదామని కెసిఆర్ ముఖ్యమంత్రి ఉన్నప్పుడు గ్రామానికి ఎన్ని నిధులు వచ్చాయి మీరు ఎన్ని నిధులు తీసుకొచ్చారని పోటీ పడదామని అన్నారుమరియు గ్రామంలో కొన్ని తాటాకుచప్పుళ్లతో భయపడే ప్రసక్తిలేదని రానున్న కొద్ది రోజుల్లోనే కేసీఆర్ ప్రభుత్వం వస్తుందని ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని అనేక రకాలైన దొంగ హామీలు ఇచ్చి నారు అని అన్నారు కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ వెంకట్రాశీ నాయక్, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు రవీందర్ నాయక్ బాలు నాయక్ టిఆర్ఎస్ నాయకులు నరేందర్ నాయక్ సర్దార్ మాజీ వార్డు మెంబర్ శ్రీను నాయక్ పాల రవీందర్ నాగు నాయక్ కోటయ్య సుక్కో నాయక్ నందా నాయక్ నెహ్రూ నాయక్ నరేష్ సైదా సాయికుమార్ నాణిక్య లింగ మహిళలు భూలి బాయి మంగతి సూరమ్మ ఈరోలితదితరులు పాల్గొన్నారు.

# 12వ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు





**ప్రజావాణి మిర్యాలగూడ జూన్ 2:** 12వ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మిర్యాలగూడ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులుమాజీ ఎమ్మెల్యే శ్రీ నల్లమోతు భాస్కర్ రావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహ రెడ్డి తో కలిసి జాతీయ జెండా మరియు పార్టీ జెండాను ఆవిష్కరించి తెలంగాణ అమరుల త్యాగాలను స్మరించుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కోట్లాది ప్రజల ఆకాంక్షలను నెరవేర్చిన నాయకుడు కెసిఆర్ ని, ఆయన నిరంతర పోరాట ఫలితంగానే ఆరు దశాబ్దాల తెలంగాణ కల సాకారమైందని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన అమరుల సేవలను, త్యాగాలను రాష్ట్ర ప్రజలు ఎన్నటికీ మరువరని అన్నారు అనంతరం పట్టణ నడిబొడ్డున ఉన్న అమరవీరుల స్మారక స్థూపం వద్దకు చేరుకుని పూలమాలలు వేసి మరియు హౌసింగ్ బోర్డు లోని ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ కోసం ప్రాణాలు అర్పించిన అమరుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో అలుగుబెల్లి అమరేందర్ రెడ్డి, ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, అన్నబీమోజు నాగార్జున దారి, ఎండి. మగ్దూం పాషా, ఎండి. మోశిన్ అలీ, ఎండి. ఇలియాస్ ఖాన్, ధనావత్ చిట్టిబాబు నాయక్, మట్టపల్లి సైదులు యాదవ్, ఎండి. సహనాజ్ బేగం, పెద్ది శ్రీనివాస్ గౌడ్, ఎండి. మాజీద్, ఎండి. షోయబ్, పెండ్యాల పద్మ, కోదాటి రమా, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, ఉద్యమకారులు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం కోసం బీఆర్ఎస్ పార్టీ బడుగు బలహీన వర్గాల పక్షాన నిలుస్తూ నిరంతరం కృషి చేస్తుందని నాయకులు తెలిపారు.

# తెలంగాణ శక్తులన్నీ ఏకం కావాలి.. హక్కుల సాధనకై గొంతెత్తుదాం:

- పెద్దపల్లిలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు
- మాజీ శాసన సభ్యుడు దాసరి మనోహరెడ్డి





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూన్ 2:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని పెద్దపల్లి నియోజకవర్గంలో గ్రామాలు, పట్టణ వార్డుల్లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి నేతృత్వంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెద్దపల్లి బస్టాండ్ సమీపంలోని అమరవీరుల స్థూపానికి దాసరి మనోహర్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అయ్యప్ప టెంపుల్ చౌరస్తాలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు సమర్పించి, బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు తెలంగాణ అస్తిత్వం, హక్కుల పరిరక్షణ కోసం కార్యకర్తలతో కలిసి తెలంగాణ రక్షణ ప్రతిజ్ఞ చేశారు. కేసీఆర్ పాలనలో తెలంగాణ అభివృద్ధి చెందింది ఈ సందర్భంగా దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన 14 ఏళ్ల ఉద్యమం, అమరవీరుల త్యాగాల ఫలితంగానే ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు నాయకత్వంలో పదేళ్లపాటు తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని పేర్కొన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించిన ఆయన, రాష్ట్రంలో ప్రజలు పలు సమస్యలు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. తెలంగాణ అస్తిత్వ పరిరక్షణకు ఐక్యంగా పోరాడాలి రైతులు, మహిళలు, విద్యార్థులు సహా అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్న దాసరి మనోహర్ రెడ్డి, తెలంగాణ ప్రయోజనాల పరిరక్షణ కోసం తెలంగాణవాద శక్తులన్నీ ఏకం కావాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ పునర్నిర్మాణం, అస్తిత్వ రక్షణ కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్‌కుమార్‌తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# యువతకు ఉద్యోగాలు కల్పిస్తున్న కాంగ్రెస్‌ను విమర్శించే నైతిక హక్కు కేటీఆర్‌కు లేదు: ఎంపీ గడ్డం వంశీకృష్ణ



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూన్ 2:** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పదేళ్లపాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం యువతకు ఆశించిన స్థాయిలో ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు కల్పించడంలో పూర్తిగా విఫలమైందని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ విమర్శించారు. సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఉపాధి, నైపుణ్యాభివృద్ధి, పారిశ్రామిక ప్రగతికి ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాలను ఏర్పాటు చేసి యువతకు ఆధునిక సాంకేతిక రంగాల్లో శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. మంత్రి వివేక్ వెంకటస్వామి ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న శిక్షణా కేంద్రాల ద్వారా ప్రతి సంవత్సరం వేలాది మంది యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయని చెప్పారు. యువతను అభివృద్ధి బాటలో నడిపించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని పేర్కొన్నారు. పదేళ్లపాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం యువతకు ఉద్యోగాలు కల్పించడంపై దృష్టి పెట్టకుండా వారిని రాజకీయ ప్రయోజనాల కోసం వినియోగించుకుందని వంశీకృష్ణ ఆరోపించారు. యువత ఆకాంక్షలను నెరవేర్చకుండా వారిని తప్పు దారి పట్టించడం, భావోద్వేగాలను రెచ్చగొట్టడం తప్ప బీఆర్ఎస్ నాయకత్వం సాధించిన అభివృద్ధి ఏమీలేదని విమర్శించారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం పారదర్శక పాలనతో రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షిస్తూ పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలను సృష్టిస్తోందని ఆయన తెలిపారు. యువత రాజకీయ ప్రలోభాలకు లోనుకాకుండా తమ భవిష్యత్తుపై దృష్టి సారించి ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తెలంగాణ అభివృద్ధి, యువత సంక్షేమం, ఉపాధి కల్పనే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఈ దిశగా ప్రభుత్వం మరింత వేగంగా ముందుకు సాగుతుందని ఎంపీ గడ్డం వంశీకృష్ణ స్పష్టం చేశారు.

# తెలంగాణ చరిత్రలో ప్రతి ఉద్యమకారుడు ఒక సజీవ అధ్యాయం

- రాపోలు నవీన్ కుమార్



**గరిడేపల్లి ప్రజావాణి జూన్ 2:** గరిడేపల్లి మండల పరిధిలో నీ రాయనిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ కోసం బలిదానానికి సిద్ధం అయి తన రొండు కాళ్ళు ఎడమ చేతిని పోగొట్టుకున్న ఉద్యమ కారుడు పిడమర్తి నాగరాజు ను హుజుర్నగర్ నియోజకవర్గ బిఆర్ యస్ నాయకుడు రాపోలు నవీన్ కుమార్ కలసి సన్మానించి ఉద్యమ కారుడి తో కలిసి భోజనం చేయడం జరిగింది ఈ సందర్భంగా నవీన్ కుమార్ మాట్లాడుతూ ఉద్యమం ముగిసినా తెలంగాణ ఉద్యమకారుల గౌరవం ఎప్పటికీ ముగియదు అని తెలంగాణ చరిత్రలో ప్రతి ఉద్యమకారుడు ఒక సజీవ అధ్యాయం అని ఉద్యమకారుల త్యాగాల పునాదిపైనే తెలంగాణ రాష్ట్రం నిర్మితమైంది అని కానీ ఇప్పుడు ఉన్న ప్రభుత్వం ఉద్యమకారులని పట్టించుకున్న పాపాన పోలేదు అని ఉద్యమం కోసం తన రొండు కాళ్ళు పోగొట్టుకున్న నాగరాజు కి హుజుర్నగర్ లో ప్రతిష్టత్మాకంగా నిర్మిస్తున్న ఇల్లలో మొట్ట మొదటి గా నాగరాజు కి ఇవ్వాలి అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారికి విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమం లో రాం సైదులు పల్లెపంగు నాగరాజు గిరిజన నాయకుడు హేమ్లా నాయక్ తకెళ్ళ నాగార్జున సోషల్ మీడియా నరేష్ కుమార్ షేక్ నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు

# వేపలగడ్డ ,బిటి రోడ్డునిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలి,..

● ఆదివాసీ నాయకుడు మెండి భాస్కర్ డిమాండ్,..





**బూర్గంపహాడ్ మండలం/మన ప్రజవాణి/ప్రతినిధి జూన్2,..:**వేపలగడ్డ ప్రధాన బిటి రోడ్డు రహదారి నిర్మాణా పనులను వెంటనే ప్రారంభించాలని ఆదివాసీ నాయకుడు మెండి భాస్కర్ ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు. రోడ్డు నిర్మాణ పనులు మొదలుపెట్టి మూడు సంవత్సరాలుగా కావస్తున్న కూడా నేటికీ పనులు పూర్తి కాకపోవడం చాలా దారుణం అని అసహనం వ్యక్తం చేశారు. 2 కోట్ల రూపాయలతోమొదలుపెట్టిన బీటీ రోడ్డు నిర్మాణంనేటివరకు పూర్తి కాకపోవడంతో ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నరన్నారు. కేవలం పైపైన గ్రావెల్ వేసి పనులు పూర్తి చేశారని ప్రజలు మండిపడుతన్నారు. ఈ సందర్భంగా ఆదివాసి నాయకుడు వెండి భాస్కర్ మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి ఇన్నేళ్లయిన ఆదివాసులకు కనీస సౌకర్యాలను కలిపించడంలో పాలకులు,ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయన్నారు . పాలకులు,అధికారులు వెంటనే రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని ప్రజల యొక్క ఓపికను పరీక్షించవద్దని అన్నారు. ప్రజల అవసరాలు తీర్చలేని పాలకులు వారి యొక్క ఓట్లను అడిగే నైతిక హక్కులేదన్నారు. అభివృద్ధి గురించి గొప్పలు చెప్పుకునే నాయకులు ముందుగా వేపలగడ్డ గ్రామ పరిస్థితిని పరిశీలించాలన్నారు. వెంటనే ఉన్నత అధికారులు స్పందించి మద్రికుంట, వేపలగడ్డ,కొమ్మునతకిరిపేట రహదారి పనులను పున ప్రారంభించాలని కోరారు. లేనియెడల ప్రజలతో కలిసి దశలవారీగా ఉద్యమానికి సిద్ధమవుతామన్నారు. ప్రభుత్వాలు మారినా పంచాయతీ పాలకవర్గం ప్రజా ప్రతినిధులు మారిన వేపలగడ్డ ప్రజల యొక్క కష్టాలు మాత్రం అలాగే ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు మెండి భాస్కర్ వేపలగడ్డ గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# పొనుగోడు గ్రామంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు..

● జెండా ఆవిష్కరించి గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్ కటకం వేణు.



**గరిడేపల్లి ప్రజావాణి జూన్ 2:** పొనుగోడు గ్రామపంచాయతీ కార్యాలయంలో జెండా ఆవిష్కరించి తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన సర్పంచ్ కటకం వేణు అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అనేకమైనటువంటి అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టినటువంటి ముఖ్యమంత్రివర్యులు శ్రీ రేవంత్ రెడ్డి గారికి మరియు భారీ నీటిపారుదల మరియు పౌరసరపరాల శాఖ మంత్రివర్యులు నలమాధవ ఉత్తంకుమార్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యదర్శి ఆదినారాయణ తో కలిసి గ్రామపంచాయతీ సిబ్బంది కి బూట్లు మరియు డ్రెస్ కోడ్ అందించడం జరిగింది. అనంతరం ఇటీవల కాలంలో గరిడేపల్లి మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులుగా ఎన్నికైన సర్పంచ్ కటకం వేణు శాలువాతో సత్కరించిన పొనుగోడు వార్డు మెంబర్లు ఇట్టి కార్యక్రమంలో గ్రామ ప్రజలు వార్డు మెంబర్లు గ్రామ పంచాయతీ సిబ్బంది విలేకరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ ఉద్యోగులు తమ సొంత గ్రామాల అభివృద్ధికి తోడ్పాటు అందించాలి

● తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ ఉత్సవాల సందర్భంగా ప్రభుత్వ ఉద్యోగులను ఘనంగా సన్మానించిన గానుగబండ గ్రామపంచాయతీ సర్పంచ్ కడియాల పద్మ అప్పయ్య

● సన్మానోత్సవ సభలో గన్నా చంద్రశేఖర్ సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు



**గరిడేపల్లి ప్రజావాణి జూన్ 2**తమ గ్రామాల నుండి ప్రభుత్వ ఉద్యోగులుగా ఎన్నికైన ఉద్యోగస్తులు గ్రామం పై,తను నడియాడిన నేలపై ప్రేమతో తమ స్వంత గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ ప్రభుత్వ ఉద్యోగులను కోరారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఈ రోజు గరిడేపల్లి మండలం గానుగబండ గ్రామంలో సర్పంచ్ కడియాల పద్మ అప్పయ్య ఆధ్వర్యంలో రాజకీయాలకు అతీతంగా తమ గ్రామం నుండి ఎన్నికైన ప్రభుత్వ ఉద్యోగులు సుమారు 50 యాబయ్ మందిని ఈరోజు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా జరిగిన సభకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఈ విధమైన కార్యక్రమం చేపట్టడం చాలా గొప్ప విషయమని, దీనిని స్ఫూర్తిగా తీసుకొని గ్రామంలోని యువకులు పట్టుదలతో చదువుకొని ఉద్యోగాలను సాధించుకొని తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని, మంచి పౌరులుగా ఆదర్శవంతంగా వుండాలని ఆయన గ్రామంలోని యువతను కోరారు. విద్యార్థుల యువకుల బలిదానాల కారణంగానే తెలంగాణ రాష్ట్ర కల సాకారం అయిందని, నిరుద్యోగ సమస్యను తీర్చడానికి ప్రభుత్వాలు కృషి చేయాలని ఆయన కోరారు. అంతకు ముందు గ్రామం లో పెద్ద ఎత్తున ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనలో డప్పు కళాకారుల తో పాటు యువకులు, విద్యావంతులు, మేధావులతో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.గ్రామం నుండి ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్న, సీనియర్ ప్రభుత్వ ఉపాధ్యాయులు నందిపాటి సైదులు,, ఇబ్రా పోకల రంజిత్ కుమార్,సీనియర్ ఉద్యోగులు కట్టా వెంకటేశ్వరావు,లెక్చరర్ తాళ్ల శ్రీనివాస్, నిమ్మల శ్రీనివాస్ తదితరులు తమ అమూల్యమైన సందేశాలను ఇచ్చినారు యువత నిరాశ నిస్పృహలను వీడి, ఎప్పటికి అప్పుడు చైతన్యవంతమై, మంచిగా చదువుకొని మాలాగా గొప్ప, గొప్ప ప్రభుత్వ ఉద్యోగాలను చేసి గ్రామానికి మంచి పేరును తీసుక రావాలని వారు కోరారు.అంతకుముందు 1959 నుండి గానుగబండ గ్రామపంచాయతీ సర్పంచ్ లుగా పని చేసిన మాజీ సర్పంచ్ ల చిత్రపటాలను ఆవిష్కరణ చేశారు. కొత్త విష్ణు వర్ధన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సభలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాస్, గుండు వెంకటేశ్వర్లు, పోకల వెంకటేశ్వర్లు, కడియాల అప్పయ్య, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు మంగలపల్లి నాగేంద్రబాబు,తిరగమళ్ళ కిరణ్,పోకల ఆంజనేయులు, ఈద ప్రసాద్, చింతలచెర్వు పుల్లయ్య, దూబ నాగమ్మ, తాళ్ల తిరపయ్య, మాజీ సర్పంచ్ గుండు కోటేశ్వరి, పీర్ సాహెబ్, మంగళపెల్లి బ్రహ్మం, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవంలో అలరించిన సతీష్ మ్యూజిక్ అకాడమీ బృందం



**గరిడేపల్లి ప్రజావాణి జూన్ 2:**సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం కేంద్రానికి చెందిన సతీష్ మ్యూజిక్ అకాడమీ బృందం డప్పు దరువుల విన్యాసాలతో అలరించారు. తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ వారి సహకారంతో అందె మ్యూజిక్ అకాడమీ అందె భాస్కర్ సౌజన్యంతో సతీష్ డప్పుల బృందం డప్పుల దరువులతో అలరించారు. ఇంత చక్కని అవకాశం రావడం. రాష్ట్ర ముఖ్యమంత్రి ముందు మా ప్రదర్శన ఇవ్వడం సంతోషాకారంగా ఉందని సతీష్ మ్యూజిక్ అకాడమీ డైరెక్టర్ డప్పు సతీష్ అమరవరపు అన్నారు. ఇట్టి కార్యక్రమం బృందం సభ్యులు, కల్పనా, స్వరూప, నాగమణి,అనురాధ, సుజాత,భువన, అపర్ణ లావణ్య, రాణి, సంధ్య, రమణ, గంగ, రమణ, వీరబాబు, సంతోష్, ఎలీషా, సరస్వతి, వెంకటమ్మ, తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



**గరిడేపల్లి ప్రజావాణి జూన్ 2:**గరిడేపల్లి మండలం గారకుంటతండ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను గ్రామ పంచాయతీ కార్యాలయంలో గౌరవ గ్రామ సర్పంచ్ బాణోతు అరుణ రమేష్ నాయక్ అధ్యక్షతాన ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సర్పంచ్ అరుణ రమేష్ నాయక్ రాష్ట్ర గేయాన్ని ఆలపించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. తదనంతరం మాట్లాడుతూ.. ఎందరో అమరవీరుల త్యాగాలతో సాధించుకున్న మన తెలంగాణ రాష్ట్రం రోజు రోజుకు అభివృద్ధి బాటలో ముందుకు నడుస్తుందన్నారు. పోరాడి సాధించుకున్న స్వరాష్ట్ర మరియు గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ తోడ్పాటు అందించాలన్నారు.కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నాగరాజు, గరిడేపల్లి మాజీ సర్పంచ్ సైదానాయక్, ఉప సర్పంచ్ గౌతమి, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సైదులు, వార్డు సభ్యులు జయరాం, సైదానాయక్, బూలీ బాయి, ఝూన్సీ, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటరెడ్డి, అంగన్వాడీ టీచర్ కవిత, విఓఏ సుధాకర్, గ్రామ పెద్దలు, యువకులు, గ్రామ ప్రజలు, పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పీర్జాదిగూడలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు...

● జాతీయ జెండా ఆవిష్కరించిన మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి.





**మేడిపల్లి జూన్ 02( మన ప్రజావాణి)** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు, నాయకులు,కార్యకర్తలు, పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో పీర్జాదిగూడ డివిజన్లలో అమరవీరుల స్తూపం, తెలంగాణ తల్లి విగ్రహాల వద్ద పుష్పాంజలి ఘటించి ఘన నివాళు లు అర్పించారు.అనంతరం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని స్మరించుకున్నారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన బీఆర్ఎస్ అధినేత తెలంగాణ తొలిముఖ్యమంత్రి కె చంద్రశేఖర్ రావు (కేసీఆర్) నాయకత్వాన్ని గుర్తు చేసుకుంటూ తెలంగాణ ఆవిర్భావం వెనుక ఉన్న ఉద్యమ చరిత్రను కొనియాడారు.మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అనేది కోట్లాది ప్రజల కల.ఆ కలను సాకారం చేయడానికి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నాయకత్వంలో జరిగిన ఉద్యమం చరిత్రలో చిరస్థాయిగా నిలిచి పోతుంది.“తెలంగాణ అనేది ఒక రాష్ట్రం మాత్రమే కాదు అది త్యాగాల ఫలితం, ఆత్మగౌరవానికి ప్రతీక. అమరవీరుల ఆశయా లు, కేసీఆర్ చూపిన దిశే తెలంగాణ భవిష్యత్తుకు మార్గదర్శకం. తెలంగాణ ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన కేసీఆర్ చూపిన మార్గంలో రాష్ట్ర హక్కులు, ప్రజా సంక్షేమం,అభివృద్ధి కోసం పోరాటం కొనసాగిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి,మాజీ కార్పొరేటర్లు దొంతిరి హరిశంకర్ రెడ్డి,కొల్తూరి మహేష్,మధుసూదన్ రెడ్డి, కౌడే పోచయ్య,వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు మనోరంజన్ రెడ్డి,మహిళా అధ్యక్షురాలు నిర్మల,జావీద్ ఖాన్,యూత్ అధ్యక్షులు ప్రభు,ఆకుల మధుకర్, శ్యామల శ్రీనివాస్,జిలాని పాషా,కందుకూరి ఆంజనేయులు,బాలరాజు, కోనేటి వెంకట్,మునికుంట్ల కిరణ్ గౌడ్,బుల్లెట్ శంకర్, ప్రవీణ్ రెడ్డి,శ్రీరాములు గౌడ్, అయోధ్య యాదవ్,శ్రీకాంత్, జోసెఫ్ రెడ్డి,శివరాజు,వారికల శ్రీనివాస్,రాయల అశోక్,సతీష్,శ్రీనివాస్ రెడ్డి, అశోక్ రెడ్డి,మల్లం వెంకటేష్ గౌడ్,వెంకట్,రామకృష్ణ, తిరుమలేష్,అమర్ పటేల్, యుబిఎ 7అధ్యక్షులు ఆకుల సత్యనారాయణ,పుల్ల శ్రీనివాస్,మేడబోయిన విజయ్ యాదవ్,జమీల్, సుభాన్,కళ్యాణి,ఇందిరా, లావణ్య,సరస్వతి, సరిత, సావిత్రి,సంధ్య,పన్నాభాయ్, అక్కలశ్రీనివాస్,శంకర్ గౌడ్, పాశం నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్వంతింటి కల నెరవేర్చిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు

● మార్కెట్ కమిటీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి చేతుల మీదుగా ఇందిరమ్మ గృహప్రవేశాలు





**సిద్దిపేట జిల్లా నంగునూరు 2( ప్రజావాణి)** నంగునూరు మండల కేంద్రంతో పాటు ఖాతా, సిద్దన్నపేట గ్రామాల్లో మంగళవారం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల నూతన గృహప్రవేశాలు ఘనంగా నిర్వహించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి చేతుల మీదుగా గృహప్రవేశ కార్యక్రమాలు జరిగాయి.ఈ సందర్భంగా గృహప్రవేశాల్లో పాల్గొన్న లబ్ధిదారులు ఇంటి నిర్మాణానికి సహకరించిన ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ పెద్దలకు స్వీట్లు పంపిణీ చేశారు. తమకు ఇందిరమ్మ ఇళు మంజూరు చేసి సొంతింటి కలను సాకారం చేసిన రేవంత్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వివేక్ వెంకటస్వామితో పాటు మార్కెట్ కమిటీ చైర్మన్ దేవులపల్లి యాదగిరికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ రవి, సర్పంచులు పుల్లూరి సోనీ మహేష్, బాలపోచయ్య, ఉపసర్పంచులు శ్రీధర్ గౌడ్, శివరాత్రి కవిత వెంకటయ్య, పంచాయతీ కార్యదర్శులు మహిపాల్, నితీష్, అనిత, ఇందిరమ్మ కమిటీ సభ్యులు చెలికాని యాదగిరి, రాగుల కృష్ణ, తుపాకుల శ్రీనివాస్, బాగు శ్రీకాంత్, ఆరెపల్లి సురేష్, శ్రీనివాస్ రెడ్డి, సందేబోయిన తిరుపతి, రాజిరెడ్డి, రాజశేఖర్ రెడ్డి, ఎజాజ్, రజినీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మైలారం జిపిఎస్ పాఠశాలలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**మన ప్రజావాణి పినపాక నియోజకవర్గం జూన్ 2**ఆళ్లపల్లి మండలం జిపిఎస్ మైలారం పాఠశాలలో మంగళవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు జోగ రాంబాబు జెండా ఆవిష్కరణ చేశారు ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ మన తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన మహత్తరమైన రోజు జూన్ 2వ2014న తెలంగాణ భారతదేశపు 29వ రాష్ట్రంగా అవతరించింది. ఎన్నో దశాబ్దాల పోరాటాలు, వేలాది మంది ఉద్యమకారుల త్యాగాలు, విద్యార్థుల ఆత్మబలిదానాలు, ప్రజల ఆకాంక్షల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం సాకారమైంది. తెలంగాణ ఉద్యమం కేవలం ఒక రాజకీయ ఉద్యమంమాత్రమే కాదు. ఇది ఆత్మగౌరవం కోసం స్వయంపాలన కోసం, నీళ్లునిధులునియామకాల కోసం సాగిన ఉద్యమం. ఈ పోరాటంలో రైతులు కార్మికులు, ఉద్యోగులు, మేధావులు, కళాకారులు, ముఖ్యంగా విద్యార్థులు కీలకపాత్ర పోషించారు. వారి త్యాగాలనుఈ సందర్భంగా స్మరించుకోవడం మన బాధ్యత. తెలంగాణ ఏర్పడిన తర్వాత, రాష్ట్రం అనేక రంగాల్లో అభివృద్ధి సాధించింది. వ్యవసాయం, సాగునీరు, విద్య, వైద్యం, సమాచార సాంకేతిక రంగాలలో గణనీయమైన పురోగతి కనిపిస్తోంది. అదే సమయంలో సమాన అభివృద్ధి, నాణ్యమైన విద్య, యువతకు ఉపాధి అవకాశాలు వంటి, లక్ష్యాల సాధన కోసం కృషి చేయవల సిన అవసరం ఉంది. తెలంగాణ అనేది కేవలం ఒక భౌగోళిక ప్రాంతం కాదు.ఇది మన సంస్కృతి, భాష, సంప్రదాయాలు, బతుకమ్మ, బోనాలు, జానపద కళసమాహారం . ఈ గొప్ప వారసత్వాన్ని కాపాడుతూ, అభివృద్ధి పథంలో ముందుకు నడిపించడం ప్రతి తెలంగాణ బిడ్డ బాధ్యత.

ఈ ఆవిర్భావ దినోత్సవ సందర్భం గా తెలంగాణ అమరవీరులకు ఘన నివాళులర్పిస్తూ, వారి ఆశయాలకు, అనుగుణంగా సమానత్వం,సామాజిక న్యాయం, అభివృద్ధితో కూడిన తెలంగాణ నిర్మాణానికి మనమందరం ఈ కార్యక్రమంలో పాఠశాల సహోపాధ్యాయులు జి కుమార్ రాజా, ఈసం సాంబశివరావు,గోగ్గల లక్ష్మయ్య,అంగన్వాడి టీచర్ బాయమ్మ, పాఠశాల విద్యార్థిని విద్యార్థులు, గ్రామ పెద్దలు ,మహిళలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.జోగ రాంబాబు టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కూడా బాధ్యతలు నిర్వహిస్తున్నారు

# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం



**రాయికల్; జూన్ 02 (ప్రజావాణి) :**తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాయికల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సముదాయం లోబాలురు, బాలికలు, ఉర్దూ మీడియం, ప్రాథమిక పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గట్టు రమేష్ నర్సయ్య ఉపాధ్యాయులు పొన్నం రమేష్ చెరుకు మహేశ్వర శర్మ, లక్కాడి రాజారెడ్డి పుర్రె శ్రీనివాస్, రవీందర్ వేల్పుల గంగారాజం, పుర్రె రమేష్, మచ్చ స్వరూప తదితరులు పాల్గొన్నారు తెలంగాణ ఆవిర్భావం చరిత్ర ను గుర్తు చేసుకున్నారు.ఉద్యమకాలంనాటి అనుభవాలను పంచుకున్నారు.

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





**గరిడేపల్లి ప్రజావాణి జూన్ 2:ల** గరిడేపల్లి మండల కేంద్రంలో హుజూర్నగర్ మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ , కెసిఆర్ 14 సంవత్సరాల కఠోర దీక్ష ఉద్యమ వల్ల తెలంగాణ వచ్చిందని, వచ్చిన తెలంగాణ 10 సంవత్సరాలలో బంగారు తెలంగాణగా రూపాంతరం చెందిందని తెలిపారు, కానీ ఇప్పుడున్న కాంగ్రెస్ గవర్నమెంట్ తెలంగాణ అస్తిత్వాన్ని కూడా మార్చిపడేసిందని మల్ల తెలంగాణను మునపడి, పాత తెలంగాణ మాదిరిగా తయారు చేసిందని తెలిపారు, రాబోయే ఎన్నికల్లో భిఆర్ఎస్ పార్టీని కేసీఆర్ ని ముఖ్యమంత్రిగా చేయాలని తెలంగాణ ప్రజలు వేచి చూస్తున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రస్తుత సర్పంచులు, ఎంపీటీసీలు,మాజీ సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు, మండలంలోని అన్ని గ్రామాల మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు కార్యదర్శులు సీనియర్ నాయకులు వెంకటరమణ రెడ్డి షంబిరెడ్డి రామారావు,మన్సూర్ అలీ కృష్ణా నాయక్ మామిడి వెంకటేశ్వర్లు, వీరయ్య గౌడ్, శోభ దన్నయ్య గౌడ్,ప్రధాని సైదులు ముదిరాజ్, లక్ష్మయ్య, వెంకటేశ్వర్లు, రాజ్ మహమ్మద్, గోపాల్ మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది

# నంగునూరులో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



**సిద్దిపేట జిల్లా,నంగునూరు, జూన్ 2 :** నంగునూరు మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, అధికారులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యమకారుల త్యాగాలను స్మరించుకుని వారి సేవలను కొనియాడారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని తెలిపారు. ప్రజల సంక్షేమం, గ్రామీణాభివృద్ధి, వ్యవసాయం, విద్య, వైద్య రంగాలకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు, స్థానిక సర్పంచ్ బాల పోచయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి, పంచాయతీ కార్యదర్శి నితీష్,ఉప సర్పంచ్ కోల శ్రీధర్ గౌడ్, వార్డు మెంబర్లు ఇందిరమ్మ కమిటీ మెంబర్లు, అంగన్వాడి టీచర్లు,ఆశ వర్కర్లు, పలువురు నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

● **మేకపోతుల వెంకటమ్మ చంద్రయ్య గౌడ్ సర్పంచ్**



**గరిడేపల్లి ప్రజాస్ఫూర్తి జూన్ 2 :**గరిడేపల్లి మండల పరిధిలోని గరిడేపల్లి గ్రామపంచాయతీ లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడమైనది ఈ కార్యక్రమంలో సర్పంచ్ మేకపోతుల వెంకటమ్మ చంద్రయ్య గౌడ్ జండా ఆవిష్కరణ చేసి మాట్లాడుతూ తెలంగాణ కల సహకారం చేసిన శ్రీమతి సోనియా గాంధీ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మాతంగి సంజీవ మాజీ పిఎసిఎస్ చైర్మన్ బండ నర్సిరెడ్డి పంచాయతీ కార్యదర్శి జి నాగేశ్వరావు వార్డ్ మెంబర్లు కుక్కునూరి సైదులు కర్నే అరుణ కొలిపాక వెంకన్న మోదాల అంజయ్య కొత్తపల్లి వెంకన్న పిట్ట ధనమ్మ సైదులు కాసాని మధు రావుల నాగమ్మ మామిడి సీత మామిడి అంకమ్మ అంగన్వాడి టీచర్స్ త్రిపురం సరిత పెండెం శ్రీలక్ష్మి ఈలేంద్ర ధనలక్ష్మి పెండెం మంగమ్మ మాతంగి మేరమ్మ ఏఎన్ఎంలు మెటికల కవిత ఎరగాని అంజలి ఫీల్డ్ అసిస్టెంట్ మేకపోతుల సరిత ఆశా కార్యకర్తలు మండాది ఉమ మచ్చ సైదమ్మ పిట్ట ఉపేంద్ర పిట్ట అంజమ్మ బిల్ కలెక్టర్లు రావుల వెంకన్న ం సతీష్ గ్రామ పంచాయతీ సిబ్బంది సైదులు బిక్షం నరసయ్య వెంకటమ్మ లక్ష్మి ఆంజనేయులు మౌలానా గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# నూతన జిల్లా విద్యాధికారిని కలిసిన ట్రస్మా అధ్యక్షుడు పాలకూర వెంకటేష్...



**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 02:**యాదాద్రి భువనగిరి జిల్లా ట్రస్మా అధ్యక్షుడు పాలకూర వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం రోజు నూతన జిల్లా శాఖ అధికారి బిక్షపతి యాదాద్రి భువనగిరి జిల్లాలో నూతన బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కృష్ణారావు , జిల్లా గౌరవ అధ్యక్షులు సోమిరెడ్డి , జిల్లా కార్యదర్శి శ్రీరాములు , వంగూరు పాండు , తుంగతుర్తి రంగారావు , రఘు , సురేష్ , మంజుల , దుర్గా ప్రసాద్ , చారి , సురేష్ , విజయ్ , యాదయ్య , అఖిల తదితరులు పాల్గొనడం జరిగింది.

# నూతన కార్యవర్గం నియామకం



**రాయికల్: జూన్ 02 (ప్రజావాణి):**రాయికల్ మండలంలోని ధర్మాజీపేట గ్రామంలో మాల కుల సంక్షేమ సంఘం కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నూతన అధ్యక్షులుగా మ్యాకల గంగాధర్,ఉపాధ్యక్షులుగా మ్యాకల నర్సయ్య,ప్రధాన కార్యదర్శిగా గోరువంతుల రాజేష్, కోశాధికారిగా మ్యాకల రాజారెడ్డి,కార్యవర్గ సభ్యులుగా మ్యాకల గోపాల్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు మ్యాకల గంగాధర్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి, కుల సంక్షేమానికి కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు అక్కవత్తుల అభి,కృష్ణ, కాయితి సంజీవ్, రఘు, సురేష్, మ్యాకల శ్రీను, ఇంద్రాల ప్రభాకర్,రాకేష్ తదితరులు పాల్గొని నూతన కమిటీ సభ్యులను అభినందించారు.

# ప్రభుత్వ కళాశాలల్లో చదివితే బంగారు భవిష్యత్తు

● **ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.నిర్మల**



**రాయికల్; జూన్ 02 (ప్రజావాణి)**ప్రభుత్వ కళాశాలల్లో చదువుతే విద్యార్థులకు బంగారు భవిష్యత్తు ఉందని రాయికల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. నిర్మల అన్నారు. మంగళవారం రాయికల్ పట్టణంలో కళాశాల లెక్చరర్ లతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ నిర్మల మాట్లాడుతూ..... కళాశాలలో విద్యార్థులు చేరేందుకు ఇలాంటి ప్రవేశ రుసుము చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. విద్యార్థులకు ప్రైవేట్ కళాశాలలకు దీటుగా తెలుగు,ఇంగ్లీష్ మీడియంలో ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందిస్తున్నామన్నారు.తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజనం, అల్పాహారం, స్కాలర్షిప్, బస్ పాస్ సౌకర్యాలు కల్పిస్తుందని తెలిపారు.అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం, ఏప్సెట్, నీట్, సిఎ,సిపిటి పోటీ పరీక్షలకు ప్రత్యేక కోచింగ్, కంప్యూటర్ ల్యాబ్, విశాలమైన ల్యాబొరేటరీలు, క్రీడా మైదానం, మినరల్ వాటర్ ప్లాంట్ వంటి మౌలిక సదుపాయాలు కళాశాలలో ఉన్నాయని పేర్కొన్నారు.స్థానిక విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ జూనియర్ కళాశాల, రాయికల్‌లో అడ్మిషన్లు పొందాలని కోరారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు జె.రాజేష్, చాడారపు శ్రీనివాస్, రాజమాళి, దేవేందర్, రాజేంద్రప్రసాద్,రవీందర్, గంగారెడ్డి, రఫీం, శ్రీనివాస్, రాజేశ్వర్, రాజగోపాల్, గంగాధర్, నరేష్,సుధీర్, రలీత, ఉషారాణి, సోనియా, సిద్ధిఖీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ముత్యాలమ్మ గుడి నిర్మాణానికి రూ.20,116 విరాళం..

● **కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు రామసహాయం నరేష్ రెడ్డి సహాయం.**



**తిరుమలాయపాలెం,ప్రజావాణి, జూన్ 2:**గ్రామీణ ప్రాంతాల్లో ఆధ్యాత్మిక కేంద్రాల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రామసహాయం నరేష్ రెడ్డి కాకరవాయి గ్రామంలోని అంబేద్కర్ కాలనీలో నిర్మాణంలో ఉన్న నూతన ముత్యాలమ్మ గుడికి రూ.20,116 నగదు విరాళాన్ని అందజేశారు. గుడి నిర్మాణ కమిటీ సభ్యులకు ఈ ఆర్థిక సహాయాన్ని అందజేసి ఆలయ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తయ్యేలా గ్రామ ప్రజలందరూ సహకరించాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గ్రామాల్లో ఆలయాలు కేవలం ఆధ్యాత్మిక కేంద్రాలే కాకుండా ప్రజల ఐక్యతకు, సామాజిక సమైక్యతకు ప్రతీకలుగా నిలుస్తాయని అన్నారు. గ్రామ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా నిర్మాణంలో ఉన్న ముత్యాలమ్మ గుడి పూర్తి కావడం ద్వారా భక్తులకు మరింత సౌకర్యం కలుగుతుందని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధి, ప్రజా సంక్షేమం, సామాజిక కార్యక్రమాలతో పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాలకు కూడా తమ సహకారం ఎల్లప్పుడూ కొనసాగుతుందని తెలిపారు.అంబేద్కర్ కాలనీలో నిర్మాణంలో ఉన్న ఈ ఆలయం స్థానిక భక్తుల చిరకాల కోరికగా ఉండగా, గ్రామ ప్రజల విరాళాలు మరియు దాతల సహకారంతో నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో రామసహాయం నరేష్ రెడ్డి అందించిన విరాళం ఆలయ నిర్మాణానికి మరింత ఊతమిస్తుందని గుడి నిర్మాణ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఆయనకు గ్రామ ప్రజలు, కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కట్కూరి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఫ్యాక్స్ డైరెక్టర్ గుండాల లింగయ్య, మోరపాక నాగయ్య, కొత్తపెల్లి మల్లయ్య, కొత్తపెల్లి జైల్ కృష్ణ, వీరబోయిన పిచ్చయ్య, దండ లింగయ్య తదితరులు పాల్గొని ఆలయ నిర్మాణానికి తమ పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. అలాగే నూతన ముత్యాలమ్మ గుడి నిర్మాణ కమిటీ సభ్యులు నల్లగట్టు శ్రీరంగం, నల్లగట్టు చంద్రకిరణ్, వార్డు సభ్యుడు నల్లగట్టు శ్రీను, నల్లగట్టు నగేష్, చంద్రశేఖర్, శంకర్, నాగార్జున, అంబేద్కర్, కృష్ణ, సురేష్, ఉపేందర్, ధర్మపురి శివప్రసాద్, మంజుల శ్రీనివాస్, జిల్లా వెంకన్న, నల్లగట్టు వీరస్వామి, మేడి వెంకటేష్, నల్లగట్టు సామేలు, నాగేష్, సుధాకర్, నల్లగట్టు నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 4,6,8,10 తేదీలలో గ్రామ సభలు వార్డు సభలు నిర్వహించాలి...

● **కలెక్టర్లతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు**







**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 02**జూన్ 4 , 6 , 8 ,10 తేదీలలో జిల్లా వ్యాప్తంగా గ్రామ సభలు , వార్డు సభలు పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యా చరణ , పర్యావరణ వారోత్సవాల నిర్వహణతో పాటుగా గ్రామ సభల నిర్వహణపై మంగళవారం రోజు హైదరాబాదు నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు , డీజీపీ సి.వి ఆనంద్ లు అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈవీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి , జిల్లా ఎస్పీ అక్షాంశ్ యాదవ్ , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు , రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎస్ రామకృష్ణ రావు మాట్లాడుతూ ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పర్యావరణ వారోత్సవాల నిర్వహణతో పాటుగా రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 4 , 6 , 8 , 10వ తేదీలలో గ్రామ సభలు , వార్డు సభలు నిర్వహించి , ప్రజల్లో అనేక అంశాలపై అవగాహన కల్పిస్తూ , ప్రత్యక్ష ప్రజా భాగస్వామ్యాన్ని పెంపొందించాలని సూచించారు. జూన్ నెల నుంచి ప్రారంభం కానున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ఎస్ ఐ ఆర్ పై ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే రాష్ట్రంలో రైతాంగం స్థిరమైన వ్యవసాయం కోసం పంటల మార్పిడి దిశగా మారాల్సిన ఆవశ్యకతపై అవగాహన కల్పించాలన్నారు. వర్షాకాల సన్నద్ధత , విస్తృత స్థాయి మొక్కల నాటకం , ఘన వ్యర్థాల నిర్వహణతో పరిశుభ్ర మైన గ్రామాల నిర్మాణం వంటి అంశాల్లో ప్రజల్లో చైతన్యం కల్పించాలన్నారు. స్వయం సహాయక సంఘాలు , స్థానిక నాయకుల భాగస్వామ్యంతో ప్రజల్లో చైతన్యం కల్పించడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. అదే విధంగా డీజీపీ సివి ఆనంద్ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యక్రమాల సమర్థవంతమైన అమలుకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేసి , ప్రజలకు విస్తృత స్థాయిలో చేరువ కావాలని సూచించారు. ప్రజా సంక్షేమ కార్యక్రమాల విజయ వంతమైన అమలుకు పోలీస్ శాఖతో పాటు అన్ని ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం బలోపేతం చేయాలని పేర్కొన్నారు. కాన్ఫరెన్స్ అనంతరం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ జూన్ 4 , 6 , 8 , 10 తేదీలలో జిల్లా వ్యాప్తంగా మండలాల వారీగా గ్రామ సభలు , వార్డు సభలు సమన్వయంతో పకడ్బందీగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. 99 రోజుల ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక పర్యావరణ వారోత్సవాలను కొనసాగిస్తూనే గ్రామ , వార్డు సభలను కూడా చేపట్టాలన్నారు. గ్రామ స్థాయి నుంచి మండల , జిల్లా స్థాయి వరకు అధికారులందరూ సమన్వయంతో పకడ్బందీగా నిర్వహించి , విజయవంతం చేయాలని తెలిపారు. ఈ వీడియో సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి , ఇతర సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్‌లో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు...

● **మువ్వన్నెల జెండాను ఆవిష్కరించిన రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుప్త సుఖేందర్ రెడ్డి.**





**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 02** :తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో మంగళ వారం రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గుప్తా సుఖేందర్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం పోలీస్ గౌరవ వందనంను స్వీకరించారు.అనంతరం గుప్త సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అన్ని రంగాల్లో విశేష పురోగతి సాధించిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం , అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తూ అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. జిల్లాలో విద్య , వైద్యం , వ్యవసాయం , మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి , జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి , జిల్లా ఎస్పీ ఆకాంక్ష్ యాదవ్ , జిల్లా రెవెన్యూ వదినకు కలెక్టర్ భాస్కరరావు , జిల్లా స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ వెంకా రెడ్డి , గ్రంథాలయ సంస్థల చైర్మన్ అవేస్ చిస్తి , మున్సిపల్ చైర్మన్ తంగెళ్లపల్లి శ్రీవాణి , వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల , జిల్లా అధికారులు , ప్రజాప్రతినిధులు , వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమంలో పోలీసు బృందం గౌరవ వందనం సమర్పించగా , విద్యార్థినీ విద్యార్థులు ఆటపాటాలతో సాంస్కృతిక కార్యక్రమాలతో వచ్చిన అతిథులను ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి. రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని విశిష్ట సేవలు అందించిన అధికారులను , ఉద్యోగులను ఘనంగా సన్మానించుకోవడం జరిగింది.

# జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

● **గ్రంథాలయ చైర్మెన్ అంతటి అన్నయ్య గౌడ్**





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూన్ 2:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్ర గ్రంథాలయం, పెద్దపల్లి ఆవరణలో మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరుల త్యాగాలను స్మరించారు. రాష్ట్ర అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో 3వ వార్డు సభ్యుడు మొలుగూరి కమల్, గ్రంథాలయ పాఠకులు, పాఠకురాళ్లు, జూనియర్ అసిస్టెంట్ ఎం.డి. గఫార్, గ్రేడ్-3 లైబ్రేరియన్ బి. కవిత, యూనుస్ ఖాద్రి, సి.హెచ్. స్వరూప, పర్వీన్ బేగం తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సేవా పురస్కారాల ప్రదానోత్సవం

**మన ప్రజావాణిపినపాక నియోజకవర్గం జూన్ 2** ఆళ్లపల్లి, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆళ్లపల్లి మండలంలో మంగళవారం సేవా పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించి, తమ నైపుణ్యంతో సమాజానికి ఆదర్శంగా నిలిచిన వ్యక్తులను ఈ సందర్భంగా సత్కరించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఆళ్లపల్లి ఎంపీడీవో దీరావత్ శ్రీను, ఆళ్లపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ వాసం సుష్మిత చేతుల మీదుగా పురస్కారాలను అందజేశారు. సంఘ సంస్కర్తలు సతీష్ ఖండేల్‌వాల్, గుండెబోయిన రామకృష్ణ పురస్కారాలను సమర్పించారు. సేవా పురస్కారాల విభాగంలో వ్యవసాయ రంగానికి సంబంధించి ఆళ్లపల్లి మండలంలో పసుపు సాగును పరిచయం చేసి రైతులకు మార్గదర్శకుడిగా నిలిచిన రైతు కుంట వెంకట్రాములును ఘనంగా సన్మానించారు.వైద్య సేవా రంగంలో గ్రామీణ ప్రజలకు నిస్వార్థంగా సేవలు అందిస్తున్న మహమ్మద్ నయుమ్ము సేవా పురస్కారం ప్రదానం చేసి అభినందించారు.దర్జీ రంగంలో 1974 సంవత్సరం నుంచి అతి తక్కువ చార్జీలతో



సేవలు అందించడమే కాకుండా పలువురికి దర్జీ వృత్తిలో శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పించిన గుండెబోయిన సాయిబాబాను సత్కరించారు.అలాగే ఉద్యానవన రంగంలో తక్కువ భూమిలో జామ తోట సాగు చేసి అధిక లాభాలు సాధిస్తూ ఇతర రైతులకు ఆదర్శంగా నిలుస్తున్న కండెరాం బాబుకు సేవా పురస్కారం అందజేసి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో వాసం శ్రీకాంత్, రేసు ఎల్లయ్య, వాసం శ్రీనాథ్, గ్రామపంచాయతీ



కార్యదర్శి, మండలోజు ప్రశాంత్, పోకల మహేష్, నులకతాటి శ్రీను, రెడ్డి మల్లరాజు, మంద సాయి, పడిగ సమ్మయ్య, పానుగంటి మంగ, మడత కుమారి, అన్నవరం పద్మ, పూనెం మంగయ్య తదితరులు పాల్గొన్నారు.తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా నిర్వహించిన ఈ సేవా పురస్కారాల కార్యక్రమం సమాజ సేవకులు, రైతులు, వృత్తి నిపుణులకు ప్రోత్సాహాన్ని అందించిందని పలువురు అభిప్రాయపడ్డారు.

# త్రిపుల్ ఐటీ విద్యార్థులకు చేయూత



**రాయికల్: జూన్02 (ప్రజావాణి)** :రాయికల్ మండలంలోని భూపతిపూర్ గ్రామానికి చెందిన త్రిపుల్ ఐటీలో సీటు సాధించిన నిరుపేద, ప్రతిభావంతులైన విద్యార్థులు నేతగిరి సంజన,రాజు దీపక్ లకు అబుదాబిలోని తెలంగాణ ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులంతా కలిసి రూ.30వేలు ఆర్థిక సహాయం అందజేశారు.త్రిపుల్ ఐటీ చదువు కోసం ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న విద్యార్థుల పరిస్థితిని తెలుసుకున్న అసోసియేషన్ సభ్యులు సహాయ నిధిని సమీకరించి పంపించారు. ఈ నిధిని మంగళవారం పాత్రికేయుడు శ్రీకర్ చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు.ఈ సందర్భంగా గ్రామస్తులు అబుదాబి తెలంగాణ ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు.విద్యార్థులను ఆదుకున్న వారి గొప్ప మనసును ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుర్రం భావన, సింగిల్విండో చైర్మన్ ఏనుగు ముత్యం రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ మహేశ్వర రావు, మాజీ సర్పంచ్ జక్కుల చంద్రశేఖర్,నాయకులు జక్కుల ప్రసాద్,మహేందర్ గౌడ్, అన్నవేని వేణు, ఉపాధ్యాయులు బొల్లె చిన్నయ్య, కూరగాయల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# రెండేళ్లుగా విద్యుత్ కోసం రైతుల ఎదురుచూపులు -- ధర్మారం రైతుల ఆవేదన



**జన్నారం, ప్రజావాణి:** ఖానాపూర్ నియోజకవర్గం లోని జన్నారం మండలం ధర్మారం గ్రామ రైతులు పంపు మోటార్లకు విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేయాలని కోరుతూ తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతులు రెండు సంవత్సరాల క్రితమే పంపు మోటార్ల విద్యుత్ కనెక్షన్ల కోసం డీడీలు (డిమాండ్ డ్రాఫ్టులు) చెల్లించినప్పటికీ ఇప్పటి వరకు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయకపోవడంతో పాటు విద్యుత్ కనెక్షన్లు కూడా ఇవ్వలేదని ఆరోపిస్తున్నారు.డీడీలు చెల్లించిన నాటి నుంచి రైతులు పలుమార్లు విద్యుత్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నప్పటికీ అధికారులు సరైన స్పందన ఇవ్వకుండా కాలయాపనచేస్తున్నారని రైతులు వాపోతున్నారు. సాగు కాలం ప్రారంభమైనప్పటికీ విద్యుత్ సౌకర్యం లేక పంటల సాగు దెబ్బతింటోందని, దీనివల్ల ఆర్థికంగా తీవ్ర నష్టాలు ఎదుర్కొంటు న్నామని తెలిపారు.ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు వెంటనే స్పందించి లోతైన విచారణ జరిపించాలని రైతులు కోరుతున్నారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన బాధ్యులైన విద్యుత్ అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకుని, అవసరమైతే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. అలాగే రైతులు చెల్లించిన డీడీలకు అనుగుణంగా తక్షణమే విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి కనెక్షన్లు మంజూరు చేయాలని కోరుతున్నారు.రైతులకు పంటనష్టం జరగకుండా సంబంధిత అధికారులు అత్యవసరంగా చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని ధర్మారం గ్రామ రైతులు విజ్ఞప్తి చేశారు.

# ఇవి బడి బస్సులా...మృత్యు రథాలా...?

- అరిగిన టైర్లు..పగిలిన అద్దాలతో విద్యార్థుల ప్రయాణం.
- 32 నిబంధనలు...అమలు ఎక్కడ..?
- ఫస్ట్ ఎయిడ్ బాక్సులు పేరుకే..?
- డ్రైవర్ల ఆరోగ్య పరీక్షలపైనా నిర్లక్ష్యం..?
- కఠిన చర్యలు తీసుకోవడమే పరిష్కారం.
- ప్రమాదం జరిగిన తర్వాత కాదు..ముందే చర్యలు అవసరం...
- యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి ప్రత్యేక కథనం...

**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 02**కొత్త విద్యా సంవత్సరం ప్రారంభానికి రోజులు దగ్గర పడుతున్న నేపథ్యంలో యాదాద్రి భువనగిరి జిల్లాలోని పాఠశాల బస్సుల భద్రతపై తీవ్ర ఆందోళనలు వ్యక్తమవు తున్నాయి. ప్రతి సంవత్సరం వందలాది మంది విద్యార్థులను గమ్యస్థానాలకు చేరవేసే పాఠశాల బస్సులు తప్పనిసరిగా ఫిట్నెస్ పరీక్షలు పూర్తి చేసుకుని రవాణా శాఖ నుంచి అనుమతులు పొందాల్సి ఉన్నప్పటికీ , పలుచోట్ల యాజమాన్యాలు నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తున్నాయనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. ఫిట్నెస్ గడువు ముగిసిన వాహనాలు , అరిగిపోయిన టైర్లు , పగిలిన అద్దాలు , సరిగా పనిచేయని భద్రతా పరికరాలతో విద్యార్థులను తరలించడం ప్రమాదాలకు ఆహ్వానం పలుకుతున్నట్లుగా మారింది. జూన్ 12 నుంచి పాఠశాలలు పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో జిల్లాలోని విద్యాసంస్థలు తమ వాహనా లను పూర్తిస్థాయిలో సిద్ధం చేసుకోవాల్సి ఉంది. అయితే , ఇంకా అనేక బస్సులు మరమ్మతు ల దశలోనే ఉండగా , కొన్ని వాహనాలు




కనీస భద్రతా ప్రమాణాలు కూడా పాటించడం లేదన్న ఆరోపణలు వ్యక్త మవుతున్నాయి. గతంలో జరిగిన ప్రమాదాల అనుభవాలున్నప్పటికీ యాజమాన్యాలు అప్రమత్తం కాకపోవడం తల్లిదండ్రుల్లో ఆందోళన కలిగిస్తోంది.

32 నిబంధనలు...అమలు ఎక్కడ...?

పాఠశాల బస్సుల నిర్వహణకు సంబంధించి కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు స్పష్టమైన మార్గ దర్శకాలను రూపొందించాయి. విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకుని మొత్తం 32 అంశాలను తప్పనిసరిగా అమలు చేయాలని సూచించాయి. ఫిట్నెస్ సర్టిఫికెట్ , చెల్లుబాటు అయ్యే బీమా , అత్యవసర నిష్క్రమణ ద్వారం , భద్రతా తలుపులు , పవర్ స్టీరింగ్ , సరైన బ్రేకింగ్ వ్యవస్థ , రియర్ వ్యూ , క్రాస్ వ్యూ అద్దాలు , ఫస్ట్ ఎయిడ్ బాక్స్ వంటి సదుపాయాలు ఉండాలి. డ్రైవర్ వయస్సు 60 ఏళ్లలోపు ఉండటంతో పాటు హెవీ వెహికల్ లైసెన్స్ , అనుభవం , ఆరోగ్య ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరి. అయితే , క్షేత్రస్థాయిలో పరిస్థితి భిన్నంగా కనిపిస్తోంది. అనేక బస్సుల్లో ఈ నిబంధనలు కేవలం పుస్తకాలకే పరిమిత మయ్యాయన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. సామర్థ్యానికి మించి విద్యార్థులను ఎక్కించడం ,నిర్వహణ లోపాలు , భద్రతా ప్రమాణాల పట్ల నిర్లక్ష్యం కొనసాగుతున్నట్లు తెలుస్తోంది.

ఫస్ట్ ఎయిడ్ బాక్సులు పేరుకే...?

విద్యా సంస్థల బస్సుల్లో ఫస్ట్ ఎయిడ్ బాక్సులు ఏర్పాటు చేసినప్పటికీ వాటిలో అవసరమైన సామగ్రి లేకపోవడం ఆందోళన కలిగిస్తోంది. కాటన్ , బ్యాండేజీలు , యాంటి సెప్టిక్ ద్రావణాలు , ప్రాథమిక చికిత్సకు అవసరమైన వస్తువులు అందు బాటులో ఉండాల్సి ఉండగా , చాలా చోట్ల అవి లేకపోవడం లేదా కాలం చెల్లినవి ఉండటం గమనార్హం. ప్రమాదాలు , అత్య వసర పరిస్థితుల్లో ఇవే ప్రాణ రక్షకంగా మారాల్సి ఉండగా నిర్లక్ష్యం కొనసాగుతోంది.

డ్రైవర్ల ఆరోగ్య పరీక్షలపైనా నిర్లక్ష్యం...

విద్యార్థుల భద్రతలో కీలక పాత్ర పోషించే డ్రైవర్ల ఆరోగ్య పరి స్థితులపై కూడా తగిన శ్రద్ధ కనిపించడం లేదు. నిబంధనల ప్రకారం ప్రతి రెండేళ్లకోసారి డ్రైవర్లకు వైద్య పరీక్షలు నిర్వహించి మెడికల్ సర్టిఫికెట్ పొందాలి. అయితే చాలా విద్యా సంస్థలు ఈ నిబంధనను అమలు చేయడం లేదని సమాచారం. ఆరోగ్య సమస్యలతో బాధపడే డ్రైవర్లు వాహనాలు నడపడం ప్రమాదాలకు కారణ మయ్యే అవకాశముంది.

కఠిన చర్యలకే పరిష్కారం...

ఫిట్నెస్ సర్టిఫికెట్ లేకుండా బస్సులను నడిపితే వాటిని సీజ్ చేయడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని రవాణా శాఖ ఉన్నతాధికారులు హెచ్చరిస్తున్నారు. అయితే కేవలం హెచ్చరికలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో విస్తృత తనిఖీలు నిర్వహించి నిబంధనలు ఉల్లంఘించే యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

ప్రమాదం జరిగిన తర్వాత కాదు..ముందే చర్యలు అవసరం...

విద్యార్థుల ప్రాణ భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండ కూడదు. ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడం కంటే ముందుగానే లోపాలను గుర్తించి సరిదిద్దడం ఎంతో ముఖ్యమని నిపుణులు సూచిస్తున్నారు. కొత్త విద్యాసంవత్సరం ప్రారంభానికి ముందే యాదాద్రి భువనగిరి జిల్లాలోని ప్రతి స్కూల్ బస్సుకు సమగ్ర తనిఖీలు నిర్వహించి ఫిట్నెస్ ప్రమాణాలు ఖచ్చితంగా అమలు చేయాల్సిన అవసరం ఉంది. లేకపోతే నిర్లక్ష్యం మూలంగా అమాయక విద్యార్థుల ప్రాణాలు ప్రమాదంలో పడే పరిస్థితి ఏర్పడే అవకాశం ఉందని ఆందోళనలు వ్యక్త మవుతున్నాయి.

# "పోష్" చట్టంపై రంగారెడ్డి కోర్టులో మహిళా న్యాయవాదుల డిమాండ్



**హైదరాబాద్/మన ప్రజావాణి (జూన్ 02):** పని ప్రదేశంలో మహిళలపై లైంగిక వేధింపుల నివారణ, నిషేధం, పరిష్కార చట్టం, 2013' (పోష్ చట్టం) కింద ఒక అంతర్గత కమిటీని తక్షణమే అమలు చేయాలని రంగారెడ్డి బార్ అసోసియేషన్ అధ్వర్యంలో న్యాయవాదుల డిమాండ్. మహిళా న్యాయవాదులుగా మా వృత్తిపరమైన వాతావరణంలో అవమానాలు, దూషణలు, వేధింపులతోసహా అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నాము. ప్రస్తుతం ఒక అధికారిక, అంతర్గత పరిష్కార యంత్రాంగం లేకపోవడం వల్ల, ఫిర్యాదులు నమోదు చేయడానికి లేదా, అటువంటి ప్రవర్తన నుండి రక్షణ కోరడానికి మాకు సరైన మార్గం లేకుండా పోయింది. పని ప్రదేశంలో మహిళల భద్రత, గౌరవాన్ని నిర్ధారించడానికి ఈ కమిటీలను ఏర్పాటు చేయాలని, హైకోర్టు జనవరి నెలలో తెలంగాణ బార్ అసోసియేషన్లకు ఆదేశం జారీ చేసిందని తెలియజేస్తూ. ఈ కమిటీని అమలు చేయడం అనేది "పోష్" చట్టం ప్రకారం చట్టబద్ధమైన అవసరం మాత్రమే కాకుండా, మహిళా న్యాయవాదులు తమ విధులను గౌరవంగా, ధైర్యంగా, ఎలాంటి ఆందోళన లేకుండా నిర్వర్తించగలరని నిర్ధారించడానికి కీలకమైనది కమిటీ, ఈ కమిటీని వీలైనంత త్వరగా ఏర్పాటు చేయడానికి ప్రత్యేకమైన చర్యలు తీసుకోవాలని రంగారెడ్డి బార్ అసోసియేషన్ కార్యనిర్వాహక కమిటీని మహిళ న్యాయవాదులు కోరారు. ఈ కార్యక్రమంలో ఎక్స్ లేడీ రిప్రజెంటేటివ్, రంగారెడ్డి జిల్లా బి.సి మహిళా అధ్యక్షురాలు దేవరకొండ జ్యోతి, మెహరుద్దీన్ రాధ, నళిని, శ్రీలత, రవీనా,శ్రీలక్ష్మి, శ్రీవాణి, స్రవంతి, పింకీ, సుమా ఇతరులు పాల్గొన్నారు.

# పూసల గోడౌన్ ను సందర్శించిన భువనగిరి ఎమ్మెల్యే...

- కుంభం అనిల్ కుమార్ రెడ్డి.

**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 02**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం టేకుల సోమారం గ్రామం వద్ద గల పూసల గోడౌన్ ను భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మంగళవారం రోజు సందర్శించారు. గోడౌన్ కు సంబంధించి వివరాలను పర్య వేక్షకులను అడిగి తెలుసు కున్నారు. గోడౌన్ లలో మౌలిక సదుపాయాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఈ సారి ధాన్యం ఉత్పత్తి ఎక్కువ అయ్యిందని , గత రెండు పంటలకు సంబంధించి సి ఎం ఆర్ రైస్ కేంద్ర ప్రభుత్వం సేకరించ లేదని , ఆ ధాన్యం మిల్లులో నిల్వ ఉంచటంతో ప్రస్తుత పంటను నిల్వ చేయలేని పరిస్థితి నెలకొందని అన్నారు. ధాన్యం కొనుగోలు నెమ్మదించింది అంటే రైస్ మిల్లుల్లో స్థలం లేదని , తక్షణమే సి ఎం ఆర్ రైస్ ను తక్షణమే



కొనుగోలు చెయ్యాలని కేంద్రాన్ని కుంభం అనిల్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. పూసల గోడౌన్ లో మూడు కంపార్ట్మెంట్ ఖాళీ గా ఉన్నాయని , యాజమాన్యంతో మాట్లాడి ధాన్యం ను ఈ గౌడౌన్లలో నిల్వ చేయటానికి నిర్ణయించామని అన్నారు. ఇక్కడ సుమారు లక్షన్నర ధాన్యం బస్తాలు నిల్వ చేయవచ్చని అన్నారు. తిరుమల గిరి లో మరో గోడౌన్ లో ఆరు లక్షల ధాన్యం నిల్వ



చేయనున్నట్లు తెలిపారు. కోదాడ లో కొత్త గోడౌన్ లో 3 లక్షల ధాన్యం బస్తాలు నిల్వ చేయనున్నట్లు తెలిపారు. మొత్తంగా ఆరు నుంచి ఏడు లక్షల ధాన్యం బస్తాలను మిల్లులో నుంచి సి ఎం ఆర్ ధాన్యంను నిలువ చేయనున్నట్లు...ప్రస్తుత పంటను కొనుగోలు చేసి మిల్లులో నిల్వ చేసే లా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి వివరించారు.

# దాతల సహకారంతోనే గ్రామాభివృద్ధి.. సర్పంచ్ సుదర్శన్ గౌడ్



**చెన్నారావుపేట జూన్ 02 ప్రజావాణి** మండలం లోని పాపయ్యపేట గ్రామ పంచాయతీ కార్యాలయానికి మెరుగు రంగయ్య-కాంతమ్మల జ్ఞాపకార్థం వారి కుమారులు యాకయ్య, కుమారస్వామి రూ.60 వేల వ్యయంతో లైటింగ్ బోర్డును విరాళంగా ఇచ్చారు.తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా ఈ బోర్డును ప్రారంభించి, దాతలైన అన్నదమ్ములను సర్పంచ్ బుర్ర సుదర్శన్ గౌడ్ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సొంత ఊరి అభివృద్ధి కోసం యువత ఇలాగే ముందుకు రావాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లింగాల సారంగం, వార్డు సభ్యులు కట్టయ్య, రవి, మాధవి, శ్రీలత, సరిత, టేకుల స్వామి, కార్యదర్శి రాజు, వీఓఏ అనిత, వీఓ అధ్యక్షురాలు రజిత, పుష్పలత, లావణ్య, కేశవరెడ్డి, దేవ్ సింగ్, కత్తి స్వామి, చంద్రమౌళి, యాకయ్య, పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ గృహప్రవేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్...

- సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య.

**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 02**జనగామ జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించగా , ఈ కార్యక్రమాల్లో ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కార్యక్రమం ముగిసిన తర్వాత జనగామ డిసిసి ఆధ్వర్యంలో అమరవీ రులకు నివాళు లర్పించి , జాతీయ జెండాను ఎగురవేశారు. ఆ తర్వాత తెలంగాణ రాష్ట్రం ఇచ్చినా సోనియా గాంధీ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు.అనంతరం పట్టణంలోని 12వ వార్డులో నిర్మించిన మూడు ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాలను నిర్వహించి లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. 12వ వార్డు వివర్స్ కాలనీకి చెందిన నల్ల లలిత , తులసి సుమలత , బిట్ల అంజమ్మల నూతన ఇందిరమ్మ ఇళ్లలో ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య ప్రత్యేకంగా గృహ ప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా



మహిళలు ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ , తమ స్వంత ఇంటి కల నెరవేరడం ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు. తమ ఇంటికి ప్రజా ప్రతినిధి స్వయంగా వచ్చి గృహ ప్రవేశంలో పాల్గొనడం జీవితాంతం గుర్తుండిపోయే విషయమని అన్నారు. ఈ సందర్భంగా విప్ బీర్ల అయిలయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి నాయకత్వంలో ప్రతి పేద కుటుంబానికి గౌరవ ప్రదమైన జీవనం కల్పించేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు చేస్తున్నామని చెప్పారు. ఇల్లు లేని



నిరుపేదలకు సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రతి అర్హ కుటుంబానికి ప్రభుత్వ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తున్నామని , ప్రజల ఆశీస్సు లతో అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగంగా కొనసాగిస్తామని ఎమ్మెల్యే ఐలయ్య తెలిపారు.ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటు లో ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు , కాంగ్రెస్ పార్టీ నాయకులు , అధికారులు , కార్యకర్త లు , కాలనీ ప్రజలు , మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మేధా ట్రస్ట్ పరీక్షలో లింగాపురం విద్యార్థికి రాష్ట్ర స్థాయి గుర్తింపు




**చెన్నారావుపేట జూన్ 02 ప్రజావాణి**వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం లింగాపురం జెడ్పీహెచ్ఎస్ విద్యార్థి బూర వినయ్ కుమార్ ప్రతిష్టాత్మక మేధా ట్రస్ట్ రాష్ట్ర స్థాయి టాలెంట్ టెస్టుకు ఎంపికయ్యాడు.ఈ సందర్భంగా మంగళవారం పాఠశాలలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర దినోత్సవ వేడుకలలో వినయ్‌ను గ్రామ సర్పంచ్ పురం అనిత రాంబాబు శాలువాతో ఘనంగా సత్కరించారు.?ఇటీవల పదో తరగతిలో మండల ద్వితీయ స్థానం సాధించిన వినయ్, ఈ ఎంపిక ద్వారా హైదరాబాద్‌లోని కార్పొరేట్ కళాశాలలో ఉచిత ఇంటర్మీడియట్, ఉన్నత విద్యను అందుకోనున్నాడు.?వినయ్ కుమార్ పూర్తి విద్యా ఖర్చులను మేధా ట్రస్టే భరిస్తుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపు ఇంద్రకర్ణాకర్ రెడ్డి తెలిపారు.గ్రామంలో మేస్త్రి పని చేసుకునే బూర లక్ష్మణ్ కుమారుడైన వినయ్ ప్రతిభ తోటి విద్యార్థులకు, గ్రామానికి స్ఫూర్తి దాయ కమని సర్పంచ్ కొనియాడారు.ఈ అభినందన కార్యక్రమంలో విద్యార్థి కుటుంబ సభ్యులతో పాటు ఉపాధ్యాయులు సురేష్, రమణయ్య, పద్మ, వీరస్వామి, పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రమదానంతో గ్రామాభివృద్ధికి అందరి సహకారం అవసరం

● గట్ల మల్యాలలో సర్పంచ్ ఎంగే నరేష్ ఆధ్వర్యంలో కార్యక్రమం



**సిద్దిపేట జిల్లా,నంగునూరు** నంగునూరు మండలం గట్ల మల్యాల గ్రామంలో గ్రామాభివృద్ధి, పరిశుభ్రత లక్ష్యంగా సర్పంచ్ ఎంగే నరేష్ ఆధ్వర్యంలో మంగళవారం శ్రమదాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని ప్రధాన రహదారులు, కాలనీలు, ప్రజా ప్రదేశాల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించి పారిశుధ్య పనులు చేపట్టారు. గ్రామాన్ని పరిశుభ్రంగా, అందంగా తీర్చిదిద్దేందుకు ప్రతి గ్రామస్తుడు బాధ్యతగా వ్యవహరించాలని సర్పంచ్ సూచించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఎంగే నరేష్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి ప్రభుత్వ కార్యక్రమాలతో పాటు ప్రజల భాగస్వామ్యం కూడా ఎంతో అవసరమన్నారు. శ్రమదానం ద్వారా గ్రామంలో పరిశుభ్ర వాతావరణం నెలకొంటుందని, ప్రజల్లో సామాజిక బాధ్యత పెంపొందుతుందని తెలిపారు. గ్రామంలో పారిశుధ్య నిర్వహణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు .కార్యక్రమంలో గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు, ఆశ వర్కర్ల యువకులు, మహిళలు, గ్రామస్థులు పాల్గొని శ్రమదానంలో ఉత్సాహంగా భాగస్వాములయ్యారు. గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు.

# బొల్లోనిపల్లిలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

● ముువ్వన్నెల జెండాను ఆవిష్కరించిన సర్పంచ్ సిద్ధ సంతోష్



**నల్లబెల్లి, జూన్ 2 ప్రజవాణి:**తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని నల్లబెల్లి మండల పరిధిలోని బొల్లోనిపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో సర్పంచ్ సిద్ధ సంతోష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. జెండా ఆవిష్కరణ అనంతరం సర్పంచ్ సిద్ధ సంతోష్ మాట్లాడుతూ, ఎందరో అమరవీరుల త్యాగాల ఫలంగా సిద్ధించిన తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకుపోవాలని ఆకాంక్షించారు. గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో గ్రామ కార్యదర్శి అరవిందస్వామితో పాటు వార్డు మెంబర్లు బిక్కనూరు సుమన్, శివ కృష్ణ, బరుపట్ల రజిత, కోటగిరి రజిత, గాజర్ల నాగలక్ష్మి, రాజు, మొరం కనక లక్ష్మి, వెంకన్న డీలర్లు పోలు దాసరి ఊర్మిళ, బిక్షపతి, మాడిశెట్టి వసంత, రాజు, ఆశా వర్కర్ బోళ్ల నీల, అంగన్‌వాడీ టీచర్ తిప్పని ఉదయ, వీవో అధ్యక్షురాలు పోలు దాసరి విజయనిర్మల, సీఏ పోలు దాసరి రమేష్, హంస రమాదేవి, స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శేఖర్ సార్, ఉపాధ్యాయ బృందం గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మోడల్ స్కూల్ విద్యార్థులకు సన్మానం



**చెన్నారావుపేట జూన్ 2 ప్రజావాణి:**మండల కేంద్రములోని అమీనాబాద్ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజీలో మంగళవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ప్రిన్సిపల్ చిట్ట జ్యోతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇటీవల విడుదలైన పదో తరగతి ఫలితాల్లో టాప్ 10 స్థానాలు సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను పాఠశాల యాజమాన్యం శాలువాలతో ఘనంగా సన్మానించింది. విద్యార్థుల్లో కొమ్మ కృతిక 527 మార్కులతో ప్రథమ స్థానంలో నిలవగా, కూస శ్రీ వర్ష (521), మల్లం అఖిల (509) తర్వాతి స్థానాల్లో నిలిచారు. ప్రిన్సిపల్ జ్యోతి మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల కృషి, తల్లిదండ్రుల సహకారంతోనే విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని కొనియాడారు. గ్రామీణ ప్రాంత విద్యార్థుల భవిష్యత్తు కోసం తమ కాలేజీలో కార్పొరేట్ స్థాయిలో ఐఐటి, నీట్, ఈఏపీసెట్ వంటి పోటీ పరీక్షల శిక్షణ ఇస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సదాకర్, రవి కుమార్, సూరిబాబు, మీనా కుమారి, పిడి రమేష్, హాస్టల్ వార్డెన్ స్రవంతి, ఏఎన్ఎం రోజ,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అక్కల్‌చెడలో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు





**చెన్నారావుపేట జూన్ 2 ప్రజావాణి** చెన్నారావుపేట మండలం అక్కల్‌చెడ గ్రామ పంచాయతీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో గ్రామ కార్యదర్శి తిప్పని చేరాలు ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. అలాగే స్థానిక ప్రాథమిక పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయులు రాజేందర్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు గ్రామ ప్రజలకు, విద్యార్థులకు రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్, సర్పంచ్ భూక్య బుజ్జి సురేష్, ఉపసర్పంచ్ కక్కెర్ల రజిత, కాంగ్రెస్ నాయకులు పులిశేరు రాజేందర్, తూటి పావని రమేష్, వార్డు సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు



**చెన్నారావుపేట జూన్ 2 ప్రజావాణి** :మండల పరిధిలోని ఖాదర్‌పేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గ్రామ సర్పంచ్ గూడ సంధ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె గ్రామ ప్రజలందరికీ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకల్లో గ్రామ ఉప సర్పంచ్ చాపల మధుకర్, వార్డు సభ్యులు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పలాస నియోజక వర్గంలోని సమస్యలు పరిష్కారం కోసం నిత్య పోరాటము చేస్తా?

- కాశీబుగ్గలోని చిన్న తిరుపతి ఆలయము లో భక్తులకు దర్శనము ఎప్పుడో?
- కేవిటి సామాజిక వర్గాన్ని ఓబిసి జాబితాలో చేయాలి..
- మువ్వల నగేష్ కుటుంబానికి. ఇచ్చిన హామీను అమలు చేయలేదు.
- సామాజిక అభ్యుదయ నేత దువ్వాడ శ్రీధర్ బాబా,






**పలాస ప్రజావాణి ప్రతినిధి :**పలాస నియోజకవర్గంలో నీ ప్రజా సమస్యలు పరిష్కారం కోసం నిత్యము పోరాటము.చేస్తామని పలాస సామాజిక అబివృద్ధి కార్యకర్త సీనియర్ ఉద్యమ. నేత దువ్వాడ శ్రీధర్ బాబా అన్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ప్రజల తరఫున ప్రశ్నిస్తున్న కారణంతో కొంతకాలంగా సోషల్ మీడియాలో ఫేక్ అకౌంట్ల ద్వారా నాపై, నా కుటుంబంపై, నా ఆస్తులపై అసత్య ప్రచారం చేస్తున్నారని అవేదన వ్యక్తము చేస్తున్నారు ఎవరికైనా అధికారం శాశ్వత పదవులు శాశ్వతం కాదు...కానీ ప్రజలేమాత్రమే శాశ్వతమని దువ్వాడ శ్రీధర్ అన్నారు. అధికార బలం ఉండవచ్చు. కానీ ప్రజాస్వామ్యంలో చివరికి తీర్పు చెప్పేది ప్రజలని చరిత్ర చెప్పినా సత్యము.

ప్రజా సమస్యలను లేవనెత్తుతున్నందుకు వ్యక్తిగత విమర్శలు, ట్రోలింగ్, దుష్ప్రచారం చేయడం ద్వారా అసలు సమస్యలను పక్కదారి పట్టించలేరనీ. దువ్వాడ గుర్తు చేశారు.

తాను ఎవరిపైనా వ్యక్తిగత కక్షతో పోరాడటం లేదు. తాను అడుగుతున్నవి ప్రజల సమస్యలు. ప్రజాస్వామ్యంలో ప్రజా సమస్యలపై ప్రశ్నించడం, ఎన్నికల హామీలను గుర్తు చేయడం, అన్యాయంపై స్పందించడం ప్రతి పౌరుడి రాజ్యాంగబద్ధ హక్కు.నేను లేవనెత్తుతున్న ప్రజల సమస్యలు ఇలా ఉన్నాయి.పలాస జిల్లా అంశం పలాస జిల్లాగా ప్రకటించి చివరి క్షణంలో ఎందుకు తప్పించారు– దీనిపై ప్రజలకు స్పష్టమైన వివరణ ఇవ్వాల్సిన అవసరంలేదా.?– ఈ అంశాన్ని అసెంబ్లీలో బలంగా ఎందుకు లే నెత్తారు.మువ్వల నగేష్ కుటుంబానికి న్యాయం ఎప్పుడు,అనుమానాస్పద పరిస్థితుల్లో ప్రాణాలు కోల్పోయిన మువ్వల నగేష్ కుటుంబం ఇప్పటికీ న్యాయం కోసం ఎదురుచూస్తోంది– ఎన్నికల సమయంలో నారా లోకేష్ గారు ఇచ్చిన "100 రోజుల్లో న్యాయం" హామీ పరిస్థితి ఏమిటి?ఈ విషయంలో ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత లేదా,. వైన్ షాపుల్లో అధిక ధరల వసూళ్లు పలాస నియోజకవర్గంలోని కొన్ని వైన్ షాపుల్లో ఎంఆర్‌పీ కంటే ?10 నుంచి ?20 వరకు, గ్రామీణ ప్రాంతాల్లోని బెల్ట్ షాపుల్లో ఒక్కో బాటిల్‌పై ?50 వరకు అదనంగా వసూలు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి– దీనిపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు? ప్రభుత్వ భూముల రక్షణ,చెరువులు, దేవాదాయ భూములు, కొండలు మరియు ఇతర ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురవుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయు– ప్రభుత్వ ఆస్తులకు కంచెలు ఏర్పాటు చేసి రక్షించేందుకు ప్రత్యేక చర్యలు ఎందుకు చేపట్టడం లేదు?

కేవిటి సామాజిక వర్గం సమస్య కేవిటి సామాజిక వర్గం రాష్ట్ర బీసీ జాబితాలో ఉన్నప్పటికీ, ఓబీసీ జాబితాలో చేర్చాలనే డిమాండ్ కొనసాగుతోంది.రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో చర్చించి సమస్య పరిష్కారానికి కృషి చేయాల్సిన అవసరం లేదా?

మున్సిపాలిటీ ల్లో ఆస్తి పన్ను పెంపు అన్యాయం.

పలాస మున్సిపాలిటీలో ప్రతి సంవత్సరం ఆస్తి పన్ను ఆటోమేటిక్‌గా 15% పెరగడం వల్ల సామాన్యులు, మధ్యతరగతి కుటుంబాలు, వ్యాపారులు అదనపు భారం మోస్తున్నారు– ఈ సమస్యపై స్పందన ఎందుకు లేదు?

కాశీబుగ్గ "చిన్న తిరుపతి" ఆలయం,కాశీబుగ్గలోని "చిన్న తిరుపతి" ఆలయంలో భక్తులకు గత 7 నెలలుగా ప్రవేశం లేకపోవడం వల్ల భక్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

భక్తులకు దర్శన భాగ్యం ఎప్పుడు కల్పిస్తారు?

ప్రశ్నలకు సమాధానాలు చెప్పండి... వ్యక్తిగత విమర్శలు కాదు

ప్రజల సమస్యలపై సమాధానాలు ఇవ్వకుండా వ్యక్తిగత దూషణలు, ఫేక్ అకౌంట్ల ద్వారా దుష్ప్రచారం చేయడం ప్రజాస్వామ్య పద్ధతి కాదు.తనపై వంద పోస్టులు పెట్టవచ్చు... వేల కామెంట్లు చేయవచ్చు...

కానీ ప్రజల సమస్యలపై నేను లేవనెత్తిన ప్రశ్నలను విస్మరించలేరు. ప్రజలకోసం అవసరమైతే ధర్నాలు, నిరహార దీక్షలు చట్టబద్ధమైన ప్రజా పోరాటం కొనసాగిస్తానని. దువ్వాడ శ్రీధర్ అన్నారు..

# రాష్ట్ర అభివృద్ధి..సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం...

- తెలంగాణ రైజింగ్--2047 దృక్పథంతో సమగ్రాభివృద్ధి.
- ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికతో ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు.
- ఉద్యమ వీరుల త్యాగాలు చిరస్మరణీయం.
- ప్రజా సంక్షేమం..సమగ్ర అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం.
- ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు.
- ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య.





**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 02** రాష్ట్ర అభివృద్ధి , సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య అన్నారు. మంగళ వారం రోజు జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా , రెవెన్యూ అదనపు కలెక్టర్ బెన్షాలోమ్ , డీసీపీ రాజ మహేంద్ర నాయక్ , జనగామ మున్సిపల్ చైర్మన్ కడకంచి బాలమణి , ఘన్ పూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరితో కలిసి ముఖ్య అతిథిగా ఆలేరు శాసనసభ్యులు , ప్రభుత్వ విప్ బీర్ల ఆయిలయ్య పాల్గొన్నారు. ముందుగా తెలుగు తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అమరవీరుల స్థూపం వద్ద శ్రద్ధాంజలి ఘటించారు. ఆ తరువాత జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించి , తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ ప్రధానంగా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి 13వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా జిల్లా ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జిల్లా ప్రగతిపై సందేశాన్నిచ్చారు. తెలంగాణ రాష్ట్రాన్ని భారత దేశంలోనూ , ప్రపంచ స్థాయిలో అగ్రస్థానంలో నిలిపేందుకు తెలంగాణ రైజింగ్–2047 దృక్పథంతో ప్రజా ప్రభుత్వం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందన్నారు. ప్రజా పాలన –ప్రగతిప్రణాళికలో భాగంగా సంక్షేమ పథకాలు , అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు సమర్థ వంతంగా చేరుతున్నాయని తెలిపారు. జనగామ జిల్లా తెలంగాణ ఉద్యమ చరిత్రలో ప్రత్యేక స్థానం కలిగిన ప్రాంతమని పేర్కొంటూ , వీరనారి చాకలి ఐలమ్మ , సర్దార్ సర్వాయి పాపన్న , దొడ్డి కొమురయ్య వంటి మహనీయుల పోరాట స్ఫూర్తిని స్మరించుకున్నారు. ప్రజా సంక్షేమం , సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు ప్రజల జీవితాల్లో గణనీయమైన మార్పులు తీసుకువస్తున్నాయని చెప్పారు.జిల్లాలో అమలవుతున్న మహాలక్ష్మి , గృహజ్యోతి , ఇందిరమ్మ ఇండ్లు , భూ–భారతి, రాజీవ్ ఆరోగ్య శ్రీ , రైతు భరోసా , రైతు బీమా , వ్యవసాయ యాంత్రీకరణ , ఇందిరా మహిళా శక్తి , ఆసరా పెన్షన్లు , విద్య , వైద్యం , మహిళా శిశు సంక్షేమం , గ్రామీణాబి వృద్ధి , మత్స్య , చేనేత , పంచాయతీరాజ్ , మున్సిపల్ , నీటి పారుదల తదితర శాఖల ద్వారా అమలవుతున్న పథకాలు వేలాది కుటుంబాలకు లబ్ధి చే కూరుస్తున్నాయని వివరించారు.ప్రభుత్వ పథకాల అమలులో జిల్లా యంత్రాంగం చూపుతున్న నిబద్ధత అభినంద నీయమన్నారు.అనంతరం మైత్రేయ కూచిపూడి వారి గణపతి కౌత్వం , కేజీబీవీ లింగాల ఘనపురం వారి జానపద నృత్యం , సాన్ మారియా పాఠశాల వారి భరత వేదమున , కేజీబీవీ నర్మెట్ట వారి అసైదుల్లా హారతి పాటలకు వివిధ పాఠశాలల విద్యార్థులు చేసిన సంప్రదాయ నృత్యాలు ఎంతగానో ఆకట్టు కున్నాయి. అలాగే తెలంగాణ రాష్ట్ర సాధన గేయాలకు కేజీబీవీ విద్యార్థులు చేసిన నర్తనలు వీక్షకులను అలరించాయి. తద నంతరం పలు సంక్షేమ పథకాలకు సంబంధించి బ్యాంకు లింకేజీ కింద చాకలి ఐలమ్మ జిల్లా సమాఖ్యలో (953) స్వయం సహాయక సంఘాలకు గాను రూ. 71,94,00,000 , అలాగే స్త్రీ నిధి రుణాల కింద చాకలి ఐలమ్మ జిల్లా సమాఖ్యలో (191) స్వయం సహాయక సంఘాలకు గాను రూ. 4,90,00,000 , అదే విధంగా రబీ , ఖరీఫ్ 2024–25 , 2025–26 కు గాను పీపీసీ కింద చాకలి ఐలమ్మ జిల్లా సమాఖ్యలో 12 మండలాల్లోని 332 గ్రామ సంఘాలకు సంబంధించి రూ. 3,21,67,747 చెక్కులను అందజేశారు. ఆ తర్వాత ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద (96) మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు , అలాగే రెండు పడక గదుల కింద (175) మంది లబ్ధిదారులకు మంజూరు ఉత్తర్వుల పత్రాలను అందించారు. అనంతరం వేసవి శిబిరాల నిర్వహణలో కేజీబీవీ బచ్చన్న పేట , పీఎం శ్రీ జెడ్పీ ఎస్ఎస్ , కేజీబీవీ చౌడారం ఉత్తమ ప్రధానోపాధ్యాయులు , ఉపాధ్యాయులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. తద నంతరం ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా (62) రైతు సేవా కేంద్రాల శిలాఫలకాన్ని , అలాగే వర్చువల్ విధానంలో ఆవిష్కరించారు. అదే విధంగా భారత కృత్రిమ అవయవాల నిర్మాణ సంస్థ సమగ్ర శిక్ష అధ్వర్యంలో ప్రత్యేక అవసరాలు గల (12) పిల్లలకు ఉచిత ఉప కరణాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ గోపీరామ్ , వివిధ శాఖల జిల్లా అధికారులు , పోలీసు అధికారులు , సిబ్బంది , ప్రజా ప్రతినిధులు , ఇతర అధికారులు , తహసీల్దార్లు , ప్రజలు , విద్యార్థులు , చిన్నారులు , తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారికి విశేష అభిషేకం



**నంద్యాల జిల్లా శ్రీశైలం జూన్ 2 (ప్రజావాణి)**లోకకల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు (02.06.2026) ఉదయం ఆలయప్రాంగణంలోని శ్రీసుబ్రహ్మణ్యస్వామి (కుమారస్వామి) వారికి విశేష పూజలను నిర్వహించడం జరిగింది.ప్రతి మంగళవారం మరియు కృత్తికానక్షత్రం, షష్ఠి తిథి రోజులలో శ్రీ సుబ్రహ్మణ్యస్వామి వారికి ఈ విశేషఅభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా (సర్కారిసేవగా) నిర్వహించబడుతున్నాయి. కుమారస్వామివారికి పూజలు జరపడం వలన లోకకల్యాణమే కాకుండా ప్రతి ఒక్కరికి ఉద్యోగ, వ్యాపార, వ్యవహారాలలో ఆటుపోట్లు తొలగి ఆయా పనులు సక్రమంగా జరుగుతాయి. సుబ్రహ్మణ్యస్వామి అనుగ్రహంతో శత్రుబాధలు, గ్రహపీడలు, దృష్టి దోషాలు మొదలైనవి తొలగిపోతాయి. అలాగే సంతానం కోసం పూజించేవారికి తప్పక సంతానభాగ్యం లభిస్తుందని చెప్పబడుతోంది.ఈ అభిషేకానికి ముందుగా దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతివైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు.తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతిపూజ జరిపించబడింది. అనంతరం శ్రీసుబ్రహ్మణ్యస్వామివారికి అభిషేకము, అర్చన తరువాత సుబ్రహ్మణ్యస్తోత్ర పారాయణలు చేయబడ్డాయి.సుబ్రహ్మణ్యస్వామి అభిషేకంలో స్వామివారికి పంచామృతాలైన పాలు,పెరుగు,తేనె,నెయ్యి, కొబ్బరి నీళ్ళు మరియు వివిధ పండ్ల రసాలతో అభిషేక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా వివిధ పండ్ల రసాలతో చేసే అభిషేకంతో ఎంతో ఫలితం ఉంటుందని ఆగమాలు చెబుతున్నాయి.


Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఉపాధి హామీ కూలీలతో కలిసి జరుపుకున్న శాసన మండలి ప్రతిపక్షనేత శ్రీ సిరికొండ మధుసూదనాచారి




**జయశంకర్ భూపాలపల్లి, జూన్ 2 (ప్రజావాణి):**-తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శాసన మండలి ప్రతిపక్షనేత శ్రీ సిరికొండ మధుసూదనాచారి భూపాలపల్లి మండలంలోని కమలాపూర్ గ్రామంలో ఉపాధి హామీ పనులు జరుగుతున్న ప్రాంతాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేసి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. మండుతున్న ఎండల్లోనూ నిరంతరం శ్రమిస్తున్న కూలీల కష్టాన్ని అభినందిస్తూ, శ్రమజీవుల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.భూపాలపల్లికి చెందిన ఓ పండ్ల వ్యాపారి తనకు అభిమానంతో అందించిన కొబ్బరి బొండాన్ని ఉపాధి పనికి మహిళా కూలీతో వచ్చిన చిన్నారికి ఆప్యాయంగా తాగించారు. ఈ దృశ్యం అక్కడి వారిని ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, స్థానిక దీ=ా పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, ఉపాధి హామీ కూలీలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు..

## నా తెలంగాణ కోటి రతనాల వీణ అన్న మాట చందూరులో పుట్టింది





**చండూర్ ప్రతినిధి (ప్రజావాణి)** :దాశరథి కృష్ణమాచార్యులు రచించిన అగ్ని ధార చందూరు సాహితీ మేఖల సంస్థ అచ్చు వేసిందని ఆ సంస్థ వ్యవహర్త, తెలుగు భాష ఉపాధ్యాయులు మద్దోజు సుధీర్ బాబు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా గుర్తు చేశారు. 1949లో దాశరథి రచనలను సేకరించి, నిజాం నవాబును ఎదిరించి చందూరు సాహితీమేఖల అగ్ని ధార పుస్తకం అచ్చు వేయడం సాహసోపేతమైన కార్యక్రమమని అన్నారు. 'ఆ చల్లని సముద్ర గర్భం...' అనే పాట, తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన 'నా తెలంగాణ కోటి రతనాల వీణ' అనే నినాదం అగ్ని ధార వల్ల చందూరుకు చెందింది కావడం గర్వకారణం అన్నారు.అగ్నిధార పుస్తకం లో దాశరథి చేతి వ్రాతను కూడా అచ్చు వేయడం విశేషం. చందూరు మున్సిపాలిటీ అంగడిపేటకు చెందిన డాక్టర్ ఇడికుడ సచ్చిదానందం భార్య సరిత సాహితీ మేఖల సంస్థపై పి హెచ్ డి కోసం సిద్ధాంత గ్రంథం రాస్తున్నారు.

## వడదెబ్బతో చనిపోయిన మీసాల వెంకన్నను ప్రభుత్వం ఆదుకోవాలి



**గరిడేపల్లి ప్రజావాణి జూన్ 2** గరిడేపల్లి మండల మండల పరిధిలోని కల్మలచెరువు గ్రామపంచాయతీ లో మల్టీపర్పస్ వర్కర్ గా పనిచేస్తున్నటువంటి మీసాల వెంకన్న ఈరోజు వడదెబ్బతో మరణించినందున సిఐటియు జిల్లా నాయకులు ఎస్.కె యాకూబ్ సిఐటియు మండల అధ్యక్షుడు కొండ సైదులు గౌరవ అధ్యక్షుడు సత్యనారాయణ మీసాల వెంకన్న పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు వెంకన్న రోజు మాదిరిగానే గ్రామపంచాయతీ పనులు చేస్తుండగా ఎండ తీవ్రతకి ఇబ్బంది పడి స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలిస్తుండగా అగస్మాత్తుగా మృతి చెందాడని గత పది సంవత్సరాలుగా గ్రామపంచాయతీలో సేవలందిస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులకు అన్ని విధాల ఆదుకోవాలని సిఐటియు నాయకులు కోరారు వడదెబ్బకు చనిపోయిన వెంకన్నకి 10 లక్షలు ఎక్స్ గ్రేషియా చెల్లించాలని కుటుంబంలో ఒకరికి ఉద్యోగ ఇవ్వాలని కోరారు వెంకన్న గ్రామంలో గ్రామపంచాయతీ విధులు బాధ్యతగా వ్యవహరిస్తూ అకస్మాత్తుగా మరణించిన వెంకన్న మరణం బాధాకరమని అన్నారు అనంతరం వెంకన్నకి రెండు నిమిషాలు మనం పాటించి ఘనంగా నివాళు లర్పించారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బచ్చలకూరి శ్రీను బిల్ కలెక్టర్ అమరారపు రమేష్ మల్టీపర్పస్ కార్మికులు అమరారపు శ్రావణ్ కుమార్ రమేష్ కిష్టమ్మ గావమ్మ ఉపేందర్ సైదులు వెంకటరెడ్డి స్థానిక నాయకులు తదితరులు హాజరైనారు

## సంక్షేమం-అభివృద్ధితో తెలంగాణ దేశానికి ఆదర్శం:

● విప్ విజయరమణారావు





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూన్ 2:** సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయం లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తోందని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు.తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలోని కోటి 15 లక్షల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున "ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా" పథకాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. జిల్లాలో 1.54 లక్షల మంది రైతులకు రూ.114 కోట్ల రైతు భరోసా నిధులు జమ చేశామని, 3.23 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు చెప్పారు.అలాగే 1.39 లక్షల కుటుంబాలకు గృహజ్యోతి ద్వారా ఉచిత విద్యుత్, 93,659 మందికి చేయూత పింఛన్లు, 6,451 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు రూ.126 కోట్లు విడుదల చేసినట్లు పేర్కొన్నారు. ఉచిత బస్సు ప్రయాణ పథకం ద్వారా మహిళలు రూ.193 కోట్ల మేర ఆదా చేసుకున్నారని తెలిపారు.జిల్లా అభివృద్ధికి రోడ్లు, విద్య, వైద్యం, తాగునీరు, వ్యవసాయం, మహిళా సాధికారత రంగాల్లో ప్రభుత్వం విస్తృతంగా నిధులు వెచ్చిస్తోందని అన్నారు.

# సంక్షేమం - అభివృద్ధి - సామాజిక న్యాయం లక్ష్యంగా ప్రభుత్వ పరిపాలన

● ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు



**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయం అనే మూడు ప్రధాన లక్ష్యాలతో తెలంగాణ ను దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్దుతున్నామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు.తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం ఖమ్మం పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి వేడుకల్లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఉదయం పెవిలియన్ గ్రౌండ్ వద్ద నున్న అమరవీరుల స్థూపం వద్ద జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి నివాళులు అర్పించి, పోలీస్ పరేడ్ గ్రౌండ్ కు విచ్చేసి, పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీసు కవాతు నుంచి గౌరవ వందనం స్వీకరించిన అనంతరం ప్రజలనుద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కమల్లు మాట్లాడుతూలి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి పౌరుడికి సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రస్తుతం 200 బిలియన్ అమెరికన్ డాలర్లుగా ఉన్న తెలంగాణ ఆర్థిక వ్యవస్థను 2034 నాటికి ఒక ట్రిలియన్ అమెరికన్ డాలర్లకు, 2047 నాటికి మూడు ట్రిలియన్ అమెరికన్ డాలర్లకు పెంచే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు.రాష్ట్రంలోని కోటి 15 లక్షల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున జీవిత బీమా రక్షణ కల్పించే "ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా" పథకాన్ని నూతనంగా అమలు చేస్తున్నామని తెలిపారు. కుటుంబ పోషకుడు మరణించిన సందర్భంలో కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు. విద్యారంగంలో ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అల్పాహార పథకాన్ని అమలు చేయనున్నామని తెలిపారు. ఖమ్మం జిల్లాలో 1,187 ప్రభుత్వ పాఠశాలల్లో 61,065 మంది విద్యార్థులకు అల్పాహారం అందించనున్నట్లు, 6,300 మంది ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనంతో పాటు అల్పాహారం కూడా అందించనున్నట్లు పేర్కొన్నారు.అభయహస్తం కార్యక్రమం క్రింద ఖమ్మం జిల్లాలో 59 వేల 448 కొత్త రేషన్ కార్డులు జారీ చేయడంతో పాటు 2,01,163 మంది కొత్త లబ్ధిదారులకు ఉచిత రేషన్ అందిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం 4,70,591 రేషన్ కార్డుల ద్వారా 13,30,285 మంది లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని చెప్పారు. మహాలక్ష్మి పథకం క్రింద 2,45,069 మంది లబ్ధిదారులకు 14,04,752 గ్యాస్ సిలిండర్లను రూ.41 కోట్ల సబ్సిడీతో రూ.500కే అందించామని, మహిళల ఉచిత బస్సు ప్రయాణ పథకం ద్వారా ఖమ్మం జిల్లా మహిళలు రూ.303.55 కోట్ల మేర ఆదా చేసుకున్నారని చెప్పారు.ఇందిరమ్మ ఇండ్ల పథకం క్రింద జిల్లాకు 16,243 ఇళ్లు మంజూరు కాగా, లబ్ధిదారుల ఖాతాల్లో ఇప్పటివరకు రూ.441 కోట్లు జమ చేశామని తెలిపారు. 8,291 గృహ ప్రవేశాలు పూర్తయ్యాయని, రెండవ విడతలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 2 వేల ఇళ్ల చొప్పున మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారు. గృహజ్యోతి పథకం క్రింద 200 యూనిట్లలోపు విద్యుత్ వినియోగిస్తున్న 2,50,204 కుటుంబాలకు రూ.236.60 కోట్ల సబ్సిడీతో ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని తెలిపారు.మహిళా సాధికారతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొంటూ రాష్ట్ర వ్యాప్తంగా 8 వేలకు పైగా స్వశక్తి భవనాలు నిర్మిస్తుండగా ఖమ్మం జిల్లాలో 458 వీఓ భవనాల నిర్మాణ పనులు కొనసాగుతున్నా యని తెలిపారు. మహిళా సంఘాల ద్వారా ఆర్టీసీ అద్దె బస్సుల నిర్వహణ, సోలార్ విద్యుత్ ప్లాంట్లు, పెట్రోల్ బంకులు, రైస్ మిల్లుల స్థాపన వంటి కార్యక్రమాల ద్వారా మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పిస్తున్నామని చెప్పారు. జిల్లాలోని 52,059 మహిళా సంఘాలకు రూ.57.15 కోట్ల వడ్డీ రాయితీ విడుదల చేశామని తెలిపారు.2025-26 ఆర్థిక సంవత్సరంలో రైతు భరోసా క్రింద 3,43,997 మంది రైతులకు రూ.270.93 కోట్ల నిధులు జమ చేశామని తెలిపారు. యాసంగి సీజన్‌లో 18,774 మంది రైతుల నుంచి 1,42,273 మెట్రిక్ టన్నుల ధాన్యం, 40,370 మంది రైతుల నుంచి 2,80,000 మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కొనుగోలు చేసినట్లు వెల్లడించారు. కళ్యాణ లక్ష్మి పథకం క్రింద గత రెండున్నర సంవత్సరాలలో 8,858 మంది లబ్ధిదారులకు రూ.88.68 కోట్ల ఆర్థిక సహాయం అందించామని తెలిపారు.ఖమ్మం జిల్లాలో విద్యుత్, సాగునీరు, వ్యవసాయం, విద్య, వైద్యం, గ్రామీణాభివృద్ధి, పట్టణాభివృద్ధి, మహిళా సాధికారత, ఉపాధి, క్రీడలు, పర్యాటకం రంగాల్లో వేల కోట్ల రూపాయలతో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల జీవితాల్లో గుణాత్మక మార్పులు తీసుకువస్తున్నాయని పేర్కొన్నారు.జిల్లాలో వివిధ 33/11 కేవీ సబ్‌స్టేషన్లలో 16 పవర్ ట్రాన్స్‌ఫార్మర్లను రూ.20 కోట్లతో, 12 అదనపు పవర్ ట్రాన్స్‌ఫార్మర్లను రూ.110 కోట్లతో ఏర్పాటు చేశామని తెలిపారు. వినియోగదారులకు నిరంతరాయ విద్యుత్ సరఫరా కోసం రూ.15.90 కోట్ల వ్యయంతో 36 ఇంటర్ లింకింగ్ లైన్ల నిర్మాణం చేపట్టామని, 31 కొత్త 33/11 కేవీ సబ్‌స్టేషన్లకు రూ.100 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు వెల్లడించారు. మధిర పట్టణంలో భూగర్భ కేబులింగ్ పనులు చేపట్టి ఆధునిక విద్యుత్ మౌళిక సదుపాయాలు కల్పిస్తున్నామని చెప్పారు.గ్రీన్ ఎనర్జీ లక్ష్యంగా జిల్లాలోని 2,718 ప్రభుత్వ భవనాలపై సోలార్ ప్యానెళ్ల ఏర్పాటుకు కార్యాచరణ సిద్ధం చేశామని తెలిపారు. సోలార్ స్వయం సమృద్ధి లక్ష్యంగా బోనకల్ మండలంలోని 22 గ్రామాలతో పాటు సిరిపురం, లక్ష్మీపురం, చెరువుమాదారం, రఘునాథపాలెం, శ్రీరామగిరి, లచ్చగూడెం గ్రామాలను పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసినట్లు తెలిపారు.విద్యా రంగంలో జిల్లాలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఒకటి చొప్పున ఐదు ప్రభుత్వ ఐటీఐలను అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లుగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. 28 పీఎం శ్రీ పాఠశాలల్లో అదనపు తరగతి గదులు, సైన్స్ ల్యాబ్‌లు, మరమ్మతు పనులు పూర్తి చేసినట్లు తెలిపారు.పాలేరు నియోజక ప్రాంతంలో జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాల ఏర్పాటు చేయడంతో పాటు శాశ్వత భవన నిర్మాణానికి చర్యలు చేపట్టామని తెలిపారు. ఖమ్మం వైద్య కళాశాల శాశ్వత భవన నిర్మాణ పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు. గతంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హులైన రైతులకు భూ పట్టాలు అందించామని తెలిపారు. ప్రస్తుతం 1,12,442 సాధా బైనామా దరఖాస్తులను వేగంగా పరిష్కరించి అర్హులకు పట్టాదారు పాస్ పుస్తకాలు అందించేందుకు చర్యలు చేపడుతున్నామని చెప్పారు. గత ఏడాది కాలంలో సుమారు 8,500 మంది రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు అందించినట్లు తెలిపారు.సాగునీటి రంగంలో సీతారామ ఎత్తిపోతల పథకం కింద రాజీవ్ లింక్ కెనాల్ పనులు పూర్తి చేసి వైరా రిజర్వాయర్‌కు అనుసంధానం చేసే చర్యలు చేపట్టామని తెలిపారు. సత్తుపల్లి ట్రంక్ పనుల్లో భాగంగా యాతాలకుంట టన్నెల్ పనులను పూర్తి చేశామని చెప్పారు. మంచుకొండ లిఫ్ట్ ఇరిగేషన్ పథకం ద్వారా 2,412 ఎకరాలకు సాగునీరు అందిస్తున్నామని తెలిపారు.107 కోట్లతో మున్నేరు--పాలేరు లింక్ పనులు, రూ.525.36 కోట్లతో మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణం కొనసాగుతోందన్నారు. మధిర, ఎర్రుపాలెం మండలాల్లో నాగార్జునసాగర్ చివరి ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు రూ.630 కోట్లతో జవహర్ ఎత్తిపోతల పథకాన్ని చేపట్టి 33 వేల ఎకరాలకు సాగునీరు అందేలా కార్యాచరణ అమలు చేస్తున్నామని తెలిపారు.ఆయిల్‌పామ్ సాగు విస్తరణకు ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తూ 2025-26 సంవత్సరంలో 9,913 ఎకరాలలో కొత్త సాగును ప్రోత్సహించి రైతులకు రూ.23.30 కోట్ల సబ్సిడీ అందించినట్లు తెలిపారు. ఖమ్మం మార్కెట్ యార్డును రూ.155 కోట్లతో మోడల్ మార్కెట్‌గా అభివృద్ధి చేస్తున్నామని, మద్దులపల్లి ప్రాంతంలో నూతన మార్కెట్ యార్డును పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసి విజయవంతంగా నిర్వహిస్తున్నామని చెప్పారు.మిషన్ భగీరథతో పాటు 8,049 చేతి పంపులు, 1,342 పీడబ్ల్యూఎస్ పథకాలు, 292 సింగిల్ ఫేజ్ మోటార్లు, 268 మంచినీటి బావుల ద్వారా తాగునీటి సరఫరా కొనసాగుతోందన్నారు. వేసవి కాలంలో నీటి ఎద్దడి నివారణకు రూ.21.30 కోట్లతో 108 పనులకు పరిపాలన అనుమతులు మంజూరు చేసినట్లు తెలిపారు.ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో రూ.23.75 కోట్లతో నిర్మిస్తున్న 50 పడకల క్రిటికల్ కేర్ భవనం తుదిదశకు చేరుకుందని చెప్పారు. సత్తుపల్లి, వైరా, ముదిగొండ, ఎర్రుపాలెం, తిరుమలాయపాలెం, కూసుమంచి ప్రాంతాల్లో వందల కోట్ల రూపాయలతో ఆరోగ్య మౌళిక సదుపాయాల అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.గ్రామ పంచాయతీ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించడంతో పాటు కేంద్ర ఆర్థిక సంఘానికి సంబంధించి 2023-24, 2024-25 ఆర్థిక సంవత్సరాలకు రూ.86.37 కోట్ల నిధులను గ్రామాలకు విడుదల చేసినట్లు తెలిపారు.యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో భాగంగా గత ఆర్థిక సంవత్సరంలో 31 జాబ్ మేళాలు నిర్వహించి 336 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించామని తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మే 4న నిర్వహించిన మెగా జాబ్ మేళాలో 654 మంది యువతకు ఉపాధి అవకాశాలు లభించాయని చెప్పారు. టీజీ ఐపాస్ ద్వారా రూ.436 కోట్ల పెట్టుబడులతో 200 పారిశ్రామిక యూనిట్లకు అనుమతులు మంజూరు చేసి 1,391 మందికి ఉపాధి కల్పించినట్లు వెల్లడించారు.జిల్లా యువజన, క్రీడా శాఖ ఆధ్వర్యంలో 21 బ్యాచ్‌ల ద్వారా 1,605 మంది యువతీ యువకులకు బ్యూటీషియన్, కంప్యూటర్, ఫ్యాషన్ డిజైనింగ్ తదితర కోర్సుల్లో నైపుణ్య శిక్షణ అందించగా పలువురు ఉపాధి పొందినట్లు తెలిపారు. 2025-26 సంవత్సరంలో జిల్లా క్రీడాకారులు జాతీయ స్థాయిలో 24 పతకాలు, రాష్ట్ర స్థాయిలో 314 పతకాలు సాధించారని చెప్పారు. 44 వేసవి క్రీడా శిక్షణా శిబిరాల ద్వారా 1,416 మంది క్రీడాకారులకు శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. సీఎం కప్-2026 పోటీల్లో జిల్లా నుంచి 510 మంది పాల్గొని 72 పతకాలు సాధించారని పేర్కొన్నారు. ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో రూ.8.50 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న 400 మీటర్ల 8 లైన్ల సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్ పనులు ముగింపు దశకు చేరుకున్నాయని వెల్లడించారు.

పర్యాటక రంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఖమ్మం ఖిల్లా వద్ద రూ.29 కోట్ల వ్యయంతో రోప్‌వే నిర్మాణ పనులు చేపట్టి 2026 డిసెంబర్ నాటికి పూర్తి చేసేలా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. పాలేరు సరస్సు అభివృద్ధికి రూ.5 కోట్లు, నేలకొండపల్లి బౌద్ధ స్థూపం అభివృద్ధికి రూ.2.50 కోట్లు, మధిర పెద్ద చెరువులో పర్యాటక సౌకర్యాల కల్పనకు రూ.6 కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు.ఖమ్మం నగరంలో ప్రజలు సాఫీగా ప్రయాణం కొనసాగించేందుకు ఆరు ప్రధాన రహదారుల విస్తరణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. అమృత్ 2.0 పథకం క్రింద రూ.250 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఎస్‌టీపీ నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని చెప్పారు. మధిరలో వైరా నదికి సమాంతరంగా రూ.65 కోట్లతో రిటైనింగ్ వాల్ నిర్మాణం చేపట్టామని, సత్తుపల్లిలో రూ.15 కోట్లతో 34 అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు.జిల్లా వ్యాప్తంగా 427 కిలోమీటర్ల రహదారులను రూ.1,230 కోట్ల అంచనాతో అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని తెలిపారు. మున్నేరు నదిపై రూ.180 కోట్లతో తీగల వంతెన నిర్మాణం కొనసాగుతోందన్నారు. ఆర్ అండ్ బీ శాఖ ద్వారా రూ.2,927.69 కోట్లతో 133 అభివృద్ధి పనులు మంజూరు చేయగా 23 పనులు పూర్తి చేసి మిగిలిన పనులు వివిధ దశలలో ఉన్నాయని పేర్కొన్నారు.గత రెండు సంవత్సరాలలో ఉపాధి హామీ పథకం క్రింద మొత్తం 4,078 సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులను రూ.173.73 కోట్ల అంచనా వ్యయంతో మంజూరు చేయగా 3,075 పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. గ్రామ పంచాయతీ భవనాలు, అంగన్‌వాడీ భవనాలు, వీఓ భవనాలు, పీఎంజీఎస్‌వై రహదారులు, వంతెనలు, సీఆర్ఆర్ గ్రాంట్ల క్రింద చేపట్టిన పనులు గ్రామీణ మౌళిక సదుపాయాల అభివృద్ధికి దోహద పడుతున్నాయని పేర్కొన్నారు.అనంతరం స్వాతంత్ర్య సమరయోధులను, అమరవీరుల కుటుంబ సభ్యులను ఉప ముఖ్యమంత్రి సత్కరించారు. పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పందిళ్లపల్లి, ఖమ్మం త్రివేణి పాఠశాల విద్యార్థినుల నృత్య ప్రదర్శన, సంభానీనగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు చెందిన 5వ తరగతి విద్యార్థుల బృంద ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఏ), పౌర సరఫరాల శాఖ, గృహ నిర్మాణ శాఖ, తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఆర్టీసీ), రవాణా శాఖ రోడ్డు భద్రత అంశాలపై ఏర్పాటు చేసిన శకటాల ప్రదర్శనను ఉప ముఖ్యమంత్రి పరిశీలించారు. ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమా లను శకటాల ద్వారా సమర్థవంతంగా ప్రదర్శించిన అధికారులను అభినందించారు. శకటాల ప్రదర్శన అనంతరం రెండవ విడత ఇందిరమ్మ ఇండ్ల పథకానికి ఎంపికైన 10 మంది అర్హులైన లబ్ధిదారులకు ఉప ముఖ్యమంత్రి మంజూరు ఉత్తర్వులను అందజేశారు.తదుపరి వివిధ శాఖలు ఏర్పాటు చేసిన ప్రదర్శన స్టాల్స్‌ను సందర్శించి ఆయా శాఖలు అమలు చేస్తున్న కార్యక్రమాలు, ప్రజలకు అందిస్తున్న సేవలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, సిపి సునీల్ దత్, అదనపు కలెక్టర్ పి శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డిఎఫ్ఓ అనుజ్ అగర్వాల్, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్,అమరవీరుల కుటుంబ సభ్యులు, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, పోలీసు అధికారులు, వివిధ శాఖల సిబ్బంది, విద్యార్థులు, స్వాతంత్ర్య సమరయోధులలు, వారి కుటుంబ సభ్యులు, మీడియా ప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహణ

**ముదిగొండ జూన్ 2 ప్రజావాణి ప్రతినిధి** ముదిగొండ మండలం అమ్మపేట గ్రామ పంచాయతీ కార్యాలయం నందు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా అమ్మపేట గ్రామ ఉపసర్పంచ్ ఊటుకూరి గోపయ్య జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ, దశాబ్దాల పాటు సాగిన తెలంగాణ ప్రజల సుదీర్ఘ పోరాటం, ఉద్యమకారుల అంకితభావం, విద్యార్థుల త్యాగాలు, అమరవీరుల బలిదానాలు మరియు ప్రజల ఆకాంక్షల ఫలితంగానే 2014 జూన్ 2న తెలంగాణ భారతదేశంలో 29వ రాష్ట్రంగా అవతరించిందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ సోనియా గాంధీ తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమైందని అన్నారు.తెలంగాణ ఆవిర్భావం కేవలం పరిపాలనా విభజన మాత్రమే కాదని, అది స్వాభిమానం, ఆత్మగౌరవం, సామాజిక న్యాయం మరియు ప్రజాస్వామ్య ఆకాంక్షల విజయానికి ప్రతీక అని తెలిపారు. అమరవీరుల ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర అభివృద్ధి, రైతుల సంక్షేమం, గ్రామీణ పురోగతి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన అమరవీరులను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులు అర్పించారు. తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగి దేశానికి ఆదర్శ రాష్ట్రంగా నిలవాలని ఆకాంక్షించారుఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ మహిముద, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు వడ్డెల్లి వీర రాఘవులు, సిపిఎం పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి నంబూరు వెంకటేశ్వరరావు, బి ఆర్ ఎస్ పార్టీ శాఖ కార్యదర్శి వడ్డెల్లి కిరణ్ మాజీ సర్పంచులు మేకపోతుల వెంకయ్య, ఊటుకూరి గోపయ్య, వడ్డెల్లి భూబేశ్వరి, గ్రామ పెద్దలు వడ్డెల్లి రామారావు, యాదాద్రి, రేగళ్ల అప్పారావు, ఊటుకూరి నరసయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ బెజవాడ రాధాకృష్ణ పంచాయతీ సిబ్బంది వివిధ గ్రామస్థాయి అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యమాలు సాగుతున్నా.... ఉద్దానపు జీడి పంటకు మద్దతు ధర ఎక్కడో ?

- పాలకులు చుట్టు వినతి పత్రాలుతో తిరుగుతున్న సంఘాలు
- అరువులు పేరుతో.జీడిరైతులకు మోసము జరుగుతుంది
- 80 కేజీలు జీడి పిక్కల బస్తా 13వేలు రూపాయలు (అరువు)కొనుగోలుకు అంగీకారం జరిగిందట..?
- వాస్తవ ధర దాచేసి జీడి రైతులను ధగా చేస్తున్న దళారులు?







**పలాస ప్రజావాణి ప్రతినిధి** ఉద్దాన ప్రాంత ప్రజలకు ప్రధాన జీవనాధారమైన జీడి పంటకు తగిన మద్దత్తు ధర కోసం రెండు దశాబ్దాలుగా ఉద్యమాలు చేస్తున్నప్పటికీ పాలకులు తూతూ మాత్రం చర్యలతో తప్పించుకుంటున్నారని రైతు సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి ప్రస్తుము. జీడి పిక్కలు మద్దతు ధర దళారులు చేతిలో. ఉంది. ఆయా గ్రామాల్లో సమావేశాలు నిర్వహించి జీడిపిక్కలు కొనుగోళ్లులో వ్యాపారులు గ్రామానికో ధర తో కొనుగోళ్లు చేస్తున్న సంగతి అందరికీ తెలిసిన విషయం. ఎక్కువ ధర ఇస్తామని అరువు కొనుగోలు పేరుతో జీడి రైతులకు గిట్టుబాటు ధర రాకుండా చూస్తున్నారని ఇక్కడ చర్చ జరుగుతుంది..ఉద్దానం లో జీడీ పంటకు మద్దతు ధర కోసము ఉద్యమాలు జరుగుతున్నాయి ఇందులో భాగంగా కొన్ని ఉద్యమాలు 1986లో పీపుల్స్ వార్ పార్టీ నాయకత్వంలో ఉద్దానం అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో జీడి గిట్టుబాటు ఉద్యమం పెద్ద ఎత్తున జరిగింది. భారీ నిరసన కార్యక్రమాలకు స్పందించి అప్పటి ప్రభుత్వం గిట్టుబాటు ధరతో పాటు అక్కుపల్లి, రట్టి, బహడ పల్లి గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది.. ఆపోరాట ఫలితం ఏడాది కే పరిమితం అయ్యిందని ఆనాటి ఉద్యమకారులు తెలిపారు.అలాగే 1996 లో అదే పీపుల్స్ వార్ పార్టీ నేతృత్వంలో టెక్కలి డివిజన్ రైతాంగ కమిటీ ఆధ్వర్యంలో జీడి పిక్కల మద్దతు ధరపై పెద్ద ఉద్యమం జరిగింది. ఆ పోరాటంలో భాగంగా కొందరు వ్యాపారస్థులు కాశీబుగ్గలోని రైస్ మిల్లు, సినిమాహల్ లు నిరసనలో భాగంగా ధ్వంసం చేసిన సందర్భాలూ ఉన్నాయి . అయినా అటు ప్రభుత్వం గాని ఇటు జీడి వర్తకుల సంఘం గాని మద్దత్తు ధరపై న్యాయం చేయకపోవడంతో పలాస లోనే ఐదుగురు వ్యాపారస్తులను పీపుల్స్ వార్ పార్టీ కిడ్నాప్ చేసి మద్దతు ధరను సాధించుకున్నారని అప్పటి పోరాటంలో పాల్గొన్న రైతులు తెలిపారు. ఈ పోరాటంలో భాగంగా పలాస కాజ్యు అసోసియేషన్ హాల్లో జీడి వ్యాపారస్తుల తో టెక్కలి డివిజన్ సంఘ నాయకులు గిట్టుబాటు ధరపై చర్చలు జరిపారు. ఈ సందర్భంలోనే 53 మంది రైతులను అప్పటి ప్రభుత్వము అదుపులోకి తీసుకుంది. ఆ సంఘములో పీపుల్స్ వార్ కు చెందిన కొందరు ఉన్నారన్న అనుమానంతో అరెస్టు చేశారని ఆనాటి ఉద్యమలో పాల్గొన్న వారు తెలిపారు. అయితే ఆ పోరాట ఫలితం ఏడాది కే పరిమితం అయ్యిందని చెప్పక తప్పదు. ఇలా 25 ఏళ్లుగా గిట్టుబాటు ధర ఉద్యామాలు జరుగుతునే ఉన్నాయి. ప్రస్తుతం మరో గిట్టుబాటు బాటు ఉద్యమనికి ఇక్కడ రైతులు సిద్ధం అవుతున్నారు.శ్రీకాకుళం జిల్లాలో దాదాపు 60 వేల ఎకరాల్లో జీడి సాగు జరుగుతుండగా, అందులో ఉద్దాన ప్రాంతమైన వజ్రపుకొత్తూరు, పలాస, మందస, కవిటి, కంచిలి, సోంపేట, ఇచ్ఛాపురం మండలాల్లోనే 45 వేల ఎకరాల్లో జీడి తోటలున్నాయని జిల్లా ఉద్యానవనశాఖ లెక్కలు తెలుపుతున్నాయి. ఎకరాకు కనిష్ఠంగా 250.. గరిష్ఠంగా 400 కిలోల పిక్కల దిగుబడి ఉంటుందని అంచనా.జీడి పంటపై ఆధారపడి కనీసం లక్ష కుటుంబాలు జీవిస్తున్నాయి.జీడి పంట చేతికి రావాలంటే నవంబర్ నుంచి మే నెల వరకు కష్టపడాలి. తోట వేసింది మొదలు ఎరువులు, క్రిమి సంహారక మందులు, ప్రోనింగ్ (కొమ్మలు కత్తిరించడం), పిక్క ఏరడం వంటి పనులు చేయాలి. వాటన్నింటికి కూలీలు అవసరమవుతారు. వీటన్నింటికి లెక్కలేస్తే ఎకరాకు రూ. 30 వేలకు పైగానే పెట్టుబడి అవుతుందని రైతులు తెలిపారు.. అన్ని సవ్యంగా జరిగితే ఎకరాకు మూడు నుంచి నాలుగు బస్తాల జీడిపిక్క చేతికొస్తుందిని చెప్పారు..ఆరుగాలము ఇంటిళ్ల పాది శ్రమ పడిన శ్రమకు తగిన ఫలితం లేకుండా పోతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.80 కేజిల జీడి పిక్కల బస్తా 16 వేలు రూపాయలకు కొనుగోలు చేయాలని అలాగే ఇక్కడ జీడి బోర్డు ఏర్పాటు చేసి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని రైతు సంఘాలు కోరుతున్నాయి.ఇప్పటికైనా జీడి పంటకు మద్దత్తు ధర కాగితాల్లోనే ఉందనీ చెప్పక తప్పదు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



**గరిడేపల్లి ప్రజావాణి జూన్ 2:**13వ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని వెలిదండ గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ చెన్నగాని సాంబయ్య జాతీయ పతాకాన్ని ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ, రాష్ట్ర అభివృద్ధి మరియు గ్రామ ప్రగతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం మహాత్మా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి నాగేంద్రబాబు వార్డు సభ్యులు గండు యల్లయ్య, కామళ్ల వెంకటి, మామిడి యల్లమ్మ, గ్రామ పెద్దలు వీసాల వెంకటేశ్వర్లు, చెన్నగాని రాములు, కేశగాని జానకిరాములు, చెన్నగాని జగన్, గండు చిన్న స్వామి, మాశెట్టి రాజీవ్, కామళ్ల ధైర్ణప్ప, మండవ సైదులు, మండవ వీరబాబు, గండు పల్లయ్య, మాశెట్టి కనకయ్య, మహిళా సంఘంల మండల అధ్యక్షులు వంగాల మంజుల , ఆశావర్కర్ సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది, మహిళా ప్రతినిధులు, యువకులు మరియు గ్రామస్థులు పాల్గొని తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

# నాగర్ కుంటలో భక్తిశ్రద్ధలతో బొడ్రాయి పండుగ





**షాబాద్//, ఏప్రిల్ 02( ప్రజావాణి)**షాబాద్ మండలంలోని నాగర్‌కుంట గ్రామంలో బొడ్రాయి పండుగను మంగళవారం గ్రామ సర్పంచ్ పాలమాకుల మల్లయ్య ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. పండుగ సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.గ్రామ మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో నెత్తిన బోనాలు మోసుకుంటూ ఊరేగింపుగా బయలుదేరి గ్రామ ప్రధాన వీధుల గుండా బొడ్రాయి అమ్మవారి ఆలయం వరకు చేరుకున్నారు. అనంతరం గ్రామ నడిబొడ్డున ఉన్న బొడ్రాయి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించారు. తమ మొక్కులను తీర్చుకుంటూ అమ్మవారి ఆశీస్సులు పొందారు.ఈ సందర్భంగా గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. గ్రామానికి సుఖశాంతులు, పంటలకు సమృద్ధిగా వర్షాలు కురవాలని భక్తులు ప్రార్థించారు. పండుగ వేడుకలు భక్తి, ఉత్సాహాల నడుమ కొనసాగాయి. గ్రామ ఉపసర్పంచ్ బుగ్గ రాములు, గ్రామ పెద్దలు, మహిళలు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఫోటో రైట్ అప్:నాగర్‌కుంట గ్రామంలో నిర్వహించిన బొడ్రాయి పండుగ సందర్భంగా బోనాలతో ఊరేగింపుగా వెళ్తున్న మహిళలు, బొడ్రాయి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న భక్తులు.

# రాజగోపాలపేట పాలిటెక్నిక్ ప్రధానాచార్యుడికి అవార్డు

**నంగునూరు, జూన్ 2:**రాజగోపాలపేట పాలిటెక్నిక్ ప్రధానాచార్యుడు అలుగోజు గోవర్ధన్ రాష్ట్ర స్థాయి ఉత్తమ ప్రధానాచార్యుడిగా ఎంపికయ్యారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఈ పురస్కారం లభించింది. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర స్థాయి ఉత్తమ ప్రధానాచార్యుడి అవార్డును అలుగోజు గోవర్ధన్ అందుకున్నారు. గోవర్ధన్ తన పనితీరుతో, అధ్యాపకులు, ఇతర సిబ్బంది సమన్వయంతో రాజగోపాలపేట పాలిటెక్నిక్ ను ఉత్తమ పాలిటెక్నిక్ గా నిలిపారు. మూడేళ్లుగా పాలిటెక్నిక్ లో వరుసగా 99 శాతం ప్రవేశాలను సాధించారు. దీనికి తోడు సాంకేతిక విద్య అభివృద్ధికి విశిష్ట సేవలు అందించారు అధ్యాపకులు ఇతర సిబ్బంది సహకారంతో విద్యార్థుల సంక్షేమం కోసం కృషి చేశారు. విద్యా ప్రమాణాల పెంచేందుకు నిబద్ధత చూపారు. ఫలితంగా



రాజగోపాలపేట పాలిటెక్నిక్ అత్యుత్తమ పాలిటెక్నిక్ గా నిలిచింది. రాజగోపాలపేట పాలిటెక్నిక్ రాష్ట్ర స్థాయిలో గుర్తింపు సాధించినందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలోని సాంకేతిక విద్యాశాఖ ప్రధానాచార్యుడు అలుగోజు గోవర్ధన్ ను ఉత్తమ ప్రధానాచార్యుడిగా ఎంపిక చేసింది. రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా మంగళవారం హైదరాబాద్ లో నిర్వహించిన వేడుకల్లో ప్రధానాచార్యుడు అలుగోజు గోవర్ధన్ కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉత్తమ ప్రధానాచార్యుడి అవార్డు అందించి సత్కరించారు. ఈ సందర్భంగా ప్రధానాచార్యుడు అలుగోజు గోవర్ధన్ మాట్లాడుతూ పాలిటెక్నిక్ అధ్యాపకులు, ఇతర సిబ్బంది సమన్వయంతో సమష్టి కృషి చేయడంతో పాటు ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రుల సహకారం వల్ల విద్యా ప్రమాణాలు పెరిగాయన్నారు. ఫలితంగా రాజగోపాలపేట పాలిటెక్నిక్ లో మూడేళ్లుగా ప్రవేశాలు 99 శాతం సాధిస్తున్నామని చెప్పారు. సేవలను గుర్తించి అవార్డు అందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సాంకేతిక విద్యాశాఖ ప్రధాన కార్యదర్శి యోగితా రాణా, కమిషనర్ దేవసేన, సాంకేతిక విద్యాశాఖ ఉన్నతాధికారులు పుల్లయ్య, గిరిబాబు, తదితర అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో మరింత నిబద్ధతతో, అధ్యాపకులు, ఇతర సిబ్బంది సహకారంతో సాంకేతిక విద్యాభివృద్ధికి అంకిత భావంతో కృషి చేస్తామన్నారు .

# చిన్నారి ప్రాణాలు కాపాడిన నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి. కార్మిక.గిరిజన ప్రజా సంఘాల నుండి ధన్యవాదాలు



**నంద్యాల జిల్లా శ్రీశైలం ప్రాజెక్టు జూన్ 2( ప్రజావాణి)** సుండిపెంట సుండి పెంట గ్రామంలో టి యు సి ఐ కార్యాలయంలో. ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా,( టి యు సి ఐ )జిల్లా అధ్యక్షులు వై ఆశీర్వాదం మాట్లాడుతూ నంద్యాల జిల్లా కలెక్టర్. శ్రీమతి.రాజ్ కుమార్ గనియ పెద్ద మనసుకు ఇదొక నిదర్శనం. అనారోగ్య సమస్యతో బాధపడుతున్న ప్రాణాంతక వ్యాధితో బాధపడుతున్న నాలుగేళ్ల చిన్నారి లక్ష్మీ దర్శకకు అనారోగ్య సమస్యతో బాధపడుతున్న ఆ చిన్నారికి డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ టెస్ట్ ద్వారా మానవ దృక్పథంతో క జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఆమెకు ఉన్న గొప్ప మానవతా దృక్పథం స్పందించి చిన్నారి చికిత్స కోసం 22 లక్షల రూపాయలు మంజూరు చేసి ఆమె పేదల పట్ల తమ పెద్ద సాటుకున్నారని ఇలాంటి కలెక్టర్లు నంద్యాల జిల్లాలో ఉండడం ప్రజలు అదృష్టంగా భావిస్తున్నారు కార్మిక గిరిజన సంఘాల తరపున అమ్మకు ధన్యవాదాలు తెలియజేయడమైనది ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు వై శీను మల్లికార్జున షేక్షావలి. కొమరం భీమ్ ఆదివాసి చెంచు గిరిజన సంక్షేమ సంఘం కే. వెంకటేశం చిన్నోడు. కామేశ్వరి వీరయ్య తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ అమరవీరుల ఆశయాలను సాధిద్దాం

- మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్

**మేడిపల్లి జూన్ 02 ( మన ప్రజావాణి)** తెలంగాణ అమరవీరుల ఆశయాలను సాధిద్దామని మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ అన్నారు.మంగళవారం బోడుప్పల్ సర్కిల్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోగుల నర్సింహ్మారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అజయ్ యాదవ్ మాట్లాడుతూ నాలుగు కోట్ల మంది ప్రజల చిరకాల కళను నెరవేర్చి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన ఘనత తల్లి సోనియా గాందికే




దక్కుతుందని అన్నారు.గత పది సంవత్సరాల పాటు త్యాగాల ద్వారా సిద్ధించిన తెలంగాణను కేవలం ఒక కుటుంబ భోగాల కోసమే వాడుకున్నారని తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నా వారికి విలువ లేకుండా చేశారని వాపోయారు.తెలంగాణ లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్వర్యంలో ఉద్యమకారులకు పెద్ద పీటా వేశారని గుర్తు చేశారు .గడీల పాలనకే పరిమితమైన తెలంగాణ ను గ్రామాలకు తరలి వచ్చేలా చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజాపాలనకే దక్కుతుందని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోవాల్సిన బాధ్యత పౌరులుగా మనందరిపై ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి విశ్వం గుప్త,మాజీ కార్పొరేటర్లు బొమ్మక్ కళ్యాణ్ కుమార్, సింగిరెడ్డి పద్మారెడ్డి,రాసాల వెంకటేష్ యాదవ్, నాయకులు హరినాథ్ రెడ్డి, రాపోలు ఉపేందర్,పోన్నం తరుణ్ గౌడ్,ఆసర్ల బీరప్ప, యూత్ అధ్యక్షుడు బద్దల శ్రీకాంత్ యాదవ్, అరవింద్ గౌడ్,అర్జున్,రాహుల్, నాయకులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# అమరుల త్యాగాలే,తెలంగాణ రాష్ట్ర నిర్మాణానికి పునాదులు

- మార్కెట్ కమిటీ చైర్మన్ తాడేం వెంగళ్ రావు



**ప్రజావాణి దుబ్బాక నియోజకవర్గం** అమరవీరుల, త్యాగాలే,తెలంగాణా రాష్ట్ర నిర్మాణానికి పునాధులని చేగుంట మార్కెట్ కమిటీ చైర్మన్ తాడేం వెంగళ రావు అన్నారు. తెలంగాణా అవతరణ దినోత్సవ సందర్భంగా మంగళవారం మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణలో చైర్మన్ తాడేం వెంగళ్ రావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటితో తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 12 సంవత్సరాలు పూర్తయ్యాయని, 2014 జూన్ 2న తెలంగాణ భారతదేశపు 29వ రాష్ట్రంగా అవతరించిందని, ఎన్నో త్యాగాలు, ఉద్యమాలు, ప్రజల ఆకాంక్షల ఫలితంగా ఏర్పడిన ఈ రాష్ట్రం,నేడు అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని అన్నారు. తెలంగాణ ప్రత్యేక సంస్కృతి, సంప్రదాయాలు, భాష, కళలను ప్రపంచానికి చాటిచెప్పే రాష్ట్రంగా ఎదుగుతోందని, వ్యవసాయం, విద్య, పరిశ్రమలు, ఐటీ, మౌలిక వసతుల రంగాల్లో మరింత పురోగతి సాధిస్తుందని అన్నారు.ఈ సందర్భంగా తెలంగాణ సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొహమ్మద్ ముజామిల్, స్టాలిన్ నర్సిములు, అన్నం ఆంజనేయులు, కాషాబోయిన శ్రీనివాస్, బల్ రెడ్డి, పక్కిర్ నాయక్, మొహమ్మద్ రఫీ, కాంగ్రెస్ పార్టి అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక, 99 రోజుల కార్యాచరణ అన్ని జిల్లాల్లో సమర్థవంతంగా అమలు చేయాలి

- గ్రామ/వార్డు సభలను విజయవంతం గా నిర్వహించాలి.
- ఓటర్ జాబితా సవరణపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలి.
- జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు

**భద్రాద్రి జిల్లా బ్యూరో/మన ప్రజావాణి (జూన్ 02):** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా పర్యావరణ వారోత్సవాలపై సమీక్ష -- గ్రామ/వార్డు సభల నిర్వహణపై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు హైదరాబాదు నుండి అన్ని జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అమలుపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. అదే విధంగా పర్యావరణ వారోత్సవాల నిర్వహణపై తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికను అన్ని జిల్లాల్లో సమర్థవంతంగా, లక్ష్యబద్ధంగా అమలు చేయాలని సూచించారు. గ్రామ/వార్డు సభలను నిర్దేశిత తేదీలైన ఈ నెల 4, 6, 8, 10 తేదీల్లో తప్పనిసరిగా నిర్వహించాలని, దానికి అవసరమైన ఏర్పాట్లు



విస్తృత స్థాయిలో చేయాలని ఆదేశించారు. ఈ సభల ద్వారా ఓటర్ జాబితా సవరణపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు జాబితాలో నమోదు అయ్యేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. పంటల మార్పిడి విధానాలపై రైతులకు అవగాహన కల్పించి వ్యవసాయ రంగంలో శాస్త్రీయ పద్ధతులను ప్రోత్సహించాలని అన్నారు. వర్షాకాల సన్నద్ధతలో భాగంగా కాలువల శుభ్రత, నీటి నిల్వల నిర్వహణ, వరద నియంత్రణ చర్యలు ముందస్తుగా చేపట్టాలని ఆదేశించారు. పరిశుభ్రత కార్యక్రమాలు, ప్లాస్టిక్ నియంత్రణ, గ్రామీణ పారిశుధ్య బలోపేతంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కల పెంపకం కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టి హరిత కవచాన్ని బలోపేతం చేయాలని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరం నుండి జిల్లా కలెక్టర్ అంకిత్ అదనపు కలెక్టర్ వేణుగోపాల్ తో కలిసి పాల్గొన్నారు. ఈ



సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికను సమర్థ వంతంగా అమలు చేసేందుకు అన్ని శాఖల సమన్వయంతో చర్యలు చేపడుతున్నా మని ప్రధాన కార్యదర్శికి తెలియజేశారు. నిర్ణయించిన లక్ష్యాలను సమయానికి పూర్తి చేయడానికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగుతున్నామని వివరించారు. గ్రామ/వార్డు సభలను పకడ్బందీగా నిర్వహించేందుకు విస్తృత ఏర్పాట్లు చేపడుతున్నామని తెలిపారు. ఈ సభల ద్వారా ప్రజలకు ప్రభుత్వ కార్యక్రమాలపై అవగాహన కల్పించడం, ఓటర్ జాబితా సవరణ ప్రక్రియను సమర్థవంతంగా పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు.పంటల మార్పిడి, వర్షాకాల సన్నద్ధత చర్యలు, పరిశుభ్రత కార్యక్ర మాలు,చెట్ల పెంపకం వంటి అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ జిల్లాలో అన్ని కార్యక్రమాలను సమన్వయంతో విజయవంతంగా అమలు చేయడానికి ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నామని కలెక్టర్ వివరించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, సిపిఓ సంజీవరావు, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి క్రాంతి కుమార్,కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సుజాత సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నాగచైతన్యకు ఢిల్లీ హైకోర్టులో భారీ ఊరట..

### అశ్లీల కంటెంట్ తొలగించాలని ఆదేశం



నటుడు అక్కినేని నాగచైతన్యకు ఢిల్లీ హైకోర్టులో భారీ ఊరట లభించింది. తన పేరు, ఫొటో, కీర్తిని దుర్వినియోగం చేస్తూ ఆన్‌లైన్‌లో అశ్లీల, పరువు నష్టం కలిగించే కంటెంట్‌ను ఏఐ ద్వారా సృష్టించిన నకిలీ చిత్రాలను వ్యాప్తి చేస్తున్నారని ఆయన దాఖలు చేసిన పిటిషన్‌పై కోర్టు సానుకూలంగా స్పందించింది. ఇటువంటి కంటెంట్‌ను తక్షణమే తొలగించాలని ఆదేశిస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.

గత 15 ఏళ్లుగా తెలుగు చిత్ర పరిశ్రమలో నటుడిగా తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నాగచైతన్య, తన వ్యక్తిత్వ హక్కులకు (పర్సనాలిటీ రైట్స్) భంగం కలుగుతోందని న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. కొన్ని అశ్లీల వెబ్‌సైట్లు తన పేరును ట్యాగ్‌లు, కేటగిరీలుగా వాడుకుంటూ అభ్యంతరకర కంటెంట్‌కు తప్పుడు ప్రచారం కల్పిస్తున్నాయని ఆయన తన పిటిషన్‌లో పేర్కొన్నారు. దీనివల్ల తన పరువు, ప్రతిష్ఠలకు తీవ్ర నష్టం వాటిల్లుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. వీటితో పాటు తన అనుమతి లేకుండా తన ఫొటోలతో టీషర్టులు వంటి వస్తువులను (మెర్చండైజ్) ఆన్‌లైన్‌లో విక్రయిస్తున్నారని కూడా కోర్టు దృష్టికి తీసుకెళ్లారు.

ఈ పిటిషన్‌ను విచారించిన జస్టిస్ జ్యోతి సింగ్ ధర్మాసనం, నాగచైతన్య వాదనలతో ఏకీభవించింది. నాగచైతన్య ప్రముఖ నటుడని, ఆయన కీర్తి, ప్రతిష్ఠలకు చట్టపరమైన రక్షణ కల్పించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడింది. "ఫిర్యాదుదారుడికి అనుకూలంగా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వడానికి ప్రాథమిక ఆధారాలున్నాయి. ఒకవేళ అలా చేయకపోతే, ఆయనకు పూడ్చలేని నష్టం జరుగుతుంది" అని కోర్టు తన తీర్పులో పేర్కొంది.

ఈ మేరకు నాగచైతన్య పేరు, ఫొటో, వాయిస్ లేదా ఆయన వ్యక్తిత్వాన్ని సూచించే ఏ అంశాన్ని అయినా ఆయన అనుమతి లేకుండా వాణిజ్యపరంగా లేదా వ్యక్తిగతంగా ఉపయోగించరాదని ప్రతివాదులను ఆదేశించింది. ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డీప్‌ఫేక్, ఫేస్ మార్ఫింగ్ వంటి టెక్నాలజీల ద్వారా కంటెంట్ సృష్టించడాన్ని నిషేధించింది. అభ్యంతరకర కంటెంట్ ఉన్న యూఆర్‌ఎల్‌లు, యూట్యూబ్ వీడియోలను 24 గంటల్లోగా తొలగించాలని సంబంధిత వెబ్‌సైట్లు, ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసులో తదుపరి విచారణను సెప్టెంబరు 30కి వాయిదా వేసింది. ఇటీవల కాలంలో తమ వ్యక్తిత్వ హక్కుల పరిరక్షణ కోసం కోర్టును ఆశ్రయించిన ప్రముఖులలో అల్లు అర్జున్, నాగార్జున, గౌతమ్ గంభీర్, అభిషేక్ బచ్చన్ వంటి వారి సరసన నాగచైతన్య కూడా చేరారు.

# నటి ప్రియాంక మోహన్‌కు కొరియా ప్రభుత్వ అరుదైన గౌరవం



ప్రముఖ యువ నటి ప్రియాంక అరుళ్ మోహన్‌కు అరుదైన అంతర్జాతీయ గౌరవం లభించింది. ఆమెను దక్షిణ కొరియా పర్యాటక గౌరవ రాయబారిగా నియమిస్తున్నట్లు కొరియా ప్రభుత్వం, కొరియా పర్యాటక సంస్థ (కేటీఓ) అధికారికంగా ప్రకటించాయి. ఇటీవలే ఆమె ప్రధాన పాత్రలో నటించిన 'మేడ్ ఇన్ కొరియా' అనే తమిళ చిత్రం విడుదలైన నేపథ్యంలో ఈ గౌరవం దక్కడం విశేషం. ఈ సినిమా కొరియా నేపథ్యంలో సాగడం, అక్కడి సంస్కృతిని ప్రతిబింబించడంతో ఆమెను ఈ పదవికి ఎంపిక చేశారు.

ఈ నియామకం పట్ల ప్రియాంక మోహన్ ఇన్‌స్టాగ్రామ్ వేదికగా తన సంతోషాన్ని, కృతజ్ఞతలను వ్యక్తం చేశారు. "ఇది నాకు దక్కిన అద్భుతమైన గౌరవం. కొరియా పర్యాటక గౌరవ రాయబారిగా నన్ను నియమించడం ఎంతో ప్రత్యేకం. కొరియా సంస్కృతిని, సంప్రదాయాలను భారతీయ ప్రేక్షకులకు మరింత చేరువ చేసే వ్యక్తిగా నన్ను గుర్తించినందుకు కొరియా ప్రభుత్వానికి, పర్యాటక సంస్థకు హృదయపూర్వక ధన్యవాదాలు. కొరియా సంస్కృతి, ప్రజల ఆప్యాయత నన్ను ఎప్పుడూ ఆకట్టుకుంటాయి. ఈ అందమైన ప్రయాణంలో భాగమైనందుకు సంతోషిస్తున్నాను" అని ఆమె తన పోస్టులో పేర్కొన్నారు.

ప్రియాంక మోహన్‌కు కొరియాతో ఉన్న అనుబంధం ఇటీవలి కాలంలో బలపడింది. ఈ ఏడాది ఏప్రిల్‌లో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఏర్పాటు చేసిన విందులో ఆమె పాల్గొన్నారు. ఆ విందుకు ప్రధాని నరేంద్ర మోదీ, దక్షిణ కొరియా అధ్యక్షుడు లీ జే మ్యుంగ్ కూడా హాజరయ్యారు. రాష్ట్రపతి భవన్‌లో జరిగిన ఆ కార్యక్రమంలో అగ్ర నాయకులతో కలిసి భోజనం చేయడం ఒక అద్భుతమైన అనుభవమని, తన 'మేడ్ ఇన్ కొరియా' చిత్రాన్ని వారు అభినందించడం ఎప్పటికీ మరిచిపోలేనని ప్రియాంక అప్పుడు కూడా సోషల్ మీడియాలో పంచుకున్నారు.రా కార్తీక్ దర్శకత్వం వహించిన 'మేడ్ ఇన్ కొరియా' చిత్రం మార్చి 12న నేరుగా నెట్‌ఫ్లిక్స్ ఓటీటీలో విడుదలైంది. దక్షిణ కొరియాలో చిత్రీకరణ జరుపుకున్న తొలి తమిళ చిత్రంగా ఇది రికార్డు సృష్టించింది. ఈ సినిమా ద్వారానే ప్రియాంక తొలిసారి అంతర్జాతీయ నటులతో కలిసి పనిచేశారు. ఇప్పుడు అదే సినిమా ఆమెకు ఈ అంతర్జాతీయ గుర్తింపును తీసుకురావడం గమనార్హం.

# 'ఐరన్ లెగ్' ట్రోలింగ్‌పై
## కృతి శెట్టి ఘాటు స్పందన



'ఉప్పెన' సినిమాతో రాత్రికి రాత్రే స్టార్ స్టేటస్ సంపాదించుకున్న యువ నటి కృతి శెట్టి, తనపై జరుగుతున్న సోషల్ మీడియా ట్రోలింగ్‌పై ఎట్టకేలకు నోరు విప్పారు. ఉప్పెన తర్వాత 'బంగార్రాజు', 'శ్యామ్ సింగ రాయ్' వంటి చిత్రాలు మంచి విజయాన్ని అందించినప్పటికీ, ఆ తర్వాత ఆమె నటించిన వరుస తెలుగు సినిమాలు బాక్సాఫీస్ వద్ద తీవ్ర నిరాశపరిచాయి. వీటికి తోడు ఇటీవల ఆమె నటించిన తమిళ చిత్రాలు 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ', 'వా వా వాతియార్' కూడా ఆశించిన స్థాయిలో ఆడకపోవడంతో, నెటిజన్లు ఆమెను 'ఐరన్ లెగ్' అంటూ దారుణంగా ట్రోల్ చేయడం ప్రారంభించారు.

ఈ నేపథ్యంలో ఒక తాజా ఇంటర్వ్యూలో మాట్లాడిన కృతి శెట్టి, తనపై వస్తున్న విమర్శలను నేరుగా తిప్పికొడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఒక సినిమా ఫ్లాప్ అయితే దానికి హీరోయిన్లను బ్లేమ్ చేయడం చాలా అన్యాయమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. చాలా సినిమాల్లో హీరోయిన్ల పాత్ర నిడివి చాలా తక్కువగా ఉంటుందని, సినిమాను ఎలా తీయాలి లేదా కథను ఎలా నడపాలనే విషయాల్లో తమకు ఎలాంటి నిర్ణయాధికారాలు ఉండవని స్పష్టం చేశారు. అలాంటప్పుడు తమపై 'ఐరన్ లెగ్' అనే ట్యాగ్ వేయడం విచిత్రంగా ఉందని, అసలు పరిశ్రమలో ఒక సక్సెస్‌ఫుల్ సినిమాను ఎలా తీయాలో ఎవరికీ ముందుగా తెలియదని ఆమె ఘాటుగా వ్యాఖ్యానించారు.కృతి శెట్టి చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు టాలీవుడ్, కోలీవుడ్ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీశాయి. సినిమా ఫ్లాప్ అయితే హీరోయిన్లను మాత్రమే టార్గెట్ చేయడం తప్పు అంటూ ఒక వర్గం ఆమెకు మద్దతు తెలుపుతుండగా, మరో వర్గం మాత్రం దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. సినిమా హిట్ అయినప్పుడు క్రెడిట్ తీసుకునే హీరోయిన్లు, ఫ్లాప్ అయినప్పుడు మాత్రం బాధ్యత తీసుకోరా? అంటూ కొందరు నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు. అలాగే సక్సెస్ ఫార్ములా ఎవరికీ తెలియదంటూ కృతి చేసిన వ్యాఖ్యలు సీనియర్ దర్శకులు, నిర్మాతల అనుభవాన్ని తక్కువ చేసి చూపించేలా ఉన్నాయంటూ పరిశ్రమలోని కొందరు అభిప్రాయపడుతున్నారు.

# 'యూఫోరియా' నా కెరీర్‌లో ఓ మైలురాయి: దర్శకుడు గుణశేఖర్



'యూఫోరియా' చిత్రం తన కెరీర్‌లోనే ఒక ముఖ్యమైన మైలురాయి అని, అది తనలో కొత్త సృజనాత్మక శక్తిని నింపిందని ప్రముఖ దర్శకుడు గుణశేఖర్ అన్నారు. మంగళవారం తన 62వ పుట్టినరోజు సందర్భంగా ఆయన సోమవారం మీడియాతో ప్రత్యేకంగా మాట్లాడారు. సాధారణంగా పుట్టినరోజున మీడియా ముందుకు రాని తాను, 'యూఫోరియా'కు ప్రేక్షకుల నుంచి వస్తున్న స్పందన చూసి మాట్లాడాలనిపించిందని తెలిపారు."నా కెరీర్‌లో నేను చేసిన అన్ని సినిమాల్లో 'యూఫోరియా' చాలా ప్రత్యేకం. ఇలాంటి సినిమాలు మరిన్ని తీయాలని సోషల్ మీడియాలో ఎన్నో కామెంట్లు చూశాను. సినిమాపై వచ్చిన విశ్లేషణాత్మక వీడియోలను లక్షలాది మంది వీక్షించారు" అని గుణశేఖర్ వివరించారు. ఈటీవీ విన్, ఆహా వంటి ఓటీటీలతో పాటు అమెజాన్ ప్రైమ్ వీడియో రెంటల్స్‌లో కూడా సినిమా ట్రెండింగ్‌లో ఉందని, థియేటర్లలో చూడలేకపోయామని చాలామంది బాధపడ్డారని ఆయన పేర్కొన్నారు. ఈ చిత్రానికి తానే నిర్మాతగా ఉండటం వల్ల మార్కెటింగ్ పరంగా కొన్ని ఇబ్బందులు ఎదురయ్యాయని ఆయన అంగీకరించారు. "నిర్మాతగా కూడా నేనే ఉండటం ఒక మైనస్ కావచ్చు. మార్కెటింగ్ పరంగా విఫలమయ్యానని భావిస్తున్నాను. భవిష్యత్తులో నిర్మాణ భాగస్వాములతో కలిసి పనిచేస్తాను," అని స్పష్టం చేశారు. మైనర్ల నేరాలకు సంబంధించిన నిజ జీవిత ఘటనల ఆధారంగా ఈ సినిమాను తీశానని, యువతలో పెరిగిపోతున్న మాదకద్రవ్యాల వాడకం వంటి సామాజిక అంశాలపై ఇది అవగాహన కల్పిస్తుందని గుణశేఖర్ తెలిపారు. తన సినిమా ఆలోచనా విధానం కూడా మారిందని చెబుతూ, "మనం హీరోల కోసం కథలు రాయడం ఆపాలి. ముందు కథ రాసుకుని, దానికి సరిపోయే హీరోను ఎంపిక చేసుకోవాలి," అని అన్నారు.

భూమికా చావ్లా, సారా అర్జున్ వంటి నూతన నటీనటులు నటించిన 'యూఫోరియా' ఫిబ్రవరి 2026లో విడుదలైంది. 'ఒక్కడు', 'చూడాలనివుంది', 'రుద్రమదేవి' వంటి భారీ చిత్రాలను అందించిన గుణశేఖర్, 'యూఫోరియా'కు ముందు 'శాకుంతలం' చిత్రానికి దర్శకత్వం వహించారు.

# హైదరాబాద్‌పై 'పెద్ది' యూనిట్ ఫోకస్




మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ కథానాయకుడిగా, దర్శకుడు బుచ్చిబాబు సానా రూపొందించిన పాన్ ఇండియా చిత్రం 'పెద్ది' విడుదలకు సమయం దగ్గర పడుతుండటంతో ప్రచార కార్యక్రమాలను చిత్ర బృందం ఉద్ధృతం చేసింది. ఈ నెల 4న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ క్రమంలోనే ప్రమోషన్లలో భాగంగా నేడు హైదరాబాద్‌లో ఓ భారీ ప్రెస్ మీట్ నిర్వహించేందుకు చిత్ర యూనిట్ సిద్ధమైంది.

నిన్న విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో లక్షలాది అభిమానుల మధ్య అట్టహాసంగా జరిగిన ప్రీ-రిలీజ్ ఈవెంట్, సినిమాపై ఉన్న హైప్‌ను మరింత పెంచింది. అదే ఉత్సాహాన్ని కొనసాగిస్తూ, చిత్ర బృందం ఈ రోజు మధ్యాహ్నం 3 గంటలకు బంజారాహిల్స్‌లోని ఓ ప్రైవేట్ హోటల్‌లో మీడియా ప్రతినిధులతో ప్రత్యేకంగా సమావేశం కానుంది. ఈ కార్యక్రమానికి హీరో రామ్ చరణ్‌తో పాటు హీరోయిన్ జాన్వీ కపూర్, సంగీత దిగ్గజం ఏఆర్ రెహమాన్, దర్శకుడు బుచ్చిబాబు సానా, కీలక పాత్రధారులు జగపతి బాబు, దివ్యేందు శర్మ, నిర్మాత వెంకట సతీష్ కిలారు హాజరుకానున్నారు. ఈ సందర్భంగా సినిమాకు సంబంధించిన ఆసక్తికరమైన విషయాలను, పాత్రల వివరాలను, చివరి నిమిషం అప్‌డేట్స్‌ను పంచుకోనున్నారు.విలేజ్ స్పోర్ట్స్ డ్రామా నేపథ్యంలో రూపుదిద్దుకున్న 'పెద్ది' చిత్రం నుంచి ఇప్పటికే విడుదలైన ట్రైలర్, టీజర్లు, పాటలు సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతూ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా రామ్ చరణ్ సరికొత్త లుక్, బుచ్చిబాబు టేకింగ్, ఏఆర్ రెహమాన్ అందించిన సంగీతం సినిమాకు ప్రధాన బలంగా నిలుస్తాయని ఫ్యాన్స్ భావిస్తున్నారు. దేశవ్యాప్తంగా వివిధ నగరాల్లో ప్రమోషన్లు నిర్వహించిన చిత్ర బృందం, విడుదల ముందు హైదరాబాద్‌లో ఈ ప్రెస్ మీట్‌ను కీలకంగా భావిస్తోంది.మరోవైపు రేపు రాత్రి నుంచే ఓవర్సీస్‌తో పాటు ఏపీలోని కొన్ని ఎంపిక చేసిన ప్రాంతాల్లో ప్రీమియర్ షోలు పడనున్నాయి. దీంతో సినిమా టాక్ ముందుగానే బయటకు వచ్చే అవకాశం ఉంది. భారీ అంచనాల మధ్య విడుదలవుతున్న ఈ చిత్రం, రామ్ చరణ్ కెరీర్‌లో మరో మైలురాయిగా నిలుస్తుందని అభిమానులు భావిస్తున్నారు.

# హీరో విజయ్‌తో రిలేషన్ రూమర్స్..
## పరోక్షంగా కౌంటర్ ఇచ్చిన నటి త్రిష!



నాడు సీఎం, కోలీవుడ్ స్టార్ హీరో విజయ్‌తో నటి త్రిష రిలేషన్‌లో ఉన్నారంటూ వస్తున్న వార్తలు కొన్ని రోజులుగా సినీ, రాజకీయ రంగాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. సాధారణంగా తన వ్యక్తిగత విషయాలపై వచ్చే రూమర్లపై స్పందించని త్రిష, తాజాగా సోషల్ మీడియా వేదికగా పరోక్షంగా స్పందించారు. తన పెంపుడు కుక్క ఫొటోను షేర్ చేస్తూ.. "నా వ్యక్తిగత విషయాల్లో తలదూర్చడానికి దీన్ని మాత్రమే అనుమతిస్తాను" అంటూ ఆసక్తికరమైన క్యాప్షన్ పెట్టారు. నేరుగా ఎవరి పేరు ప్రస్తావించకపోయినప్పటికీ, తనపై అసత్య ప్రచారాలు చేస్తున్న వారికి కౌంటర్‌గానే ఈ పోస్ట్ పెట్టారని అభిమానులు భావిస్తున్నారు.

మరోవైపు, మే నెల జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ త్రిష చేసిన "మ్యాజికల్ మే" పోస్ట్ కూడా నెట్టింట వైరల్ అవుతోంది. ఈ ఏడాది మే నెలను తలచుకున్నప్పుడల్లా తన ముఖంపై చిరునవ్వు వస్తూనే ఉంటుందని ఆమె పేర్కొన్నారు. మే నెలలోనే త్రిష పుట్టినరోజు ఉండడం, అదే సమయంలో తన ఆప్తమిత్రుడు విజయ్ తమిళనాడు ఎన్నికల్లో ఘన విజయం సాధించి సీఎం కావడం విశేషం. దీనికి తోడు ఆమె నటించిన 'కరుప్పు' చిత్రం బాక్సాఫీస్ వద్ద భారీ హిట్‌గా నిలిచి 348 కోట్లకు పైగా వసూళ్లు సాధించింది. ఈ వరుస విజయాల వల్లే ఆమె ఈ పోస్ట్ పెట్టారు.


Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com